UNIVERSAL LIBRARY

సంపూర్ణభారతము



గ్రంథకర్త:

అష్టావధాని-

పింగళి వేంకటనరసయ్యగారు.

మారుతీ విజయము
అను
లంకాదహన నాటకము.

గూడూరు కోటీశ్వరరావుగారిచే వ్రాయబడినది. అనేక నాటక సమాజములవారిచే ప్రదర్శింపబడి వన్నెకెక్కిన నాటక రాజము.

చక్కని సాంగ్సు కలవు. **వెల రు 1—0—0.**

శ్రీకృష్ణ రాయబారము హరికథ.

నందివాడ జగన్నాధకవిగారిచే రచింపబడినది.

వెల రు 0—10—0.

సీతా కల్యాణం	డిటో	...	0—8—0
నందనందన నాటకం	డిటో	...	0—2—0
సక్కుబాయి చరిత్ర వచనం	డిటో	...	0—6—0
పద్మసీ లోక [illegible]ధనము	గూ॥ కో॥	...	0—12—0
[illegible] చరిత్రము గు॥ సు॥		...	0—[illegible]—0
వైరాగ్య సుధానిధి బు॥ కో॥		...	0—6—0

హరిదాసు	0-1-6	శ్రీరామ దండకం	0-0-6
జారచోర శిఖామణి	0-1-6	శ్రీఆంజనేయ దండకం	0-0-6
బల్ [illegible]	0-1-6	శ్రీకృష్ణ దండకం	0-0-6
కలియుగ కాలం	0-2-0	శ్రీ దుర్గా దండకం	0-0-6
[illegible] మొగుడు	0-1-6	శ్రీ మహాదేవ దండకం	0-0-6
వేశ్యావ్యామోహం	0-[illegible]-6	దండకరత్నావళి	0-12-0
భజనోపయోగ శ్లోకములు	0-[illegible]-0		

“[illegible] రత్నాకరం” యిందు 24 శతకములు గలవు.

చక్కని [illegible] వెల 1—2—0.

వలయువారు:— **శ్రీ రామకృష్ణా బుక్కుడిపో,**

ఏలూరు, (పశ్చిమ గోదావరి జిల్లా)

సంపూర్ణ భారతము.



౫, ౬ అంకముల నాటకము.

గ్రంథకర్త:

బ్రహ్మశ్రీ శ్రీ తిరుపతి వేంకటేశ్వరుల శిష్యులును

ప్రహ్లాద, మార్కండేయ, సీతాకల్యాణ,

ప్ర[illegible]జనేయాది గ్రంథ

కర్తలును నగు

పింగళి వేంకట నరసయ్యగారు.

[illegible] 1000 ప్రతులు.

ప్రకాశకులు

[illegible],

శ్రీరామకృష్ణా బుక్కుడిపో,

[illegible].

శ్రీ సీతారామాంజనేయ ముద్రాక్షరశాలయందు

మా. రఘునాచార్యులచే ముద్రింపబడియె.

కాపీరైటు | 1925 సంవత్సరము. | వెల రు 1-4-0.



కృతిసమర్పణ.

:o:

శా॥ శ్రీరాముం గుణధాము నాశ్రితజన ♦ క్షేమంకరోత్సాహు, గం
భీరాకారు ననంతు నవ్యయు హరిన్ ♦ విశ్వంభరున్ జిత్తమం
దారాధించుపవిత్రమూర్తి నద్రిమా ♦ త్రాత్మున్ మహాభాగునిన్
వీరాగ్రేసరు నస్మదీయవిభు ధ్యా ♦ నింతున్ మదున్నందనున్.

క॥ శ్రీరామపాదవనజవిహారా కేసరికుమార! ♦ యార్తజనసం
సారజలార్ణవతరణా! మారుతి! చేకొనుమునా ♦ నమస్కారములన్॥

చ॥ మనమున వాక్కునన్ గ్రియల ♦ మానితభూ, భవదీయపాదసే
వనమొనరించి త్వత్కృపను ♦ బాత్రుఁడనౌట లిఖించినట్టి, యి
య్యనుపమసచ్చరిత్రము స ♦ మర్పణఁ జేయుదు సంతసంబునన్
గొని చరితార్థుఁ జేయుము న ♦ నున్ శ్రితలోకశరణ్యా! మారుతీ!

శా॥ నీనామస్మరణంబె, తారకముగా ♦ నిత్యంబుపాసించి, వి
జ్ఞానైకాత్మకుఁడై, యశోధనుఁడునై ♦ శాంతస్వభావుండునై
భూనాథుండయి, ధర్మబద్ధుఁడయినన్ ♦ బోషించుచున్నట్టి, మో
తే నారాయణరాట్పవిత్రుఁ నభి ♦ వృద్ధింజేసి రక్షింపుమా॥

మ॥ పరసేవాపరతంత్ర కష్టదశచేఁ ♦ భావంబు దాదుష్క్రియా
చరణోద్యోగనిమగ్నమై చెదుట నీ ♦ చంబంచు నూహించి ద్వ
చ్చరణాబ్జంబుల నాశ్రయించితి మన ♦ స్తాపంబె సంధింతువో
పరిరక్షింతువొ భారమంతయును నీ ♦ పైనిల్పితిన్, మారుతీ!॥

భవచ్చరణదాసుఁడు,
పింగళి వేంకటనరసయ్య.

ఈ నాటకమునందు వచ్చు పాత్రలు.

పురుషులు	దుర్యోధనుఁడు	భటుఁడు
శంతన మహారాజు	బకాసురుఁడు	అభిమన్యుఁడు
భీష్ముఁడు	ఇద్దరు బ్రాహ్మణులు	[illegible]
దాశుఁడు	ద్రుపద మహారాజు	ఇద్దరు భటులు
నారాయణుఁడు	పురోహితుఁడు	[illegible]
ఆత్రేయుఁడు	దుష్టద్యుమ్నుఁడు	భటుఁడు
శాంతవ్రతుఁడు	కొందఱు బ్రాహ్మణులు	
పరశురాముఁడు	శకుని	స్త్రీలు.
సూర్యుఁడు	దుశ్శాసనుఁడు	
పాండురాజు	కర్ణుఁడు	ద్రౌపది
ఇద్దరు ఋషులు	నారదుఁడు	కుంతి
ధృతరాష్ట్రుఁడు	సాత్యకి	మాద్రి
పురోహితుఁడు	బలరాముఁడు	[illegible]
విదురుఁడు	శ్రీకృష్ణుఁడు	[illegible]
ధర్మరాజు	జరాసంధుఁడు	[illegible]
భీముఁడు	కీచకుఁడు	[illegible]
అర్జునుఁడు	రాజకుమారుఁడు	[illegible]
నకులుఁడు	శిశుపాలుఁడు	
సహదేవుఁడు	కనకుఁడు	
ద్రోణాచార్యుఁడు	[illegible]	
అశ్వత్థామ	కృపాచార్యుఁడు	
కృష్ణదాసుఁడు	కృతవర్మ	
భటుఁడు	వికర్ణుఁడు	

N. B. [illegible] వచ్చును. [illegible] సంవత్సరానుసారముగాఁ దగ్గింపవచ్చును.

పీఠిక.



ప్రియులారా!

ఈ నాటక ప్రపంచమందు వేనవేలు నాటకములు బయలు వెడలుచున్నవి. పోను పోను నాటకరచనయందు కవుల రీతులు ప్రేక్షకుల చిత్తానుసారముగ మారి దశరూపకాది లక్షణ గ్రంథ పద్ధతుల నతిక్రమించినవి. పాఠకుల చిత్తవృత్తికి కవి యధీనుఁడు. పాఠకుల సారస్వతశక్తి ననుసరించి కవి తన రచనను మార్చుకొనకున్న వన్నెకెక్కుట సున్న. భాసాదుల కాలమునుండి కాలక్రమమున హెచ్చు పెరిగి వచ్చుచున్న నాటకజాలమెల్ల కాలానుగుణ్యమగు రచన కధీనమైనదియే. సాధారణముగ మన హైందవ జనమునకు పురాణ కథలన్న నెక్కుడు ప్రీతిగలదన్న మాట జగద్విదితము. అట్టి పురాణములందు పంచమ వేదమని పేర్కొనబడిన భారతగ్రంథ మద్వితీయము. అందలి కథలు ప్రత్యేక పురాణముగ చెప్పుకొనుచు వినుచు నానందించువారనేకులు కలరు. దానికై ప్రధానముగ రచించిన నాటకములు హృద్యముగనుండునని తలంచి కొందఱు మహాకవులు [illegible] బట్టిరి. ఈకథ నాంధ్రభాషయందు సహృదయ హృదయరంజకముగ నాటకీకరించినవారిలో బ్ర॥ శ్రీ॥ తిరుపతి వేంకటేశ్వరకవి పుంగవు లాద్యులు. పిమ్మట సంపూర్ణభారతమను పేరుతో నంతకంటె కథ విస్తరించి కథయంతయు నొక్క పొత్తముగ రచించిన వారనేకులు కలరు. పిమ్మటనే నొకఁడను. నాకా కథయందలి యీ పరమపవిత్ర చరిత్ర శ్రవణమునకుఁ బురికొల్పినదికాని యొకరికంటె గుణమును సంపాదించుటకుఁగాదు. ప్రదర్శనమందలి గుణగ్రహణము ప్రేక్షకాధీనమగుటచే గుణాగుణ నిర్ణయభారము వారిపై వదలితిని.

"ఉదర నిమిత్తం బహుకృత వేషం" యను నట్లు మానవుఁడా యా యవస్థలంబట్టి భూమికలధరింపవలయు. సమర్థా సమర్థత లాయా కాలములం దవిచార్యములు. నాయీరచనయందున్న పొరపాటులున్నచో నే నెఱుంగఁజాలకుండుటయగుఁగాక. గ్రంథస్థములుగుఁగాక, తండ్రికిఁ దనయునిపై నసూయ యుండదుకదా! ఇది యిట్టులుండ నీ నాటకమును ద్వారలో ముద్రించి ప్రచురించుటకై తలంచి నన్నుం బ్రోత్సహించిన శ్రీ రామకృష్ణ గ్రంథాలయము వారికే నెంతయుఁ గృతజ్ఞుఁడ. భక్తిను ప్రమాద జనితమగు దోషములఁ దిద్దియుఁ జేసినచో ధన్యుండగుదునని పాఠకోత్తముల విన్నవించుచున్నాఁడ.

ఇట్లు,

గ్రంథకర్త.

సంపూర్ణ భారతము.

———:0:———

నాంది.

ఉ॥ [illegible] నాదన [illegible] ని ✦ [illegible], శాంతివనవాంబుధి ప్రభా
కోసు [illegible] ✦ కురుతల సల్లక్షణాకీర్తిమింపు, సం
గో[illegible] [illegible] గర్వవిఖండన [illegible], సు
[illegible] ✦ [illegible] [illegible]మముగ్రనసుముప్రనోముదా॥

[నాంద్యంతమున సూత్రధారుడు]

సూత్ర—(ప్రవేశించి) ఓహో! కాల మతిక్రమించు చున్నదే (నలుదెసలు జూచి) పారిపార్శ్వకా! ఇటురమ్ము.

పారి—(ప్రవేశించి) అయ్యా! ఏమి సెలవు?

సూత్ర—సంపూర్ణభారత నాటకమునకు వలయు సన్నాహమొనరింపుమని యింతవరకే వచించితిగద!

పారి—చిత్తము, ఈ పూట [illegible]మూండు రూపకములు వెలువడెఁగాన, నెవ్వానిచే రచింపఁబడినదో తదనుకూలముగ రంగస్థలము నలంకరింపఁజేయించి, భూమికలమాత్రము ధరింపించితి.

సూత్ర—ఓహో ! అటులనా వినుము.


చ. తిరుపతి వేంకటేశ్వర సు ♦ధీవర శిష్యుఁడ మేయవిక్రమ
స్థిరుడగు మారుతాత్మజుని ♦ సేవకుడార్య హితప్రవర్తనుం
డురుతర సత్కవిప్రతతి ♦ నొప్పెడి పింగళి వంశజుండు నౌ
నరసయ నామధేయకృత ♦ నాటకమున్ గ్రహియింపు మిత్రరిన్.

వెంటనేజని యమునా సైకతస్థలముల విహరించు శంతనమహారాజ పాత్రం బ్రవేశ పెట్టుము.

పారి—చిత్తము. (నిష్క్రమించును.)

సూత్ర—పూజ్యులగు సదస్యులారా ! ప్రస్తుతకాలమున నాటకరచనయు, ప్రదర్శనమును గష్టసాధ్యమగుట, నెందేని లోపములున్న క్షమింపబ్రార్థించుచున్నాఁడ. [నమస్కరించి నిష్క్రమించును.]

[ఇది ప్రస్తావన.]



సంపూర్ణభారతము.

ప్రథమాంకము.

---

1 వ రంగము.

(ప్రవేశం, శంతనమహారాజు యమునానదీప్రాంతారణ్యమున, సుఖమభినయించుచు)

శంత:—ఆహా! మృగయావిహారమునఁ నలసటఁబడియున్న నాకీప్రదేశ మెంత మనోహరమైఁ గనుపట్టుచు శ్రమ నపనయించుచున్నది. ఈ యమునానదీ తరంగములపైనుండి చనుదెంచు మందమలయానిలుఁడెంతసహకారి! కరంబుల శీకరంబులఁ గ్రహించి, పాంథ జనతాప నివారణకారణుండై, స్వార్థత్యాగియై, యలరుచున్న వాడు. ఆహా యీప్రవాహము దర్శించినదిమొదలు, గంగాదేవి మఱింత స్మరణకు వచ్చుచున్నయది. ఇట్టిప్రదేశములఁ సంచరించునపుడు, యువసతీమృదుశరీరాలింగనమును, సమయానుకూల హాస్యవచోరచనానిపుణులగు విదూషకులును, రాజులచెంతనుండుట సహజము. వేడుకచెలికాండ్రు వేనవేలు గలుగుదురుగాక. మనోహరాంగియగు తన్వంగి దొరకుటయే

కష్టము. ఒక వేళ లభించినను, వివాహమున కనువగు సంబంధ ముఁగుదురవలయు. నాపై, జననీజనకులిష్టపడవలయు. నంగీకారమునందే హిరణ్యాక్షువరంబులును లేకుండవలయు. నింతటి కష్టమునకిరవగు సతీకరగ్రహణమునం దానందముదయింపజేసెడి భగవంతునిచర్య ఎంతయు మెచ్చదగినదిగద. పోనిమ్ము. ఏయాటంకములులేక, వేదోక్తముగ నొక కన్యను బరిణయమై సంతోషముననుందమన్నను,

శా. సంతానంబుదయింపలేదను మన ♦ స్తాపంబుచే, గొన్ని నా
ళ్లింత న్వారభివృద్ధిగాంచుతరి ఘో ♦ ర్వాచారపారీణ భూ
కాంతాకాంతులకోచుఁ నెల్లెడలఁ బ్ర ♦ ఖ్యాతి ప్రభాపూర్ణులై
సంతోషంబునఁ నుండమిన్వానట, యీ ♦ చందంబె యూఁనెంచునున్॥

కానిమ్ము నాకిప్పుడియ్యది విచారణీయము. భాస్కరుఁడల్లదే చరమదిశాంగతుఁ డయుబోవుచున్నవాఁడు. నేనును నగరాభిముఖుడనయ్యెద (అని నడచుచు తెరలోజూచి యాశ్చర్యమభినయించి) ఔరా! యెవ్వతీనాకీశిరోమణి?

మ. భళిరే! యీతరుణీలలామ, యురమో ♦ బంగారు రంగారు కాంతులఁ జెన్నారడి మేనుఁ దానురలనె ♦ న్నున్నె త్రయుగ్మంబుఁ మేల్
వలిపెంపున్ జిగి, పల్లవాధరముఁ వి ♦ శ్వస్తుత్యమైయొప్పి ని
స్తుల సమ్మోహనబాణమోయనగఁ దో ♦ చున్నాదు కందోయికిన్॥

ఇటేవచ్చుచున్నది. నన్నుఁగని శంకించి మఱల నింకొకమార్గమున కేగునేమో? ఈ తరుషండమునఁ మరగుపడి యించుకవృత్తాంతముఁ గ్రహించెద (చెట్టుచాటునదాఁగును)

మత్స్య:—(ప్రవేశించి తనలో) నేనియ్యెడఁ నింతతడవు మసలుట నా తండ్రియగు దాశరాజునకాగ్రహము గలిగించునేమో? త్వరఁబడి పుట్టె నవ్వలియొడ్డుఁజేర్చి గృహమ్మునకేగవలయు. (అని నిష్క్రమించును)

శంత:—(వెలికివచ్చి) ఈమె శరీరముపైనుండివచ్చెడి మృగమదతావియు, సర్వాంగసౌష్ఠవమును, నామనంబును దొంగిలించుచున్నవి ? ఎవ్వతెయైయుండునో తెలియదు. (తెరలోఁజూచి) అదియేమి ? తరణీసమీపమునకేగుచున్నది. నదినిదాటుటకుఁ గాఁబోలు. (ఇంచుకసేపాగి) కాదుకాదు. దానినడిపింప యత్నించుచున్నయది. ఈమె పడవనడుపువాని పుత్త్రికయైయుండునా ? యన్యయగునేని జాలరికులంబెల్ల వాసిగాంచుననుటకు సందియములేదు. (తెరలోఁజూచి) కానిమ్ము. నేనునుఁ బయనించి నదినిదాటునంతలో నీవృత్తాంతమును పూర్తిగావిని యెట్లేని పరిణయము నొందెదగాక. "స్త్రీరత్నందుష్కులాదపి" యని గదా పెద్దలువచింతురు ఇంక దడయుట తగదు. (నిష్క్రమి)

భీష్మ.—(ప్రవేశించి) ఆహా ! పరహృదయస్థితాభిప్రాయము గుర్తింపవలనుపడదు కద ! నా జనకుఁడగు శంతన మహారాజు యమునానదీప్రాంతారణ్యమునమృగయాక్రీడఁ జరించివచ్చినది మొదలు రాజ్యాంగ విషయములయందు విముఖుఁడై మంత్రిసామంతులకునైన మాత్మగతి మెఱింగింపక సంతనము దక్క యాలోచనాభవనమున నొంటిగ నేమో చింతించుచుండెనట. తండ్రిమనస్సున కింతటిభార మొదవింపఁ జేసిన కార్య మేమై యుండును ? (ఆలోచించి) తన్నదీమతల్లి నీక్షించి శంతన

నా జననియగు గంగాదేవి స్మరణకువచ్చుటచే గలిగినచిత్తవి కారమున నిట్లుండె ననుకొందమన్నను అట్టి విషయము సచివులకుఁగానిఁ దెలియజేయక గోప్యముననుంచుట కవకాశము లేదే! ఇదియేమైయుండును! (ఆలోచించి) నాకేతోఁచ వయు బాడకట్టుకున్నయది. ఇట్లు నాలో నేను వితర్కించుకొని కాలహరణ మొనర్చుటకంటె జనకుని దర్శించికనుగొని తదభీష్టము నెరవేర్ప యత్నించు టుచితము.

(నిష్క్రమించును.) (తెరయెత్తగ శంతనుడు బరుండియుండు.)

భీష్మః—(ప్రవేశించి తండ్రి పాదములకడ నిలచి) భరతవంశ ప్రదీపా! జనకా! నీ కుమారుడు నమస్కారముఁ గైకొనుము (నమస్కరించును.)

శంత:—(మెల్లగ లేచి) తలవంచి కూరుచుండి భీష్మునితో) తనయా! యిటువచ్చి కూరుచుండుము.

భీష్మః—(కూర్చుండి) తండ్రీ! తామేదో కోరికఁ గలవారయ్యు కుమారుఁడనగు నాకుసైత మెఱిగింపక తమలో దాము విచారించుచుండుట వినిన నేనెంత పరితపింతునో యూహింపుఁడు మీ కలభ్యమగు కార్య మీ భూమండలమునఁ గలదా?

శంత:—(స్వ) కష్టా! సద్గుణసంపన్నుఁడగు తనయున కీవార్త నెట్లెఱిగించుదు?

భీష్మః—తండ్రీ! సెలవొసంగుము సుతునికడ సందేహమా?

శంత:—నాయనా! గాంగేయా! విషయ సుఖాభిలాషుఁడనగు నే

నేమి వచింతును. ఇట్టి సమాచారముఁ జిరుతలకడనేని నుడువ సిగ్గగుఁగదా !

భీష్మ:—జనకా ! సర్వము విశదమయ్యె. నేనరిగి యెల్లెని యుత్కాం తారత్నముఁగొని వచ్చి తమకుద్వాహమొనరించి శ్రీరాముని వలె యశంబబడెదఁగాన విస్పష్టముగ తత్సతీ తిలక మెవ్వరో వినిపింపుము

శంత:—నాయనా ! వేటకై యరిగి యమునానదీ సమీపమున "యోజనగంధి" యను నొక సుందరిఁగాంచి పూవిలుకాని శరమ్ములకుఁజిక్కి పలుకరించి పరిణయముఁగమ్మన నాపె తన తండ్రియను మతి నర్థింప నేనును దాశుని గృహంబున కేగి విశదీకరింప నతఁడిట్టి దిట్టములుగ నేమేమో హిరణ్యాక్షు వరంబులఁ గోరుటచే నవి దుర్లభంబులని మరలి వచ్చితి.

భీష్మ:—తండ్రీ ! నావంటివానికి తనువొసంగిన నీవు దాశరాజునకు వాంఛిత మీయజాలకుందువా ? కానిమ్ము నేనరిగి యాతని నొడఁబరిచి తత్కుమారికా రత్నమును దమ కర్థాంగిగా నొన రించెద. నాసతిండు.

శంత:—బిడ్డా ! అతఁడుఁ గోరినది మన రాజ్యము ! అయ్యది తిన తనయు కుదయించు బిడ్డని కొసగవలయునట. సకల కళాపరి పూర్ణుఁడవు. నీవు నాతనయుఁడవై యుండ నేనందుల కంగీక రింతునా ? నాయీ విచారము లేపుండబోవునా ? దినక్రమ మున నశించును. నీవేల్ల శ్రమపడియెదవు ? నీకన్న నాకెక్కుడు పదార్థముఁగలదా ?

భీష్ము—తండ్రీ! తమకంటె రాజ్య మెక్కుడగునా? "రాజ్యాంతే నరకంధ్రువ" మ్మనికద తమవంటివారు వచింతురు పరలోక సౌఖ్యముల కంతరాయ మొదవింపఁగల భూపరిపాలనము నొదల ధరించి జనకుని యభీష్టము నెరవేర్పక నిష్ప్రయోజక క్షేత్రజ్ఞుఁడగు నందనుడికెందులకుపయోగపడును. అట్టి వానిని దేవతలు మెత్తురా? నరుల మెప్పునాసించు టుచితమా? మఱియు.

సీ. శ్రీమహాభిషభీమసేన రాట్సల్లజుల్ ♦ వంశభూషణులన్న వాసికెక్కి భువనపావనమైనదివిజస్రవంతిగ ♦ ర్భతరంగమందునుద్భవముఁగాంచి సుగుణ సంపద్విభాసురగరిష్ఠుల బిత్రు ♦ వ్యులఁదావకీన సేవలనొనర్చి అఖిలశస్త్రాస్త్రవిద్యాసముద్రుస నుపా ♦ ధ్యాయు భార్గవునిపాదములఁ గొలిచి.

గీ. నిరత సత్యవ్రతాచార ♦ నియతుఁడైన
ధీర గంభీర వర భార ♦ తీయునినువు
స్వకుల ధర్మప్రధైకవాం ♦ ఛలఁద్యజించి
నీచసుఖముల నాశించు ♦ నేమహాత్మ!

నాకింక ననుజ్ఞదయసేయుఁడు (నిష్క్రమించును.)

శంత:—కట్టా! కామమెంతచెడ్డది (ముందునకునడచి తనలో)

చ. హితులనుఁజూడ నీయదు మ ♦ హీతల రాజ్యమునేల నీయదం
చిత సుగుణాలవాలురగు ♦ నేతలనున్ గననీయ దెందునున్
హితమెఘటించుఁగాని యవి ♦ వేకమటంచునుఁదోచనీదు దు
ర్గతులకు మూలకందమగు ♦ కామ వికారము నెన్నశక్యమే?

ఆహా! సుగుణగనిశుఁగు తనయుని కాదాశుడేమెలిని వ్యతిరేక ముఁలఁ బలుకునోకడ! యియ్యది దుఃఖదాయకమె యగునో సుఖదాయకమే యగునో యూహింపజాల (సధైర్యమున) ఆ! అటులననేల, దాశుఁడుఁ గోఁనట్లు కుమారుఁడంగీకరించెఁగద. కావున నాకోరికసఫలమేయగును కాని రాజ్యార్హుఁడగు నందనుఁడుండ వెర్రినై వివాహమాడదలంచిన నా తెలివిలేమిని నిందించుకొనవలయు. అయినను లాభమేమి? యీపాటికి జారి గృహంబునకరిగిన తనయుఁడు మాటాడుచునేయుండును కానిమ్ము తొలుత నష్టాన్నినై పిదప విచారించనేల? (తెరలో) మహారాజా! స్నానసంధ్యాను ష్ఠానములకు వేళయైనది దయసేయ బ్రార్థితులరు.

శంత:—ఓహో! కాల్యకృత్యము లాచరించుకొను సమయముఁగూడ గమనింపనైతినే త్వరపడియెదగాక (నిష్క్రమించి.)

---

2 వ రం గ ము.

(పల్లెవాసియిల్లు.)

(దాశుఁడు, మత్స్యగంధి, నారాయణుఁడు, లక్ష్మి, కూర్చుని యుందురు)

దాశు—(మత్స్యగంధితో) అమ్మా! నీవు కష్టపడకుండ జీవించి మాకు సంతోషముఁ గలిగించుటకై నేనట్లు గోఁతినిగాని, లేకున్న శంతనమహారాజుకన్న గొప్ప భర్తనుఁ దేగలనా? యిదియునుంగాక, ముసలితనము వచ్చినకొలఁది రాజులకు భార్యల సంఖ్యయు హెచ్చుచుండును. గాంగేయుఁడు సామాన్యుఁడు కాడు. కాన నితరముఁగాఁ దలంపకుము.

లక్ష్మి:—బిడ్డా! కడుపునగనకున్నను, నిన్నతిగారాబమునఁ బెంచుకొంటిమి. నీవత్తింటఁ నేకారణముచేనైనఁ బొక్కినపుడు, పెంపుడు తల్లి గనుక నన్నీలాటివారికిచ్చినదని నీవు చింతింతువు. లోకులును నట్లే యాడుదురు. నింతకు సహించుట కష్టముగద. కావున, రాజు తన రాజ్యము మేము కోరినట్లిచ్చుట కిష్టపడు నేని, పెంచినందుకు మేమును, చేసికొన్నందుకు నీవును, సంతోషింతుము.

మత్స్య:—తల్లీ! నేనొకప్పుడును మీయానతి మీఱలేనా! బిడ్డల శ్రేయస్సుకొఱకు తల్లిదండ్రులేకదా పాటుపడవలసినది.

నారా:—(తండ్రితో) అయ్యా! పెళ్లెప్పుడుగా! నాకెండాశాత్రావా?

మత్స్య:—తమ్ముడా! నాదగ్గరకురమ్ము (అని చేతులుజాచును)

నారా:—పెళ్లిశాస్త్రాలుసంటే—ఉహు

దాసు:—బిడ్డా! పసివాడవు. నీకిప్పుడేమిపెళ్లి.

నారా:—అప్పుడు శాస్త్రిస్త్రుగా నాకూను.

లక్ష్మి:—నాయనా! నీకునుఁ జేతుములే.

నారా:—ఉహు—పెళ్లి, పెళ్లి, పెళ్లాం, పెళ్లాం, (అని సగముకాలి చల్లిరిన చుట్టవుచ్చుకొని) అయ్యా! యీసుట్టదాత్తానా?

దాసు:—ఎందుకు?

నారా:—పెళ్లానికిత్తా! కాలుసుకుంతుంది (అందఱునవ్వుదురు.)

దాసు:—ఆహా పసివానికిసహితముభార్యయందు నింతటిసంతోషముండగ శాంతనవుడు సకలవిధములఁ గీర్తింపదగినవాడు. తావివాహమాడకుండునా? సంతానవంతుఁడు గాకుండునా. ఒకవేళ

మహారాజు తనరాజ్య మర్పించినను గాంగేయసంతతి యెప్పటి కేని తమరాజ్యమును మరలఁ జేకొన యత్నింపకుండునా? యిది ముఖ్యాంశమే (అనియాలోచించుచుండ)

భీష్ము—(ప్రవేశించిచూచి) ఇదియే దాశుని కుటుంబము. నునుసిగ్గు పెంపున దలవంచికూర్చున్న నాపెయే నాజననియైయుండును. సమీపించి కార్యసిద్ధి బడసెద (అనినడచుచుండ)

(దాశుఁడు మొదలగువారు జూచి లేచి నిలచియుందురు.)

దాశు:—అయ్యా! దయచేయుఁడు (లజ్జితయై మత్స్యగంధియు ప్రక్కకు తొలగునది)

భీష్ము:—మాతా! దాశరాజా! నాజనకుఁడగు శంతన మహారాజుతో నీవుముచ్చటించిన విషయమునుగూర్చి సంపూర్ణాంగీకారమును వెలిబుచ్చి వివాహసన్నాహ మొనరింపఁబోవుటకై వచ్చితిని. నీయిచ్చవచ్చినట్లు రాజ్యము గ్రహింపుము. నేనేయభ్యంతరమును జెప్పను. పితృవాంఛాసిద్ధిఁ జేకూర్చుటయే గదా పుత్రధర్మము. కావున లేశమును శంకింపక భరతవంశప్రదీపకుఁడగు రాజశేఖరునకు మామవై శ్రీరాముని బోల్కినన్ను యశోవంతు నొనరింపుము.

దాశు:—అయ్యా! సకలము నెఱిగిన మీతో నే నేమనఁగలను? కాని మన్నించి మీరు నా సంశయముఁదీర్పుఁడు. తండ్రియెడగలభక్తిచే తనయుఁ డంగీకరించుఁగాక. వివాహముఁ జరుగుఁగాక. యనంతరము ప్రథమకుమారసంతతి యభ్యంతరముఁ గలిగించిన నేమి సేయవలయు.

భీష్మ:—ఓహో! ఇదియా నీసందియము. జనకుని యనుమతంబీడేర్ప సకల సౌభాగ్యసంపన్నంబైన చతురుదధి వేలావలయిత ధరారమణినే విడనాడిన గాంగేయుండు విషయసుఖాభిలాషచేనొక యంగనను జేకొని, సంతతిగని, సమ్మోహమొందెంచునా? తుచ్ఛమగుసంసారకూపంబునంబడి పొర్లాడుచు, చచ్చుచు, పుట్టుచున్నందున నేమిప్రయోజనము? మానవుండగువాండు మహోత్కృష్టమగు నీజన్మమునకు సంతసింపుమం, నింద్రియనిగ్రహుండై, భగవద్ధ్యానతత్పరుండై, తనయాత్మం బరమాత్మయందైక్యము జేసి జన్మరాహిత్యము స్వీకరించుటనార్థకమని, వేదములుద్ఘోషించుచుండఁగ పరమపవిత్రమై సకలపాపాంధకార మార్తాండ ప్రభాసన్నిభమై, నిఖిలజగజ్జన వందనీయమై, యలరు దేవ వ్రతమును విసర్జించి వత్సమను భ్రాంతిచేఁ సగ్నికణముంగ్రహించు వెఱ్ఱివాడనగుదునా? వివాహముపై నాకుం గోర్కె కలదేని, రాజ్యమునందలి ప్రేమపడుదునా? విస్మరింప వత్తునా? కాన వినుము.

ఉ. పెండిలి జేసికొన్నఁ గద బిడ్డలు బుట్టుట లేకయున్న భూ
మండలిఁ బ్రహ్మచారికిఁ గులాగతులుఁ గల్గుటసంభవంబు, భీ
ష్ముని బ్రతిజ్ఞఁదాలిచెఁ డప్రతిఘ పెండిలి యాడనంచుఁ బ్ర
హ్మాండమునెల్ల మెచ్చికొను సంతతి సద్యశముంగడింపఁగన్.

ఇంతకు దప్పితినేని గురువులగు పరశురామమూర్తి పాదములకుం దప్పినట్లు. నీవింక సంశయవిముక్తుండవై యల్లదే నాయరదమున కుటుంబప్రీతముగ నలంకరించి దయసేయుము (అని) చేతులుజాచియుండును. దాశుడు మొదలగు వారంగీకారమున ప్రియానోన్ముఖత సూచింతురు (తెరపడును.)

3 వ రంగము.

(అరణ్యము, ఆత్రేయుడు, శారద్వతుడు, నను నిద్దఱు మునిబాలురుప్రవేశము.)

ఆత్రే:—శారద్వతా! గురువు లాయంగనతో భీష్మునిగురించి ప్రసంగించుచుండిరేమో వింటివా?

శార:—గురువులు ప్రసంగించుటగాదు. ఆమెనేమేదో విన్నవించుకొనుచున్నది.

ఆత్రే:—ఏమేమో యనుట యేగాని యదంశ మెఱుఁగవా?

శార:—నీకుఁ దెలియునా?

ఆత్రే:—తెలిసియుండిన నిన్నడుగుదునా?

శార:—ఇంతకుముందు "భీష్ముని గురించి" యనిపల్కితివే తెలియకున్న నెట్లంటివి?

ఆత్రే:—భీష్మశబ్ద శ్రవణమే గాసి సవిస్తార మెఱుంగను.

శార:—నేనదియు వినలేదుగాని, యొకవిధమునఁ నూహించితిని.

ఆత్రే:—ఎట్లు?

శార:-భీష్ముఁడు సన్నుసాలంకారుఁడఁగుటవిని కామించిన నొకరాకన్నియ తనదూతికయగు నీపెనుగుర నొద్ద సతీఁడుండు నేమోయను తలఁపున హృదయస్థితాభిప్రాయము వెలువ నిచ్చ్యోడ కంపెనని తలఁచితి.

ఆత్రే:—అలాగైన నీవు యింతతడవునుండి గాంగేయుడియ్యోడ లేడనుట తెలియకుండెనా? ఆవార్త నతనికే తెలియఁజేయవలయుఁగాని యితరుల కెఱిఁగింపరాదనుట యెఱుఁగకుందునా?

శార:—మఱికొంత సేపటికేని, శాంతనవుఁడు వచ్చుననియు, పిమ్మట విశదీకరింపవచ్చుననియు, నిమిత్తమాత్రముగ నియ్యెడ కరుదెంచి పోవుట యనుమానమున కాస్పదమగుననియు, నేదోప్రసంగమునఁ గొంత తడవియ్యెడ నుండుట కవకాశ మేర్పరచు కొనెననియుఁ నేలయూహింపరాదు ?

ఆత్రే:—అట్లైన భీష్ముని పేరేల తలపెట్టెను ?

శార:—తలఁచినంతమాత్రమునఁ వచ్చేమి ?

ఆత్రే:—గురువుగారు శిష్యునిఁదోడ్కొని రాఁ బ్రస్థానమంపిరని వింటి నే యిదియేమైయుండును ?

శార:—నీప్రసంగమునఁబట్టి సంగ్రామ మేర్పడుననని తెలియుచున్నది. ఇట్టి నీతో నెంతకాలము మాటలాడినను పర్యవసానము లేదు. ఇంతటితో విరమించి సమిధలఁ గొనిపోవుదము రమ్ము.

(నిష్క్రమింతురు.)

---

4 వ రంగము.

(సరస్వతీనదీప్రాంతపర్ణశాల, పరశురాముఁడు అంబ కూర్చుండియుందురు. తెర యెత్తఁబడును.)

పర:—అతివా ! చింతింపకుము.

చ. అతఁడుమదీయ శిష్యుఁడగు ♦ టం దెఱుకన్ విదితంబె సాహసాం
చితుఁడగు ధర్మతత్పరుఁడ ♦ జేయుఁడు ధీవినుతుండు మేటికి
రితిగలవాఁడు వానిపయిఁ ♦ బ్రేముడియెక్కువ నాకునాతఁడున్
ప్రతివచియింపఁ జెప్ప గుణ ♦ భవ్యుఁడు, నమ్ముము నావచస్సులన్.

అంబ:—దేవా! పరశురామమూర్తీ! క్షమింపుము. భీష్మునియెడఁ దమకుఁగల వాత్సల్యమునంజేసి యింతగ సెలవిచ్చితిరిగాని, యతఁడుమాత్రము వినఁడనియే నానమ్మకము.

వర:—ఆ! యేమి? వినఁడుగా? అట్లయిన, క్షత్రియకంఠ రక్తాభిషిక్తమగు పరశువులేదా? రానిమ్ము చూచెదను. గురునానతి నతిక్రమించువాఁడు శిష్యుఁడైననేమి కుమారుఁడైననేమి, దండనార్హుఁడుఁగాకుండునా?

భీష్మ:—(ప్రవేశించి తనలో) ఓహో! యీయంబ యిమ్మహానుభావు నాశ్రయించుటచేఁ గీపెను వివాహమాడుమనియో, కాకయింకేమానతిచ్చుటకో వర్తమానమంపియుండును. కానిమ్ము మున్ముందుగ నిట్లు నమస్కరించెదను. (సమీపించి) దేవా! గురువరా! అసహశివావతారా!

చ. గురువర బ్రహ్మచర్యమున ♦ కుఱ్ఱ వికలంబు పొసంగకుండు న
ట్లురు సమరాంగణంబుల, జ ♦ యోన్నతి కల్గెడునట్లు సత్యసు
ప్రశోభ ఘటిల్లునట్లు, జగతీస్థలిఁ గీర్తి యెసంగునట్లు మీ
చరణసరోజ వందనము ♦ సల్పెదఁ దీవనలియ్య వేడుచున్.

వర:—గాంగేయా! ఇవన్నియు నీయలంకారములే. యిటుగూరుచుండుము (భీష్ముఁడు మోకరించి కూర్చుండును.) జనకుని వివాహమొనరించితివనియు, సోదరులఁగూడ గేస్తులగావించితి వనియు విని కడుంగడుసంతసించితిగాని యీతరుణి గోడొకింత యాలకింపుము. నాప్రియశిష్యుండవగు నీవు లోకనిందకు పాల్పడనెంచుట కే నంగీకరింతునా?

భీష్మ:—దేవా! ఆగ్రహింపక నామనవి చిత్తగింపుఁడు. నేను నాజనకుని

యభిమతంబున సత్యవతీదేవిని వివాహ మొనరించినపిదప చిత్రాంగద విచిత్రవీర్యులను, నిర్వురుకుమారులుదయించుటయు, జనకుఁడు స్వర్గస్థుడగుటయు, తమరెఱిఁగినదేగదా ! యటుపై నీపెతండ్రియగు కాశీరాజుకూఁతులకు స్వయంవరముఁ జాటింప నేనయ్యెడకరిగి సకలరాజచక్ర మవక్రవిక్రమమున జయించి, కన్నియల రథమునం దిడుకొనినాసోదరుల కుద్వాహములొనర్పఁ గొనివచ్చుచున్నమార్గ మధ్యమున నీయంబ తాను "సాళ్వరాజును వరించితి" ననివచింపఁ బరానురక్తయగు తరుణి కుటుంబ వినాశనమునకు హేతువగునని, యీమెను దిగవిడచి అంబాలికాంబికలనఁ దెచ్చి సఫలీకృత మనోరథుడనైతి. అంతఁ గొంతకాలమున కీపె నాకడకరుదెంచి, సాళ్వునిచే బరాభవింపబడితిననియు "నన్ను గైకొమ్మ"నియు వచింప నేనంగీకరింపనైతి, నంతఁ దపాదరణ మొనరించి యే మేమి వచించెనోగాని తామీపైకిపుడు గట్టిపట్టుదలతో నుంటి రని తెలియుచున్నది. కాని యీమె కేవలమునర్హాగాలు.

పర:—ఓరా! యేమంటివి? కేవలమునర్హాగాలా? అట్లైన నేనన్యాయాన్యాయవిచారణలేక యీ నుడివితినా? యెంతటి మూర్ఖవాఁడవైతివి! క్షత్రియజాతి నెఱిఁగియు నిన్ను శిష్యునిగాఁ గంగీకరించుట నాయదియే లోపముగాబోలు. యవ్వనదుర్మదోద్రేకమున నీపె కెట్టిబుద్ధి జనించునో, దానివలన సంభవించు ఘోరపాపము నీవను భవింపవలసిన వాఁడవగుదువనియు, నీయందలి ప్రేమచేతను, వ్యతిరేకము వచింపవనియుఁ దలంచి పల్కిన నాహితవాక్యములఁ బెడచెవి బెట్టుటయేగాక, మీఁదుమిక్కిలి నీతి నుపదేశించుచుంటివా? యేమి నీగర్వము?

భీష్ము:—దేవా! తమరేమన్నను నేమిఁగావించినను నోర్తుఁగాని యీపాపకార్యాచరణమున కిచ్చగింపను. లోకపావనియగు గంగా మహాదేవికాత్మజుఁడనై, మహానుభావులరగు తమకుఁబ్రియశిష్యుఁడనై, "భీష్ముఁడు దేవవ్రతుఁ"డను విఖ్యాతివడసిన నేను, నీతిదూరుఁడనై, యాడినమాటఁ దప్పితినేని తమకెంతయపఖ్యాతి. తల్లిగర్భమున కెంత కళంకము. పితృదేవతలకెంత సంతాపము. నాకెంతసిగ్గు. లోకులెంతగ దూషింతురు. సరివారిలో నెంతనగుబాటు. పరంబునకెంతదూరము, క్షమింపుఁడు. నన్నుఁ బలాత్కరింపకుఁడు.

పర:—ఓరీ! గురుద్రోహీ! భీష్మా (గొడ్డలిధరించి కోపమున)

గీ. గురువితండని గర్వంబుగా ♦ నెఱిఁగియుండి
కండకావృతిన నామాట గణనలేక
వేసెబూనిసకత్తి వి ♦ ధాననున్న
నిన్ను బాహువుచేత ఖం ♦ డింతునేను.

సేనాసమేతుఁడనై యుద్ధభూమికి రమ్ము. మగటిమిగలదేని నన్ను జయింపుము. పిమ్మట నీయిచ్చవచ్చినట్లాచరింపుము.

భీష్ము:—దేవా! దేవరయాశీర్వచన బలముకంటె వేఱేబలముగావలయు?

చ. అలఘుతర ప్రభావమహి ♦ మాన్వితభూసుర వర్యుఁడేశిరన్
గెలిచితినేని యుద్ధమునఁ ♦ గీర్తివహింతు నిలాతలంబునన్
గెలువగలేకకూలిన య ♦ నిందితనాకనివాసమబ్బుఁ, నీ
పొలఁతినిమాత్ర మెన్నఁడును ♦ ముట్టను మీపదసాక్షి నమ్ముఁడీ.

పర:—ఔరా! దుర్మతీ! వినయధురీణ! ఏమినీయహంకారవ్యాప్తి గల్భ్యము.

మ. చటులోద్దగదురంత దుర్భరతప ♦ స్సాముద్ధ్యధౌరేయుఁ, ను
త్కటశావాయుధుఁ దుర్జరీక్షుభృకుటీ ♦ దావానలజ్వాలికా
ర్భటుఁ శస్త్రాస్త్రవిశారదుఁ, గురునిగ ♦ ర్వస్ఫూర్తిమై గెల్వ నెం
చుట నీనాశనకారణంబనుచు లో ♦ నూహించి రారమ్మికన్.

ఎడమచేయిఁజాచి కుడిచేత గొడ్డలిపైకెత్తిన పరశురామునకు నమస్కరించు భీష్ముఁడటనేయుండ తెరపడును.)

అంబ:—(ప్రవేశించి) ఆహా! రణోన్ముఖమగు కొన్ని నిమేషములలో మోహనాస్త్ర ప్రయోగముఁ గురుని మూర్ఛిల్లఁ జేసిన భీష్మునిం కెట్లు సాధింపనగు (మరల ధైర్యముతోఁ) కానిమ్ము నేనింతటితోఁ విడువక, ఈశ్వరుఁగూర్చి తపం బాచరించి వీని నెల్లనిసాధించెద. అల్లదే ప్రశాంత స్థలమున భాస్కరాశాభిముఖినై దీక్ష వహింపవలయు.

(నిష్క్రమించును.)

---

౬ వ రంగము.

(గంగానది-ప్రవేశము-సూర్యుఁడు)

సూర్యు:—(స్వ)ఆహా! ఎవరీయువతీశిరోమణి! తనమంత్రప్రభావమున నన్నాకర్షించినదే (పరలోఁ జూచుచు) అల్లదే వచ్చుచున్నయది. ఔరా! ఏమమామనోహరాకృతి!

అనుబంధము. 1.

(కుంతి, చెలి, ప్రవేశింతురు.)

కుంతి:—(స్వ) ఆహా! ఈతఁడెవ్వఁడో మహానుభావునివలెనున్నాఁడు. (చెలితో) చెలీ! అప్రక్కమరలిపోదము రమ్ము (ఇర్వురునడచుచున్నారు.)

సూర్యు:—(అడ్డముఁజని) తరుణీశిరోమణీ! నన్నేల యాహ్వానించితివి? మాటాడ కేల యేగుచుంటివి? నీదరహాసితవదన మొకమారిటు జూపుమా!

కుంతి:—ఆర్యా! తామెవ్వరు? నేనెప్పుడు పిలిచితిని?

సూర్యు:—ఎలనాగా! ఇంతకుమున్ను కృతస్నాతవై నీవెవరినారాధించితివో అతనే నేను.

కుంతి:—మహాత్మా! నమస్కారము. నేను దుర్వాసునికడఁ బరిచర్య సలుపుచుండ గొంతికాలమున కయ్యనఘుఁడు కృపాళుఁడై యీ మంత్రరాజముఁ బ్రసాదించె. నేనిద్దాని మాహాత్మ్యమెఱుంగఁ గోరి పఠించితి నంతె కాని వేఱే యభిప్రాయముఁ గలదానఁ గాను. క్షమింపుఁడు.

సూర్యు:—యువతీ! నీయట్టి నవలా శిరోమణిచేఁ బిలువఁబడి నిష్ఫలముగ మరలిపోవుట హాస్యాస్పదము. మఱియు, నీవుకన్నియవగుట శంకింపకుము. నీకెందును లోపములేకుండఁ గాపాడెదను. ఇదియునుంగాక కన్నియయగు మత్స్యగంధిని శంతనుఁడు వివాహమై, యిర్వురు కుమారు లుదయించినపిదప స్వర్గస్థుఁడయ్యె. నంబికాంబాలికలపతులును గాలధర్మము నొందిరి. అందుచే వంశాంకురములేక రాష్ట్రమన్యకరగ్రస్తముఁగా నున్నతరి భీష్ముఁడును, "సత్యవతి" యనంబఱగు మత్స్యగంధియుఁ నాలోచించి, వ్యాసుని

రావించి, వంశాభివృద్ధిఁ బ్రసాదింపుమనఁ నమ్మహాత్ముని వలనఁ ధృతరాష్ట్రుని, పాండురాజు నంబికాంబాలికలకును, వారి దాసిగర్భమునఁ వ్యాససమానుఁడగు విదురుఁడునుఁ జన్మించిరి. ఇట్టి దేవర న్యాయము లెన్నియోకలవు. కావున, నీకన్యకాత్వభంగముఁ గలుగదు. పాండురాజు కొలఁదికాలములో నీకు భర్త కాఁదగియున్న వాఁడు. వంశయింపక, నాయకనాయకీ జనానుసంధాన విహంగకులఁ నివాసంబును, పలువిధ కుసుమములతో పాదపోపేతమును నగు నా ప్రదేశమున కనుగుదమమ్మా. మదనుఁడదయుఁడై పదునిడి, వాఁడిశరముల నాయెడఁద నొవ్వ సేయుచున్నవాఁడు. వాని దర్పమడంతుముగాక రమ్మా (అనిచేయిఁగట్టి గొంపోవును) యవనికజారును (వెరవొత్తఁగా బిడ్డ నెత్తుకొని) [కుంతి, చెలి]

అనుబంధము. 2.

చెలి:—అమ్మా! విచారింపకుము! నీబిడ్డని కిసుమంతయు భయము లేదు. అదిగో! ఆకనుపట్టు దంపతులు, నీకుమారుఁగైకొని పెంచ గలరు. సుతునుంచి విడిచిన పెటికయు నారేవునకే కొట్టుకొని పోవు చున్నది. యూరడిల్లుము. ఈరహస్యము బయల్పడునని వెరవకుము. రాజాంతఃపుర రహస్యములు పరిచారిక లెఱుంగకుందురా? అవియెల్ల వెల్లడియగుచున్నవా?

కుంతి:—చెలీ! ఆదంపతులు పేదవారివలెనున్నారు. ఈ తేజఃపుంజమును సాకఁగలరా?

చెలి:—వారికిఁ భారమగునెడలఁ, నిట్టిశుభలక్షణుని రాజునకుఁ గాన్కనొసంగుట యుచితమని, కురురాజున కర్పింతురు. ఇట్టి చరిత్రల వినమా? కావున నింకఁబోదము రమ్మా.

(కుంతి పెట్టివంకఁ జూచి దుఃఖము నభినయించుచు, వెళ్ళఁబోవుట నటించును తెరపడును.)

---

6. వ రంగము.

(అరణ్యమున ధనుర్బాణములు ధరించి విచారము నభినయించుచు పాండురాజు.)

మ. అకటా! వేటకుఁ బోవఁగ నేల? మృగమై ♦ యాదరసుఖంబందువా
నికి బాణవ్యథఁ గూర్పనేల? శపియిం ♦ చెన్ దాన "సంతానహీ
నశోకంబార్తిఁ గృశింపు" మంచుమునియున్ ♦ నందంబుఁ గోల్పోయి నే
నిఁక రాజ్యంబున కేఁగఁజాల ఋషినై ♦ యుండే జరింతున్ వెసన్.

నా భార్యలగు కుంతీమాద్రులకీ దుర్భరవిషాద మెఱిఁగించి యనుచరబలంబునుఁ బురంబున కనిపి, సకలకలుష విచ్ఛేదకములగు ధర్మశ్రవణములఁ గాలముఁ బుచ్చుచుఁగాక (యించుక సేపాగి) ఆహా! యెంత ధైర్యమూనలంబించి మన్నను, నిండుజవ్వనము వెనుకకు మరల్చుచున్నది. ఓ కామమా! నీవు నాయందుండకుము. క్రోధమా! దూరమున వసింపుము. లోభమా! తొలఁగుము. మోహమా! యేల యొడిఁబాస వల దుడుగుము. మదమా! కుదురుగఁ గూర్చుండక పోవువానికత నేల వసించెదవు? మత్సరమా! నన్నంటకుము. సకలావయవములారా! సద్దుసేయకుఁడు. ధనుర్బాణములారా! వీరవర సదన మలంకరింపుఁడు. చిత్తమా! శ్రీహరి పదసరసీరుహ ధ్యాన తత్పరవుఁగమ్ము.

ఆహా ! భగవద్ధ్యాన మాహాత్మ్య మెంతయని వర్ణింతును. శ్రీరమారమణు నొక్కమారు స్తుతించినంతనె నిర్మనస్తాపకుఁడనై, ప్రశాంతుఁడనగుచుంటిని. దీనియందింత మాధుర్యము దుట చేతనే మౌనికులమెల్లఁ నీశ్వరచింతనమే మహాభాత్యాప్తమని, సర్వసంగపరిత్యక్తులై, ఫలాపేక్ష విసర్జించి, నిశ్చలతపస్సమాధి ప్రవేశించి, తరింతురు. నేనింకఁ ద్వతవమునుఁగాక (నడచుచుండఁ- చెరలో నిద్దఱు మునులు హరిని బాడుచుఁ ప్రవేశము.)

(అనుబంధము.) 4.

పాండు:—ఓహో ! హరినామామృత పానమునఁదూగాడు నీ మహానుభావుల కెరఁగి సంకల్పసిద్ధుఁడనయ్యెద. (మునుల కభిముఖుఁడై) మహాత్ములకభివాదము. (నమస్కరించును.)

మును:—శుభంభవతు ! శుభంభవతు !

పాండు:—

చ. మునివరులార ! నేనిటఁ మి ♦ ముంగనుగొంటిని పూర్వపుణ్య సం
జనితఫలంబుగాఁగ నని ♦ శంబుఁ భవత్పదసేవఁజేతు నర్
గొనిచనిముక్తిమార్గ మొన ♦ గూర్పఁడనుగ్రహముంచినాపయిన్
ఘనులగు మీకశక్యమగు ♦ కార్యములేదు జగత్త్రయంబునన్.

1. ముని:—ఓయీ ! నీవెవ్వరు ? నిండుజవ్వనమున వైరాగ్యమేటికి ?

పాండు:—మహాత్మా ! నేను ధృతరాష్ట్రమహారాజునకు సోదరుఁడను. మృగయావిహారమునఁ నీ యరణ్యమునఁ దిరుగుచు మృగమిథునాకృతివహించి క్రీడించుచున్న మునివధూవరుల కపకారమొనరించి వారిచే "సంతానహీనుఁడవై దుర్గతులఁబొందుదువు గాక"

యని శపింపఁబడి నాకాపరమేశ్వరి ధ్యానమే గతియని నిశ్చయించుకొంటి.

2-ముని:—నీకు వివాహమైనదా ?

పాండు:—కుంతీమాద్రులను నిద్దర మొదటనే గ్రహించితి.

1-ముని:—సరియె గతించినదానికి వగవకుము. ఏదియెట్లున్నను, సకుటుంబముగ నాశ్రమప్రాకారమున వసించుట యుక్తము. నీ సతులెచ్చటనుండిరి ?

పాండు:—ఇచ్చటి కనతిదూరమునం గలకోయపల్లె పరిసరమున గుడారమునందుండిరి.

2-ముని:—ఈవార్త వారికెఱింగింతిరా ?

పాండు:—దేవా ! వారలీసమాచారము విననేరు.

(తనలో) హా జీవితేశ్వరా! నిన్నొంటిరిఁజేసి యింత నిర్దయ నగుదా!

2-ముని:—అదేమా కిందసము ?

పాండు:—మహాత్మా ! అదొక్కటి [illegible] వస్త్రచ్ఛేద [illegible] భార్యా [illegible]ము. ఈ యుదంతము [illegible] వన్ను [illegible] నిటువమ్పుచుండ నోపు.

(అనుబంధము. ప.)

పాండు:—కాంతలారా ! వివాహమును, నాకును [illegible] నా [illegible] ప్రేమ [illegible] పురింబున కేగి.

ఉ. శాంతనవాంఘ్రియుగ్మ జల ♦ జంబులకేఁ బ్రణమిల్లినాఁడ సం
చింతయుఁ బల్కి యరిగ్నిజాన ♦ కిప్పలకాప్పనకే [illegible]మా
త్యంతముఁ జెప్పివారి హృదయంబులఁ బొందునిరేని వాని
గాఁ జింతయొనర్ప నే వినుతి ♦ జేసితినంచు వచింపు [illegible].

నేనీ మహాత్ములంగలసి, పరంబునకై ప్రయత్నించెద.

కుంతి:—ప్రాణేశ్వరా! తమపలుకుల కెదురాడుట కాదు. నానిన్న పమాలకించి మకుమ్మగూడ దమతోనుండుట కనుగ్రహింపుడు. మేము మీతపోనిష్ఠకావంతయు, భంగమురానీయక కుశ, ఫల, సమిధాదులఁ గొనివచ్చుచుఁ బరిచర్యలొనరింతుము. ఇట్టి యాచారముఁగల వార నేములుఁగలరనుట కీ మహాత్ములు సాక్షులుఁగారా!

1—ముని:—పాండు రాజా! ఈ కుంతివాక్యములు యథార్థములు కాన మాయాశ్రమ సమీపంబుననే యొక పర్ణశాలనిర్మించి యందు నివసింపుము. ఇదియునుఁగాక నీ కేవురుకుమారు లద్వితీయపరాక్రమపరాక్రమిత దిక్చక్రులగువారుదయింతురని గోచరమగుచున్నది. గమ్యస్థానముఁజేరిన పిదప సర్వము విచారింతము. పోవుదముఁరండు. (అనుబంధము 6)

(హస్తినాపురము, సభాభవనము, ధృతరాష్ట్రుఁడు, విదురుఁడు, పురోహితుఁడు, గూరుచుండియుందురు)

ధృత:—(పురోహితునితో) గురువరా! నాసోదరుఁడగు పాండురాజు మునివృత్తి నరణ్యవాసుఁడయినట్లు, వేటకై యాతని వెంట నరిగినవారివల్ల వింటిమిగద! యచ్చటి విశేషములు దెలియుటకై మిమ్ము రావించితి. సెలవిచ్చెదరా?

పురో:—అంబికేయా! పాండురాజెల్లరికిఁ దలలోని నాల్కవంటివాఁడగుట, యాతనిపై నాకుఁగల ప్రేమాతిశయమున, నిన్ననే, యీవిషయము నాగ్రహంబునఁజర్చించితి. ఫలము ద్వంద్వనిర్ణయముగాఁ దోఁచినది.

ధృత:—దేవా! అటులయిన నాసోదరుని కయ్యడవి నేకష్టము సంభవించునోగదా! యీనారాజ్యాభివృద్ధి కాతని భుజవిక్రమమే కారణము. జాత్యంధుడనైన, రాజ్యార్హత లేని నన్ను, సర్వవిధముల గౌరవించి, సింహాసనాధిష్ఠితునిగావించి, వినయవిధేయుఁడై, దేశాభివృద్ధిఁగోరి, శ్రమకుసహించి, విమతరాజన్య ముకుటామూల్యరత్నస్రగితమంజీరాలంకృత చరణునిగా నొనరించి, వశీకృతాఖిల భూమండలుండై, నాకెంతయో ఖ్యాతిఁగూర్చిన యనుంగు తమ్ముడు. వానప్రస్థాశ్రమస్వీకార మొనర్చినందులకే వందురుచున్న నేను కుఱలనేమని విచారపడవలయునోగద. ఆర్యా! వివరించి సెలవిత్తురా!

పురో:—ఇట్టిప్రశ్నోత్తరభాగము, విపులముగ నుడువుటకు సాధ్యము గాదు, సమంజసముఁగాదు.

సేవ:—(ప్రవేశము) దేవా! జయము! జయము! ఎవరో యిద్దఱు ఋషులును, నేవ్వురు బాలురును నొకయంగనయుఁవచ్చి ద్వారముకడనుండిర. సెవరయాజ్ఞ!

విదు:—అపస్యాము బ్రవేశపెట్టుము.

సేవ:—చిత్తము (నిష్క్రమించును.)

విదు:—(స్వ) కట్టా! యింతవఱకు హృదయకుహరమునఁ గుములుచున్న సంతాపాగ్ని యిప్పుఁడేటికో రవులుచుఁ బ్రజ్వరిల్లుచున్నయది (అని యాలోచించుచుండును.)

(ఋషులు, కుమారులు, కుంతి, ప్రవేశము.)

విదు-పురో:—మహాత్ములకభివాదము. (మునులకునమస్కరింతురు.)

ధృత:—అయ్యా! నమస్కారము. దయచేసి యుచితాసనములలంకరింపుఁడు.

మునులు:—మీకెల్లకును శుభమగుఁగాక (కూర్చుందురు.)

ధృత —దేవా! [illegible] యాగమునను గృహపావన [illegible]. నా దేశము [illegible] నుంటి.

1-ముని:—రాజా! నీవు [illegible] పాండురాజు చిరకాలము [illegible] [illegible] కుమారుఁడు [illegible] దినములు [illegible] కుమారుఁడు, [illegible].

[illegible] ! [illegible] !

[illegible]

1-ముని.—[illegible]? [illegible] [illegible] [illegible] రాజు [illegible], [illegible] దేవుని [illegible], మహాత్ముఁడగు [illegible] [illegible], [illegible] నుపయుంచిరి. నకులు, సహదేవులను, [illegible] విలాస మూర్తియగు [illegible]. ధృతరాష్ట్ర [illegible] మానవశ్రేష్ఠ [illegible]. భీముఁడు [illegible], మహా[illegible] [illegible] పారంగతుఁడు, నకు [illegible] సహదేవుఁడు, [illegible]

వేత్తయై, దీర్ఘదర్శియయ్యు, యశంబార్జింపఁగలరు. యీతలువురు సోదరులచే, చతుస్సముద్రముద్రిత క్షమామార్గమున, ధర్మరాజా! వాసిగాంచుననుట యతిశయోక్తిగాదు. వివరింపఁదలచిన, మహోత్కృష్టమగు గ్రంథముఁగాగలదు. యింతతో విరమించితి. మేమింక మా నివాసమున కేగెదము.

ధృత:—అయ్యా! ఈ దీనులపై గృపయుంచుడు.


విదు-పురో—(సాగనంపుట నటింతురు. మునులు నిష్క్రమింతురు.)

ధృత.—(పాండవులను) బిడ్డలారా! యిటురండు! నన్నాలింగన మొనరింపుడు (పాండవులుఁ గౌగలింతురు) (ధృతరా॥ చేతుల దడుముచు) కటకటా పసితనంబుననె, తండ్రిలేనివారయితిరా! నాయినా (విదురునితో) అన్నా! జననిసమేతముగా కుమారులను, నన్నును, లోనికిగొంపొమ్ము (పురోహితునితో) గురువరా! సెలవిచ్చెదరా?

పురో:—మంచిది. యీ కుమారులఁ ద్రోణాచార్య శిక్షలోనుంచుడు.

(అందరుఁ బోనలేచెదరు. తెరపడును.)

ఇది ప్రథమాంకము.



సంపూర్ణ భారతము.

ద్వితీయాంకము.

ప్రథమ రంగము.

(ద్రోణాచార్య గృహము ద్రోణాచార్యాశ్వత్థామలు ప్రవేశించుచున్నారు.)

అశ్వ—ఆచార్యా! నిన్నటి ధనుర్విద్యాపరీక్షయందు గూర్చి, సుదేవా ధనుర్ధరులం గనుగొని మెచ్చుకొనరా మహాత్మా?

ద్రో. ౦—ఏమున్నది? కిరీటముఖ్యులందరు గాంచిన వారలే నుడికి, నీ పాటవమునకు, లాఘవమునకు, సమర్థ్యమునకు మెచ్చుకొని చెలంచిరి. ఇదియె కారణము.

అశ్వ—తండ్రీ! నేనెట్టి విలుకాండ్రయిన నీపాండవమధ్యమునకు సాటిరాగలనా?

అశ్వ:—ఆచార్యకుమారా! మహారణ్యభావ్యుడవు. నన్ను గించుచుంటివా? సిగ్గిలుచున్నాడ.

ఉ. మీదయ కారణంబునను మేయపరాక్రమ విశేషంబు సం
పాదితమయ్యెఁగాని యటఁ బార్థుని లావిసుమంత యేనియుం
లేదిది నిక్కువంబు చను నే? కురువృద్ధులు మెచ్చిరంచు నా
మోదముగగ్గితా మొదనుఁ బొంగిపొగడ్తకు సద్యశస్కులాల్.

అశ్వ—ఫల్గునా! కురువృద్ధులేమి? నీ శరసంధాన నైపుణ్యము సకల నరనారీహృదయంగములై గనుపట్టలేదా?

(సరస్వతియును ద్రోణాచార్య కుమారిత ప్రవేశము)

సర—తండ్రీ! కలికాలమిప్పుడే ప్రారంభమయ్యెనా?

ద్రోణు—అమ్మా! ఏమిది? కలిప్రశంస యెందులకు?

సర—జనకా! నేను సహవాసినులతో జలంబులకై భాగీరథికిఁ బోగ నొక పంచమకన్యయు స్నానంబునకై నేగుదెంచి ఘుమంటి వెలదని నను వినక భగవద్బాహ్లీకమునకుఁ దనతండ్రి పంపిన సేవకుల సేకరింపవచ్చితినని మాస్నానము ధిక్కరించి గ్రహించి చన నంత మేమిం కొంత దూరమునకేగి సలిలములఁ దెచ్చికొంటిమి. నేనా గోసంగిపడుచు చూచి "సింహ వ్యాక్రమమా? మా తండ్రిడేసుగు కుంభసంభవున కెఱింగించెదనులే" యని బెదరించితిని కాని యది మాటలవడ్యే.

అర్జు—దేవా! నీతివిరహితుల దండింపఁ దలవా?

అశ్వ—తండ్రీ! ఉపేక్షయా?

ద్రోణు—త్వరపడకుఁడు నేను స్వయముగాఁ జని, యా వార్తను సుయోధనున కెఱిఁగించి యాతనిచేఁ బ్రతిక్రియ నాచరింపించెద (కూతురితో) అమ్మా! నీవు లోనికేగుము.

సర—చిత్తము. (నిష్క్రమించును.)

ద్రోణు:—(అర్జునాశ్వత్థామలతో) ఇట్టి కార్యములకు మనము స్వయముగా పోఁగూడదు. ఏలనన ప్రజా సంరక్షణకు సుయోధనుడు నియమింపఁబడెఁగాన నతఁడే దండింపవలయు. నదియునుంగాక యా పెత్తండ్రి యాజ్ఞా ప్రకారము చేయకున్న శిక్షించుననుభయము నను భగవంతుని నిమిత్తమనుటచే నాతిపట్టుదలగను నట్లాచరించి యుండె. యీవార్త రాజున కెఱిగించిన నతఁడు వర్తమాన మంపి గాని స్వయముగఁబోయి కాని నేరమును విమర్శించును. కావున రాజుకడకు నే చనివచ్చెద.

అశ్వ-అర్జు:—చిత్తము [తెరపడును]

ద్వితీయ రంగము.

(ప్రాంతి వెలుపలి భాగము, కృష్ణమందిరము, కృష్ణదాసుడను పంచముడు శ్రీకృష్ణవిగ్రహముఁ బూజించుచుండును)

కృష్ణ:— అనుబంధము 7.

ఓభక్తవత్సల! జగన్నాథ! నందనందన! శ్రీకృష్ణా! భవబంధవిమోచన చణంబగు త్వన్నామమంత్రముఁ బఠించునీదీనునిపైఁ బ్రేమ లేదా! వేదములు; వేదాంగములు నీ ప్రభావము, సమస్త చరాచరములకు నీవేయాధారము, బ్రహ్మేంద్రాది బృందారకులకేని నీమహిమ వర్ణింపసాధ్యముగాదు. మహత్తరప్రకాశాతిశయమే నీకళ, నీస్వరూపము, సృష్టి, స్థితి, వినాశకారణుండవు. భక్తజనామోద సంధానకర్తవు. మఱియునోకృష్ణా!

శా. నీవేమత్స్యము నీవెకూర్మమవ్వనున్ ♦ నీవే వరాహంబునున్
నీవేశ్రీనరసింహవామనులు నీ ♦ వేజామదగ్న్యుడవున్
నీవేరాముఁడ వీవెకృష్ణుఁడవుఁ ♦ దంప్రభూ! సర్వలోకేశ! నన్
గావన్ రావె దయారసాంబునిధి ♦ కృష్ణా! దీనసంరక్షణా.

ఓదేవదేవా! శేషశాయి! ముకుందా! గోవిందా! నీసేవకులకు సేవకుఁడను నీదాసులకు దాసుఁడను నిన్నేనమ్మితి ఓయాదుకులాభరణా! గోపీవధూనాయకా! రక్షమాం రక్షమాం (అని తలవంచి నమస్కరించుచుండును.)

(పటాక్షేపముగ నొకసేవకుఁడు ప్రవేశించి)

సేవ:—ఓయీ! నీవెవఁడు?

కృష్ణ:—(చూచి) అయ్యా! నేనొక దాసుఁడను.

సేవ:—ఓహోహో! అటులా! సరసమేగాని నీసుకార్యము నింతతో వదలి కులవృత్తిని వహింపుము. ఇయ్యది ప్రభువగు సుయోధన చక్రవర్తి యాజ్ఞ.

కృష్ణ:—అయ్యా! ఇదేటిన్యాయము. నాయీశ్వర సేవవలన ప్రభునకే లోపము ఘటిల్లె? నిష్కారణముగ నానియతికే భంగముఁ గావించి నంతనే దమకేమిలాభము. భగవద్ధ్యానమునస్వామా? ఈశ్వరసృష్టియందుఁ గొందఱస్పృశ్యులుఁ గొందఱనస్పృశ్యులని విభజింపఁ బడియుండె నా? ఒకతండ్రికిఁ బదుగురు కుమారులుదయించి పదిమార్గములసంచరింతురుగాక జనకుని దృష్టిలోనెల్లరొకేవిధముననే గోచరించుటన హజముగద. అట్టియెడ నన్నేల శ్రమఁబెట్టఁదలఁచిరి? వలదు. వికలతఁ

గలిగింప నా వశమా. ఈనాపాపిష్ఠన నాస్వభావమునకు విస్మరించి క్షమించుచున్నాఁడు.

సేవ:—(స్వ) ఈతండు మహాత్మునివలెఁ దోచుచున్నాఁడు. కావున నేపని మహారాజులకు విన్నవింపఁదగు. నిప్పాట ప్రభువునకుఁ జెప్పుదము. (ప్రకాశముగా) సరియె రాజాజ్ఞకిదే యుత్తరము?

కృష్ణ:—చిత్తము నేనేమందును.

సేవ:—మంచిది. (నిష్క్రమించును)

కృష్ణ:—ఓ పరమాత్మా! పురాణపురుషా! ఏమి యీ యన్యాయము. ఏమి యీ ఘోరము ఏమి యీ శాసనము. ఇంత కష్టమెంతకైనఁగలదా? ఈనాకష్టము నీవు సహించినది కాదా? నాయంతరాత్మవు నీవు కావా? నీవులేనిచో నేనెట్లుండఁగలను? నీచేతఁ బెంపొందిన జీవముండఁగలదా? ఏది నీ చిద్విలాసముగాదు! ఎట్టిదైన నీ మహిమంగన్న! ఓ సర్వసాక్షి! దీనబంధు! నిన్నే నమ్మితి నిన్నే కొనియాడితి. నిన్నే సేవించితి. ఓజగన్నాథా! ఏమనినను రానీయకుము దేవా! శ్రీకృష్ణపరమాత్మా! రాజాజ్ఞ నీవాలకించియే యుంటివి. పాహిమాం. ద్వారకావాసా! పాహిమాం.

అనుభాషము. ౪.

దుర్యో:—(సక్రోధముగా ప్రవేశించి) ఓరీ! దుష్టుఁడా!

గీ. నీచమతినై చుఁ గూడుంతు సం ♦ కోచమెడలి
బ్రాహ్మణులు నీరములఁగోను ♦ బావికంపి
నట్టి దోసముజాలక ♦ నాయనుజ్ఞఁ
గూడమీఱి చరింతువే? ♦ క్రూరచిత్త.

కృష్ణ :—(కరములు మోడ్చి) మహారాజా! రాజరాజమహారాజ! తామా గ్రహింపవ నేనెంతవాఁడను. నేనేమపరాధ మొనరించితిని. నన్నేల దండింప నెంచితిరి ? కౌలదిద్దనముల నాడు పాండవాగ్రజుం డీమార్గ మునఁ జనుచు, నన్నుంగని యత్యాదరముఁజూపెనే దేవవ్రతులగు భీష్ముల వారును, వ్యాససమానులగు విదురులును, నొకిష్టసినావి ఘాసమునిసి పరమానంద భరితులయిరే ! తమకాగ్రహమేల? నా నేరమేమి ? ఎవఁడె తనుఁబొగెనో ఎవఁడు దెంచెనో ఎవఁడుకను ప్పపనిదిఁ గాపాడుచుండెనో, వాచానగోచరుఁ డెవ్వఁడో సర్వముఁదానైనవాఁ డెవ్వఁడో ? ప్రళయమందెమాన సకల మెవ్వ నియామము లీనమగునో, ఎవఁడు నిరాకారుఁడయ్యు సాకారుఁడ య్యెనో, ఎవ్వని పూజించుట వలన దుఃఖసాగరము లింకిపోవునో, సంసారము లింకిపోవునో, సంసారకూపమునంబడి మార్గ మెఱుఁగక నెక్కసపడువారికెవఁడు చేయూతనిచ్చి రక్షింపఁ జేయునో, ముము క్షువులగు దేహులకు నాఁదవారి యోభేగ్యముల నొసఁగునో యే నాదబిందు కళాతీతుని దివ్యచరిత్ర ప్రకాశకంబున సకల మహాపాత కములు పటాపంచలగునో, అట్టి భగవంతుని సేవించుట నేరమా ? మానవజన్మదొరకినందున నాచరింపవలసిన దింకేమి కలదు ? నీచమార్గముల సంచరించి పతితులయి నశించి నెుడియు జన్మించి నందున ప్రయోజనమేమి? జన్మరాహిత్యపదవికై పాటుపడవలదా! కాన నన్ను క్షమింపుఁడు.

దుర్యో :—ఓరీ ! మూర్ఖా ! వినుము సకల ప్రపంచమునకు భగవంతుఁ డాధారభూతుఁడైనను, మంత్రబద్ధుఁడు, తన్మంత్రమా, బ్రాహ్మణా ధీనము గావున, బ్రాహ్మణోత్తరులు, తపమాచరించుటకుఁ గాని వేదాదు లభ్యసించుటకుఁగాని వలనుపడదు. సరికదా

ఘోరం పాతకము. పాపులదండించి సన్మార్గముఁ గరపనిచో నా పాపఫలము భూనేతలకుఁ జెందును కాన నీవవశ్యము దండ్యుఁడవు.

కృష్ణ—ఆహా! శ్రీకృష్ణా! ఏమి నాపాపము? ఇంతకాలమునుండి భజించెడి యీదీనునిపై దయలేదా! ఇదియేనా గనుగొనుటయా! ఇంతటి యగ్నిపరీక్షకేఁ దాళఁజాల రక్షింపుమా. మాధవా!

దుర్యో—ఛీ! ఛీ! పాపిష్ఠా! ఏనినకాలంది నీచెడువర్తనము బయల్పడుచున్నదే? నిరంతర నారీలోలుఁడవై గొల్లభామలఁగూడి పశుల మేపుకొనుచు పొలములందిరుగు స్వయమానిసియు, గోపస్త్రీలవి స్త్ర చీనాంబరతస్కరుఁడును, ద్రౌపదస్త్రీ స్త్రీయుకుల సంభోగమునఁ దునునగు వెఱ్ఱిగొల్లనిరా? నీవు భగవంతుఁడని భ్రాజించుట? యింత్యూతిమతింత క్రోధస్థాతుష్కు, వినుము.

ఉ. "ఎవ్వనిపూజసేయుఁ నను • కొంచలివానినిఁ బూజసేయఁగా నే
యెవ్వఁ డనస్సుఁ గోయాతని • నిగతి నెవ్వఁడు గొల్చుచుండునో
యవ్విభురాజ్యమునమిన భ • యంబు సబ్రవము, నాశనంబునుక్
నిష్పటించంగనె" నను • నీతిని దండ్యుఁడవవశ్యముగాక్.

ఇదే నీ విగ్రహము ముంచుచున్నాఁడ. నీ దుర్మార్గమునింక మాని పొమ్ము. (అని కృష్ణ విగ్రహమేటిలోఁ బారవైచును.)

కృష్ణ—హా కృష్ణా! నేను వచ్చుచున్నాఁడ (అని గంగలోదుముకును ప్రవాహమధ్యమునుండి యొక విమానమునందు కృష్ణదాసుని గూర్చుచుండఁబెట్టుకొని మహావిష్ణు గగనంబున కేగుచు సుబోధ మునితో)

విష్ణు—నీతిగలవారికి జాతితో నిమిత్తములేదు. నాభక్తుల నెన్నటికిని

విడువను. దుష్టశిక్షణ శిష్టరక్షణమే నా ముఖ్యకర్తవ్యము.

(విమానము పైకి లేచిపోవును.)

(దుర్యోధనుఁడు తెల్లఁబోయి చూచుచుండఁగను తెరపడును.)

తృతీయాంకము.

(వారణావతమందలి లక్కయిల్లు, భీముఁడు తక్క తక్కిన వారు శయనించియుందురు.)

భీము:—కటకటా! గవాక్షశూన్యమై, వాయుసంచార నిరోధితమైన, యీ మేడయందు నిదురపట్టునెట్లుగద! ఆహా! దుర్యోధనుఁడెంత కపట ప్రేమనటించెను. తమ్మునివాసయోగ్యమైన దీపగృహ, కుమారుని పైఁగల ప్రేమను వెలిబుచ్చుచు, సమస్తోపకరణములతోనుండఁగను మమ్ముల నీలాక్షాగృహమున నుంచె. ఇఁకేమి గానున్నదో తెలియదు (క్రోధముతో) ఓరీ! చెనటి దుర్యోధనా! ధర్మనందనుని కంటె నీవధికుఁడవనియా? భర్తృస్థానమున వసియించి, మమ్మీ లక్కయింటనుంచితివి? మూఢా! నివాసమందిరమునుకట్టి విఖ్యాతి గలుగుటకా! పాండుసంతతి నీకేమపకారమొసరించెనని యింతటి ద్వేషమూనితివి. నీ దురాగ్రహము నిన్ను నశింపఁజేయదా? పినతండ్రికుమారుఁడు, పరమధర్మవేత్త, క్షమాగుణప్రధానుఁడు, నజాతశత్రుఁడునగు, యుధిష్ఠిరుఁడు, విచారపడుటయే, నీవంశనాశనమునకు హేతువుగా నెఱుంగుము. ధర్మనందనుఁడానతీయమి, యేయిడుమలైనసహింపవలసెఁగాని, లేకున్న నీపాటికీభీమసేనుఁడు, సహోదరవ్యంబుగ నిన్ను నలియఁగొట్టకుండెడివాఁడా! కానిమ్మింత

టితో విస్మృతిగతము. పాండవులఁ బరిచారకులకంటె హీనముగఁ జూచెడి నీ యహంకారముఁ గంటకుందునేమో చూచెదనుగాక. (ఆకసమువంకఁ జూచి) అహాహా! అర్ధరాత్రము గావచ్చినది. ఎల్లిని నించుక కూర్కెదను. (అని తలుపు వేసికొని పరుండును.)

భటు:—(ప్రవేశించి) ఇదియే లక్కమేడ పాండవులిందే నివసించుచుందురు గాన, నాఁకసిపక నావచ్చినపని నెరవేర్చుకొనియెదఁ గాక, (అని యించుక నడచి) త్వరపడుట కాదు. ఇంతేదయిన, నెవ్వరేని బయిండిరేమో పరిశీలించి, పిదప చిచ్చుముట్టించెద (నలుదిక్కులు వెతకి) యెవ్వరును లేరు నిర్భయాంతరముగఁ దగుల బెట్టెదను. విదురాదులెట్లేగి నిందించినను, సుయోధనమహారాజు గొప్పబహుమతి దయచేయును. ఇంక నాకేమికొదువ. ఏవిధమునైన ధనార్జనగద చేయవలయునది. ఇంక త్వరపడియెద. (అని లక్కమేడకు నిప్పుముట్టించి, దూరమున దాగి చూచుచుండును. మేడ కాలిపోవుచుండును.) ఆహా! భస్మమగుచున్నది. పాండవులును నశించెదరు. నేనింకఁ బోయెదను. (అని నిష్క్రమించును.) (తెర పడును.)

—·(o):—

నా ల్గ వ రం గ ము.

(విదురుని భవనము. ముందటితోఁటగు. విదురుఁడు గూర్చుండి)

(అనుబంధము ౮.)

ధర్మజాదులు, నందనందనానుగ్రహమున లాక్షాగృహమునుండి వెలువడుటకు నాచే నిర్మింపఁబడిన భూకంధరమునుండి బయల్వెడి

మహాదరణ్యముల నిర్గమించి, బ్రాహ్మణవేషధారులై, యేకచక్రపుర మున, మధుకరజీవనులై కాలము గడుపుచుండిరని వింటిని విష రాశియగు దుర్యోధనుని మూలమునఁ గద వారలకిన్ని యిక్కట్టులుఁ గలుగుచున్నవి. ఒక్కయాతనినే యననేల, స్వప్నఁడుమాత్రము సా మాన్యుఁడా! పుత్రునిపైఁగల యనురాగాతిశయమున నతఁడు కోరి నదెల్ల సమకూర్చుచుండుట లేదా! అందువలననేకద వాని దుర్మార్గ ము మఱింత హెచ్చుపెరిగినది. కటకటా! ధర్మనందనా! వట్టియమాయి కుఁడవే! యెట్టులుంటివి తండ్రీ! ఓభీమార్జున నకుల సహదేవులారా! మీ మీపరాక్రమముల మరుగుపరచి, యన్యజన దుస్సాధ్యములగు నాయుధముల ధరించు కరములఁ బిచ్చపుజోలె లెట్లు పట్టితిరి? ఓపాం డుమహిషి! కుంతీ! నీకొమరులపాటు వీక్షించి యెట్లుసురపిల్లుచుంటి వో! అయ్యో! మీకా యిట్టి దుర్గతి! నేమెఱుఁగనగు పరమాత్ము డగు శ్రీకృష్ణభగవానుఁడే మిమ్ము రక్షించుగాక. ఓకృష్ణా! పరాత్ప రా! దీనబంధూ! ధర్మపక్షపాతినగు నీవే సర్వమైన నాధారుఁడవు! వేదస్వరూపుఁడవు. సకలాంతర్యామివి. సాక్షిభూతుఁడవు. దుర్యోధ నునకు నీతత్వముపదేశింప కృష్ణదాసను, నేనె యెట్లయినను పుష్ప కాసారమునఁగావించి స్వర్గమునకుఁ గొంపోయెదవి కన్నులార నయ్యది వీక్షించియు, నట్టి వైరులగుఁడు పాండవుల యెడఁగలఁడని తెలిసియు, మాహాత్మ్యమువీఁడెడి యెన్నో నే! యేమనవలయు, నధర్మమువృద్ధిఁగాంచునా! పాండవులెన్నటికేని సుఖింపకుందురా! పాండవులే కాదు. నిన్ను దెలి సినవారికి లోపముండదు. సకల జనులు నీ సేవకులు. నీ సంతానము! ధర్మమే నీవు!

సేవ :—(ప్రవేశించి) అమ్మా! ధృతరాష్ట్రమహారాజుగారు మిమ్మం దులకో దోడ్కొని రమ్మని సెలవిచ్చిరి.

విదు:—ఓహో ! అటులా ? పోపుదము పద. (లేచును)

(తెరపడును.)

అయిదవ రంగము.

(ఏకచక్రపురవువీధి చంకజోలితో భీముఁడుకి చారముగాఁబ్రవేశించును)

అనుబంధము 9.

ఓయీ ! వృద్ధరాజా ! కేవలాంధుఁడవే యనుకొంటిని. దుష్టు లాంగుఁడవు గూడ నైతివా ? నీవును గుత్సితుఁడవగుటంచేసియేకద. వానియాటలు సాగుచున్నవి. ధర్మజాజ్ఞచే బంధింపఁబడిన భీమమదవారణము స్వేచ్ఛావిహారి మొనరింప లేకుండెఁగాని, మీపాపతాపాంకుశమునకు జంకియుండ లేదని తెలంపుఁడు ఎన్నటికేని యీకొంతేయ హృదయసంతాపాగ్నియే ధార్తరాష్ట్ర శతారణ్యమును దహించునని నమ్ముఁడు. ఏనాటికైన నీభీమహార్యక్షము కౌరవన్యాగ సమూహావుపై కురికి, పద, బాహు, ముష్టి ఘట్టనంబుల నలిచివేయునని యూహింపుఁడు. కుంతీసమేత పాండవపంచకము, లాక్షాగృహంబున నశించిరని యువ్విళ్ళూరుచున్న మీమీ సంతోషములు సంతాపములుగ పరిణమింపకుండునా ? చూచెదఁగాక.

కుంతి :—(ప్రవేశించి) నాయనా! భీమసేనా ! శాంతింపుము; ఇడుమలనుభవించిన వారికేజయముగలుగును. అనిమిత్తాగ్రహము గూడునా? నీవలన నేడొకరికొక యుపకారము కావలసియున్నది పోవుదమురమ్మ.

భీము :—అమ్మా! ఈనాడెక్కడఁజూచినను లేదనువారెకాని వట్టిపు కబళంబిడినవారు లేరు. క్షుద్బాధచే కడుపు మండుకొని పోవు చున్నది. ఇట్టి దురంత దుఃఖమునకుఁ గారణ భూతులగు కౌరవ ఛండాలురపైఁ గాక యింకెవరిపై నాగ్రహపడవలె? వెఱ్ఱితల్లి! యెవ్వడిట్లు పలికితివిగద.

కుంతి :—నాయనా! నీయాకలి బాధ నాహృదయమును రంపకోత కోయుచున్నది. కానిమ్ము కష్టములు కాపురముండునా? భగవంతుఁ డులేఁడా? యిట్టిసమయమునందే యోపికసేయవలయు నిఁకరమ్ము.

భీము :—అమ్మా! నావలనఁ గావలసిన యుపకారమెవ్వరికి? అది యెయ్యది.

కుంతి :—మనమునివసించు గృహాధికారియగు బ్రాహ్మణునకుఁ బ్రాణ దానము సేయవలయు.

భీము :—(స్మృతినభినయించి) తల్లీ! బకాసురుడను రాక్షసుఁడీ పౌ రుల బాధించుచుండెనని వింటిని. వీరికాయాపదసంప్రాప్తమయ్యెనా!

కుంతి :—తనయా! వానివధించి యీబ్రాహ్మణోత్తమునిఁ దప్పింతువుగాక వానికొఱకు సిద్ధముచేయఁబడిన భోజ్యపదార్థములు యెనుబోతుల బండిపై నమర్పఁబడియుండె నీవవి కడుపునిండ భుజించి, వధావి ధానమరయుదువుగాని త్వరపడుము.

భీము :—అమ్మా! యింతకంటె సంతోషముగలదా! బ్రాహ్మణకా ర్యముఁదీర్చుటకింతకంటె పుణ్యముండునా! అందునను సామాన్యుఁడు గాక వేదసిద్ధియై శుద్ధస్ఫటికము వోలె నిష్కల్మషుఁడై బందుగుల కంటె మోమోటమున మనల నాదరించిన పరోపకారియెడల నుపే క్షయా! పోవుదముపద. (కుంతి, భీముడు నిష్క్రమింతురు.)

(భీముఁడు నిష్క్రమించుచు) అనుబంధము 10

(నిష్క్రమించును.)

(తెఱయెత్తఁగ నరణ్యము.)

ఆరవ రంగము.

బకా:—(ప్రవేశము) ఓరోరి! యేకచక్రపురకాపురులారా!

శా॥ కోపస్ఫూర్తికిఁ దాళఁజాలమని యా ♦ క్రోశింపుచుం జేరి నీ
పేపాలింపుఁడటంచు వేడికొనగా ♦ విశ్రాంతిగా సేసి పో
నీపాపంబని మిమ్ము నెల్లఁగను మ ♦ న్నింపంగ, నేఁడిట్టి దు
ర్వ్యాపారంబున, నాకునోగిరముఁ బం ♦ పంబోక గర్వించిరే?

(ఆలకించి) బండిచప్పుడగుచున్నది. వచ్చుచుండనోపు (తెర లోఁజూచి) అదిగోనది నానిమిత్తమై వచ్చుచున్నదియే. వీఁడెవ్వఁడో యూఁదలి పదార్థము లుచ్ఛిష్ట మొనరించుచుండె నదలించెద. ఓరీ! చెనఁటీ! కాలాతీతమైనదను శంక లేక, మెల మెల్లగఁ దోలుకొనివచ్చుటయేకాక పాకములఁ జవిజూచుచుంటివా? ద్రోహీ! ఘండశాసనుఁడగు బకాసురు నెఱుఁగవా?

భీము:—(తెరలో) యీభోజనసామగ్రి నేనాహరించినను నీకు నష్టములేదు. యేమందువా! నేనుగూడ నీచే భక్షింపఁ బడువాఁడనే కద.

బకా:—ఏమి యీగాంభీర్యము యీవటుకింతటి మగవానిఁ జూడనైతి నే. వీఁడు పురజనులప్రోత్సాహమున నాతోఁ బోరాడవచ్చినట్లు

న్నది. కానిమ్ము నాచేతిలో నెందఱుహతముకాలేదు. (తెరలోఁ జూచి) మూర్ఖా శకటముచ్చటనే నిలిపితివేమిరా ?

భీము—ఇదిగో ముందుగ నేనే వచ్చుచున్నాఁడ (అనిప్రవేశించి.)

ఉ. ఓరి మదోగ్రకల్మషుఁడ ! రోఁచెఁడు సోమరిపోత ! రాక్షసా
వారకఁ నేకచక్రపుర వాసులఁగాసిలఁ జేయునిన్ను, దో
స్సారతఁబట్టి, చీల్చి, యము సన్నిధికంపెద ! బుద్ధిగల్గినన్
దూరముపొమ్ము వేతొలఁగి దుష్టుఁడవైనను, నిన్ క్షమించెదన్.

బకా:-శా. ఔరా! యెంతటిసాహసుండవురా? దుర్వ్యాపారదుర్గర్వవి
స్తారు న్నిన్ను వధింపఁజాలనటరా? శౌర్యంబవార్యంబుగన్
గూర్రారణ్యదవానలాయిత ఘన క్రోధాత్ముఁడా, నీబకుం
డా!రక్షింపుమటంచు,నీచునొకనిన్ బ్రార్థించుటల్ దుర్మతీ!

ఇపుడేనిన్ను మ్రింగి వేయుచున్నాఁడఁ గాచికొమ్ము (అని భీముని మీఁదికురుకును)

భీము:—(బకుని క్రిందఁబడవైచి తొక్కిపట్టి)

ఉ. "క్రూరనిశాటుఁ గూల్చె రణ కోవిద భీమపరాక్రమంబు ని
ర్వైరుల జేతిమింక ఘన వచ్చు యథేచ్ఛగ" నంచుఁగౌ
ర్వనన్ గేరుచుబౌరులెల్లరవి నీతునినిన్ గనవత్తుగాక
భూభారము దగ్గుగాక! నీకుఁ బ్రాణము వాతువుగాక దుర్మతీ.

(అని బకాసురుని కాళ్లపట్టుకొని చీల్చుట నటించును తెరపడును.)

ఏడవ రంగము.

(నారాయణశాస్త్రి, రామశాస్త్రి, అని యిద్దఱుబ్రాహ్మణులు)

నారా:—త్వరగా నడచిరా వేమిరామశాస్త్రి !

రామ :—నాయనా ! నీవుపదుచువాఁడవు, నీతో నడువఁగలనా ?
అయితే నారాయణశాస్త్రీ ! సూంభూసురు లెవ్వరో చెప్పకపోతివి.

నారా :—ఎవరో నాకుమాత్రమేమి తెలియును కాని వేషములట్టు న్నను కేవల విప్రులనుటకు వీలులేదు.

రామ :—అన్నదమ్ము లెందఱో.

నారా :—పంచపాండవులనునట్లు, వీరును నైదుగురే.

రామ :—అయితే ! కౌరవులు, యాదవులుఁగూడ స్వయంవరమునకు వచ్చిరా ?

నారా :—ఆహా ! వేడుకఁజూచుటకు విదురుఁడును వచ్చెనట.

రామ :—ఇఁకపోవుదమువద. (నడచుచు) ఇదిగో మన మిరుపురము వొక టేదిక్కునఁ గూర్చుండవలయుఁ జుమా !

నారా :—ఇటు వీలుండదు. నేను ద్రుపద పురోహితునకు సమీపము న నుండవలయు.

రామ :—సరే ! వీలునుబట్టి చూతము నడువుము.

(ఇద్దఱునిష్క్రమింతురు.)

ఎనిమిదవరంగము.

(తెరయెత్తగా) స్వయంవర మండపము, దుర్యోధన, దుశ్శాసన, కర్ణ, శకుని, వికర్ణ, నారద, విదుర, బలరామ, కృష్ణ, సాత్యకి, నారాయణశాస్త్రి, రామశాస్త్రి, బ్రాహ్మణులు, బ్రాహ్మణవేషపు పాండవులు, ద్రుపదుఁడు దుష్టద్యుమ్నుఁడు, పురోహితుడు కూర్చుండి యుండగా చెలికత్తెతో ద్రౌపది యొకప్రక్కనుండును.)

ద్రుప:—(పురోహితునితో) గురువరా! ధరామరులెల్లరుఁ దయ చేసిరికద.

పురో—అందరు విచ్చేసిరి.

నార:—ఇంక నాలసింపఁదగదు దుర్యోధన సార్వభౌమా! లెమ్ము! నీవే సమర్థుఁడవు మత్స్యయంత్రము భేదింపుము.

ద్రుప:—భూభుజులారా! భూసురులారా! యజ్ఞవేదిసంభవయగు నా యనుంగు కూతురు పాంచాలిని, యీ యంత్రముఁ దెగనేయు బాహుబలసమగ్రుఁడేకులజుఁడైనను బరమానందమున నొసఁగి వివాహమొనరింప పణంబేర్పరుపఁబడెఁగాన నేతత్కార్యనిర్వహణమునకుఁ గడంగుఁడురుగాక యని కోరుచున్నాఁడ.

దుర్యో:—(బాణమెక్కుపెట్టి తప్పిపోవుటచే సిగ్గున దలవంచి కూర్చుండును.)

కర్ణ—(దుర్యోధనునితో) మహారాజా! నీవు భేదింపఁగలిగియు, నాయందలి ప్రేమాతిశయమున విడచితివని యూహించితి. నిదే నరకుచున్నాఁడఁ (బాణమువిడచి భిన్నుఁడగును.)

నార:—కర్ణా! ఆవగింజాలెలో దప్పిపోయితివిగాని లేకున్న గన్నెయ నీకే లభింపవలసివచ్చును.

విదు:—(నారదునితో) మహాత్మా! గుణప్రధానమగు స్వయంవరమునకు గులమాపవసరముగద.

నార:—అగును నేనేమంటిని? కర్ణునియందు నాకు భేదముండునా ఇంకొకరియందు ప్రేమముండునా (దుశ్శాసనునితో) యువరాజా! ఆలశింపకుము.

దుశ్శా:—(తనలో) విలువిద్య నెఱుంగని నేనెట్లు కార్ముకముఁబట్టు దును (ఆలోచించి) కానిమ్ము చూచెదనుగాక (అని ప్రయత్నించి కర్ణ దుర్యోధనులవలెనే చిన్నబుచ్చుకొనును)

నార:—(కృష్ణునితో) దేవా! వాసుదేవా!

అనుబంధము. 11

కృష్ణ:—మహాత్ములు దీర్ఘదర్శులుగద.

శకు:—బలరామ, సాత్యకులు మిన్నకుండిరేమి?

సాత్య:—నీవుంటివను తలపున.

శకు:—నేనురారాజుతో విలాసార్థముగఁ జూడవచ్చితిని.

సాత్య:—తదితరులు సత్కీర్తిశాలురుగాఁగూడదు?

నార:—శకుని, సాత్యకుల వాగ్వాద మతిక్రమించుచున్నది. ఇఁక జాలించి కార్యసాఫల్యమునకు యత్నింపుఁడు.

ద్రుప:—క్షత్రియులికెవ్వరు సాహసింపనిచో మిగిలినవారు కడం గుఁడు. సందేహింపకుఁడు.

బ్రాహ్మ:—(ఒకరిమొగ మొకరు జూచుకొందురు)

అర్జు:—(లేచి) (కృష్ణ, నారద, ధర్మనందనులకు మ్రొక్కి—)

(తనలో) కుంభసంభవాశీర్వాద ప్రభావమా! నాపై దయ యుంచుము. (అని విల్లెక్కిడి యంత్రముఁ ద్రుంచును. ద్రౌపది పార్థుని మెడఁ బూలహారముంచి ప్రక్కనలో పలికిబోవును) (కృష్ణుఁడు మొదలగు వారు సంతోషింతురు) (దుర్యోధనాదులు క్రోధము సూచింతురు.)

నార:—పాంచాలదేశాధీశ్వరా! ద్రుపదా! ఇఁక నేఁడయుక నీపట్టి నీ కార్ముక విద్యానిపుణుండగు భూసుర శ్రేష్ఠునకొసగి కల్యాణ మొనరింపుము.

కర్ణు:—మునివరా! అధర్మమంగీకారమా? బ్రాహ్మణుఁడు క్రమముగ నాల్గుజాతులకన్యకల స్వీకరింపవలను పడినను దొంగతనే క్షత్రియాంగనఁ గొనదగునా?

ద్రుప:—ఎవ్వైననేమి స్వయంవరము నందీ ప్రశ్నకవకాశమే లేదు. నిర్ణయించిన విధమునకు మార్పు కలుగునా?

నార:—అంగరాజా! నీవేజయించిన నీకే యొప్పించెడివారు. సూతకుల సంజాత మభ్యంతరపెట్టెఁడిదా?

శకు:—యీద్రుపదుఁడు, ద్రౌపది నీ బ్రాహ్మణ వటునకీయ నెంచియే నిమిత్తమాత్రముగ స్వయంవరముఁ జాటించి రాజలోకమున కవమానము ఘటించెఁగాన నవశ్యము దండ్యుఁడు.

దుశ్శా:—మామా! గాంధారరాజా! లెస్సగ గ్రహించితివి.

దుర్యో:—బుద్ధికి బృహస్పతి తుల్యుఁడు.

కర్ణు:—ఈయది నిశ్చయము. ద్రుపదు నెల్లనిఁ బరిభవించి తీరవలయు నాతనికి బాసటయైయున్న మున్ముందుకొనువారెవ్వరేని గలిగిన ముందంజ వేయుగాక పురుషపుంగవుల కింతకంటె మనశ్శల్యమే లేదు. మేము మాస్త్రీసస్త్రీ పిఁడుచువారముఁ గాము.

ధృష్టు:—ఓయీ! సూతపుత్రా! విదురవరేమి? విదురక నేమొనర్పఁ గలరు?

భీము:—ఏమొనర్పఁగలరా! అస్మదట్టహాసానలమున నల్లులగతి మాడి పోగలరు?

నార:—(విదురునితో మెల్లగ) విదురా! ధూమజాలావృత విస్ఫులింగముపగిదినున్న నీతెఁడు భీముఁడా! యేమి?

విదు:—దేవరకు దెలియని యంశముండునా?

నార—(కృష్ణునితో) నందనందనా! వీరుపాండవులని యూహకు గ్రహిం పనైతి. నా విలుకాఁ డర్జునుఁడే యగునా?

కృష్ణు:—(చిరునవ్వునవ్వును)

నార:—(కర్ణుతో) రాధేయా! ఏలవిజృంభించెదవు. శాంతింపుము.

కర్ణు:—నృపమునకైగల కసిదీరక మున్నె శాంతింతునా?

అర్జు:—ఓయీ! అవివేకీ! కర్ణా!

చ. తనయునుఁ గన్నవానిపయి ♦ దర్పముఁ జూపుట పాడిగాదు చే
కొనిన, నను స్మరించుటలు ♦ కూడునుగాక, భవత్ప్రతాపమే
మొనరుచునో కడంగుము ర ♦ ణోర్వికిఁ బగ్గెలుఁగొట్టలాభముం
డునె? వినువారునవ్వరె? క ♦ ముంగడనంతనస్త్రముఁ గాదనుమానుఁడా!

దుర్యో:—(స్వ) యీతడు నిజముగ నర్జునుఁడే (ప్ర) ఓయీ! ఇంద్ర నందనా! మానాభిమానములు గంగపాలుఁజేసి భూసురవేషమున నింటింట బిచ్చమెత్తుటకంటె హాస్యాస్పద ముండునా? నైచ్య ముండునా?

భీము:—ఓరీ! గర్వోన్మత్తప్రలాపీ! ఎందఱుమహామహులవస్థానము నుభవింపలేదు. ప్రస్తుతమున నీవేనాడ్యము. ఏమందువా!

ఉ. పుట్టిటొ మిత్త్వయంత్రమును ♦ నేసెద నాద్రుపదాత్మజాతిఁ జే
పట్టెదనంచు వచ్చితివి ♦ పట్టితివిల్లు సదస్యులెల్లరుఁ
గొట్టఁగలాఁడటంచు, నను ♦ కోఁగ, జరించుట మాన్పిగాని, రా
పట్టితనంపులీలఁ గను ♦ పట్టునె? యిట్టిది వీరధర్మమే?

పినతండ్రి కుమారులనియెనఁ దలంపక, పాపకార్యాచరణము, కులవినాశనమునకు కారణమని యెఱుఁగక, మాకనేక కష్టములొందవఁ

జేసిన మూఢ మానసుఁడవు నీకు మానాభిమానముల తారతమ్యము గూఁడ దెలియునా ?

కర్ణ:—ఓయీ ! వాయుకుమారా ! యుక్తాయుక్తపరిజ్ఞానశూన్యుఁడవై కారులాడకుము. మహాభిమానియగు కురుశార్ఙ్మణికా ! తారతమ్యము దెలియకుండుట.

అర్జు—ఓరీ ! సూతాధమా ! మితిమీరి ప్రేలకుము. రణరంగమున కవతరించి శూరుఁడవేని జయింపుము.

నార:—పాకము ముదిరినలాభములేదు. చేయదలచితిరేని యుద్ధము నకుపక్రమించుఁడు. లేదా! వివాహమునకు సన్నాహమొనరింపుఁడు (కర్ణునితో) కర్ణా ! మగిడెదవా ? (అర్జునునితో) ఫల్గునా ! జయ కాంతనుఁ గూఁడఁ జేపట్టుదువా ?

కర్ణ:—తాపసోత్తమా ! కంఠగత ప్రాణుడగువరకు నీకర్ణుడు వెను దీయునా ?

అర్జు—నిన్ను జీవమాత్రావసిష్టునిఁ గావించికాని శాంతింతునా ?

దుశ్శా—వాక్కులతోనేమి ? చేతలకుఁ దలకొనుము.

భీము:—మిట్టిపడకుము ! కౌరవ భైరవార్భాటములకు వెరవము. సమరమున విడువము.

(నకుల సహదేవులు సిద్ధమగుదురు.)

కౌరవులు నాయత్తపడుదురు.

నార:— అనుబంధము. 12

(తెరపడును.)

తొ మ్మి ద వ ర ం గ ము.

(భైరవాలయమున బూజసేయు జరాసంధుడు.)

జరా:—దేవాదిదేవా! సకలపాపవిధ్వంసకా! సమస్తశత్రోచ్చాటకా

శా. నీవేతండ్రివి, నీవెదైవమవు, నీ ♦ వే లోకపాలుండవున్
 నీవే నాసకలంబు, శత్రుజన వ ♦ హ్నీభూత ! పాపఘ్న ! సం
 భావింతున్, గొలతున్, నుతింతు పరమా ♦ త్మా! భక్తసంరక్ష! న
 న్నేవేళన్ గృపనోమి యీప్సితము లీ ♦ వే ! నన్నుమన్నింపవే !

(అని కొబ్బరికాయకొట్టి విగ్రహమునకిరువైపులనుంచి) కర్పూరపు హారతియిచ్చి, (నమస్కరించి) ఓరీ ! సేవకా ! రాజకుమారుని గీసికొనిరమ్ము !

సేవ:—చిత్తము. (నిష్క్రమించును.)

జరా:—(లేచి కత్తిచేపట్టి యెదురుచూచుచుండును)

రాజకు:—(నమస్కరించుచు) అనుబంధము. 13

సేవ:—దేవా ! ఇదుగో రాజపుత్రునలంకరించి తెచ్చితిని.

జరా:—ఇటు దెమ్ము.

సేవ:—(రాజసుతుని చేయిబట్టి జరాసంధుని దగ్గరకు తీసుకొని పోవును)

జరా:—(కత్తిపైకెత్తి నరుకపోవును) (తెరలో)

ఓయీ ! జరాసంధా ! ఆగుమాగుము.

జరా:—(అలించి) ఎవరీవారించుట (తెరలోజూచి) ఓహో ! ఈ భూసురత్రయ మెవ్వరు ? (కత్తివాల్చును)

(ప్రవేశము బ్రాహ్మణవేషధారులగు కృష్ణ. భీమార్జునులు)

జరా:—బ్రాహ్మణశ్రేష్ఠులారా! ఇటుదయచేసి మీ మీ యభీష్టము లెఱిగించి సంతుష్టిఁ వడసి నన్నాశీర్వదింపుడు.

కృష్ణు—మా యభీష్టానుసారము నెరవేర్చెదవా?

జరా:—సందేహముందునా? సెలవిండు.

కృష్ణు:—రాజవధోద్యోగమును వీడుము. మా కదియే కోరిక.

జరా:—(స్వ) ఓహో! ఇది యేటికోరిక. వీరు భూసురవేసపు మోసకాండ్రేమి? నేనీ యాలయమున కరుదెంచుటకు మున్ను స్వామికై గొనివచ్చు పూజాద్రవ్యము లెవరో బలాత్కారమున గొంపోయిరనివింటిని. చైత్రికాద్రిపైఁ గల భేరీత్రయము బ్రద్దలు కొట్టిరనియు దెలిసె వీరు వారేగాయుందురా! (వారల జూచి) చూడఁగ, నా యూహయే నిజమనితోచుచున్నది. అయిననిట్లని యెద. (ప్రకాశముగ) విప్రులారా! ఇదియేటివాంఛ? అదియునుం గాక, మీయాకృతులకు, వర్తనకు భేదమగుపడుచున్నది. యీమీ సములు శుద్ధ శ్రోత్రియులగు స్నాతకుల కుండదగునా? కలియు గము ప్రవేశింపక మున్నే యీధర్మమా?

కృష్ణ:—అబ్బా! ఎంతటి ధర్మతత్పరుడవు. కావున నేనా! నిష్కార ణముగ నీరాజకుమారుల నేటలవిధమునఁ దెగటార్చుట? గోవధ సల్పి పాదరక్షలు దానమిచ్చువాని పగిది జీవహింసఁగావించి భైరవపూజజేసి సంతుష్టిజెందుచుంటివా? ఇంతతో నీపాపము బాయునా? పుణ్యపాపములు రెండునుఁ ననుభవింపక తప్పునను కొంటివా? "అహింసాపరమోధర్మ" యనెడి నీతివాక్యముఁ నెన్నఁడు

వినియుండవా ? కావున మాచెప్పినట్లాచరింపుము. లేదేని నిన్ను విడువము చిరకాలమునుండియున్న పగసాధించి తీరెదము.

జరా:—యేమేమీ ! మీకును, నాకును వైరముగలదా ? చిరకాలమునుండియా ! ఎప్పుడెచ్చట నేసందర్భమునఁ గలహించితిమి ? ఒకవేళ కలదుగాక, క్షత్రియోచితముగ మగంటిమిఁజూప నగుగాని యీ మారువేషములేల ? ఇయ్యది నీతియా ? ఆభిజాత్యగౌరవ వినాశనముఁగాదా ?

కృ:—నీపాటి నీతిఁదెలియని వారముఁగాము. వృధాప్రసంగములతో బనిలేదు. క్షత్రియకుమార హింసమాని మాయానతివిధమున మెలంగుదువా ? లేక యుద్ధమొనరింతువా ? చెప్పుము.

జరా:—ఓహో ! కపటాత్మ !

మ. కుటిలారాతి మదేభ కేసరి సదృ ♦ క్షుణ్ణ ప్రభావాంఘ్రిద్వయా
త్కట సేవా పరతంత్రులై దానవితతు నే ♦ తన్మాతులఁ డంచెంచియీ
విటతాటంబులఁ గల్కఁజొచ్చితివె ? నిర్భీతిన్ మదీయప్రభా
వటిమన్ జావగఁనున్నవారమని మీ ♦ భావంబులం దెంచుడి.

అటుకాదని తప్పించుకొనింపుసుని నాపాదంబులంబడుడు (అని కత్తి దూసి నిలచుండెను.)

కృష్ణ:—ఓసీ ! పాపీ ! తృష్ణపడకుము !

ఉ. నిండెను నీదుపాపములు ♦ నీదగునాయువుఁనిండె ! నేటితో
బండెను రాజపుత్రిల త ♦ పఃఫలమిట్టికె మిట్టిపాటు? మూ
ర్ఖుండవు నీనిమిత్తమయి ♦ కోరి యుధిష్ఠిరుడంపెనమ్మ ! భీ
ముండితడాతఁడర్జునుఁడు ♦ మోరక ! కాంచుము నేనెకృష్ణుడన్.

(కృష్ణ భీమార్జునులు యెప్పటి రూపములు జూపుదురు.)

రాజ:—మహాత్మా! మాంరక్ష! మాంరక్ష! (అని కృష్ణుని పాద ములపైఁబడును)

కృష్ణు:—ఓయీ! భయపడకుము. (లేవఁదీయును)

భీమ-అర్జు:—(రాజకుమారుని తమమధ్యకు దీసుకొందురు.)

జరా:—(నవ్వుచు) ఓహో! యాదవా! నిన్నుఁ గాంచిన నవ్వు వచ్చు చున్నది. ఎంతటిమొగవాఁడ వైతివిరా! మత్ప్రతాపము లప్పుడే మఱచితివా! సిగ్గులేక భీమార్జునుల బలముఁజూచుకొని నాపైవచ్చి తివా? నాసేవకునకు సైతము వెంచి మథురాపురము విడిచి నట్ట నడి సముద్రమునఁ దాగిన శూరుఁడవుఁ గావా నీవు? ఛీ! ఛీ; నీతోనటరా! దుర్నిరీక్ష ప్రభావుఁడగు నీ జరాసంధ నృపతి యుద్ధ మొనర్చుట?

అర్జు:—ఓయీ! మాగధా! మితిమీఱి మాటలాడకుము. రణమొన ర్చెదవో! రాజసూయమున కేతెంచెదవో, చెప్పుము.

జరా:—ఓయీ! పార్థా! ఈ గొల్లనితో బాటు, నీ పౌరుషమును నశించెనా? క్షత్రియుడవై మాయవేషమున నపమార్గమునఁ బుర ప్రవేశ మొనరించితివి. ఇయ్యది వీరధర్మమా? సాటివారు నవ్వ రా? ఇట్టి నీతో సంగ్రామమునకుఁ దలపడుట నాకుఁ గీర్తియా? అది యటులుండ పిన్నవయస్కుఁడవే!

భీము:—ఓయీ! జరాసంధా! ఏదియో యొకయుక్తినిఁ దప్పించు కొన నెంచితివి కాబోలు. నీ యాటలీ భీమునికడసాగవు! పార్థుఁడు వయసున జిన్నవాఁడయిన, నన్నుఁ డీకొనుము.

జరా:—ఇది ధర్మము. క్షత్రియోచితము. నాకంటె కొంకించక తాళిన వాఁడవు నీవే! రారమ్ము. పాలికలనికిఁ బోవుదము.

(భీమ, జరాసంధులు నిష్క్రమింతురు.)

కృష్ణు:—అర్జునా! మనమును సమీపించి చూతమురమ్ము.

(యిర్వురు నిష్క్రమింతురు.) (తెరపడును.)

(సేవకుడొకడు ప్రవేశించి.)

సేవ:—మా ప్రభువగు శిశుపాలుఁడు నాచేతికి యుత్తర మిచ్చునపుడు "సేవకా! గిరివ్రజమార్గమునఁ జని నేను పాండవరాజసూయాధ్వరమున కాటంకము గలిగింపఁబోవు చుంటి" నని జరాసంధ నృపతి కెఱిగించి, పిమ్మట సుయోధన చక్రవర్తికడ కేగుమనియె గద. ఇచ్చటకు వచ్చునప్పటికి కృష్ణ భీమార్జునులు యుద్ధమువచ్చి జరాసంధవధఁ గావించిరని వింటి. నింకెవరితోఁ జెప్పుదును. యీ జాబు మాత్రము రారాజున కందఁజేసెదగాక. యేమి కావించి యేమి ప్రయోజనము. మాయలమారి కృష్ణుఁడు పాండవ పక్షమున నుండినంతకాలము. వారికేలోపమును రానీయఁడు. కానిమ్ము. నా పని నేను నెరవేర్పకున్న స్వామిద్రోహ మగునుఁగద. ఇంక హాస్తినాపురమునకే పోయెదను. (నిష్క్రమించును.)

పదియవరంగము.

—:o:—

(ఆలోచనాభవనమునఁ దుర్యోధనుఁడుఁ గూర్చుండి) అనుబంధము. 14

నాకనుసన్నల మెలఁగవలసిన పాండవులు రాజసూయ మాచరించుటయా! నాకాహ్వాన మంపుటయా! ఔరా! కాలమహిమ!

ఎన్ని క్రమముల యుంపుచున్నను యెల్లెట్లో తప్పించుకొని చెలరేగు చున్నవారు కాని, నశింపరైరిగా! కానిమ్ము, జరాసంధనృపతి నేమా యోపాయముననో వంచించిరిగాక. చండప్రతాపుఁడగు శిశుపాలుఁడు లేడా! యీ యాగమెట్లు పరిసమాప్తి నొందునో కనుఁగొనెదఁ గాక.

సేవ:—(ప్రకాశించి) మహారాజా! జయమగుఁగాక.

దుర్యో:—ఏమిరా! విశేషము?

సేవ:—దేవా! శిశుపాలనృపతి తమకీ జాబంపఁ గొని వచ్చితి (అని జాబిచ్చును.)

దుర్యో:—(పుచ్చుకొని) సరే! నీవుపొమ్ము.

సేవ:—చిత్తము. (నిష్క్రమించును.)

దుర్యో:—ఎవఁడురా యక్కడ!

భటు:—దేవా! ఏమి సెలవు?

దుర్యో:—నీవు పోయి కర్ణ, శకుని, దుశ్శాసనుల దీసికొనిరమ్ము.

భటు:—చిత్తము. (నిష్క్రమించును.)

దుర్యో:—(జాబు విప్పి) శ్రీమన్మహారాజ రాజ బిరుద విభ్రాజిత హస్తినాపుర సామ్రాజ్య లక్ష్మీకళత్ర శ్రీ సుయోధన సార్వభౌముల దివ్యసముఖమునకు చేదినాథుఁడు నమస్కార పురస్సరముగ వ్రాసికొను విజ్ఞాపన! నేను పాండవ రాజసూయమునకు సేనాసమేతుఁడనై చనుచుంటి. శ్రీమీరునుఁ మీ ప్రయత్నముతో విచ్చేయఁ బ్రార్థితులరు. పైవిషయముఁ దామే గ్రహింపఁగలరు. (అనిచదివి) ఆహా! నేనూహించినట్లే యీతఁడును స్థిరపడియుండె. నితఁడు సామాన్యుఁడుఁ గాడు. పాండవులనేమి కృష్ణుని సయితము లెక్కఁ గొనఁడు. యీ క్రతు విధానమునం దేదో యొక భంగి

పోరాటమున కుపక్రమించితీరును. యుద్ధమే స్థిరపడినను, జంకు వాఁడు కాడు. తత్సమయమున నేనును సాయపడి కృష్ణసమేత ముగ కౌంతేయుల నంతమొందించెదగాక. ఔరా! పాండవులు. రాజసూయము. అబ్బా! పరశ్రేయో సహనశీలతయే ధర్మముగా గల భూభుజుల శ్రవణముల కీపల్కులు ముల్కులుఁ గావా! కానిమ్ము. చూచెదగాక.

(దుశ్శాసన, కర్ణ, శకుని ప్రవేశము)

దుర్యో:—యిటువచ్చి కూరుచుండుఁడు!

(కూర్చుందురు.)

శకు:—సుయోధనా! మమ్మేటికి పిలిపించితివి?

దుర్యో:—మామా! ఏటికని యడుగుచుంటివా?

కర్ణు:—కౌంతేయ వృక్షచ్ఛేదన మార్గ మాలోచింపుటకా?

దుర్యో:—ఆలోచన మేమున్నది! "సైన్యసమేతుఁడనై రాజసూయాధ్వరమున కేగుచుంటిఁగానఁ మీరునుఁ దగుప్రయత్నముతో వచ్చెదరుగాక" యని శిశుపాలుఁడు నాకీజాబుంపియున్నాడు (అని ఉత్తరముఁ జూపును.)

కర్ణు:—ఓహో! అటులనా? ఇయ్యదపచారమాచరింపరాదు. పాండవ, యాదవ, సంశమహాసముద్రములు ఘూర్ణిల్ల జేయుట కిదియే మంచిసమయము. నవఖండ మండలాధీశ్వరుఁడగు సుయోధన సార్వభౌముఁడు, నిర్వక్రపరాక్రమ స్ఫురిత దుర్ధరదోర్దర్పుఁడగు కురురాణ్మణి అభిమాన ధనుఁడగు రారాజు, లెమవంటి సామంతుల కెందరికో వందనీయుఁడై శాసకుఁడై యుండెననుట మరచి గర్వాతిశయమున నొఁడలుదెలియక విర్రవీగుటయా? అంతతో నూర

యుండక, రాజసూయముఁ దలపెట్టుటయా? చోరవృత్తిఁ బురంబు సొచ్చి మానాభిమాన విహీనులై, మాయోపాయమునఁ జరాసంధుఁ వధించుటయా? ఇట్టికుత్సితులు ఇట్టిదుర్మార్గులు, ఇట్టియాగర్భశత్రువులు, రాజసూయానంతరమున మరింత పెచ్చు పెరిగి మనల ద్వేషపాత్రులనుగఁ జూడకుందురురా? కత్తిఁగట్టకుందురా? కావున రోగపాత్రులతోఁ జనుముఁదగినదానిని గొడ్డలిబూను టగత్యముగు నసాధ్యకేల ముపేక్షఁ జేయువలయు. శరీరాంగములలో నేది రోగచికిత్సఁగొనని యెడల, తదనయమునను సంపూర్ణముగ బాగు సేయవలె. లేదా! ఖండింపవలయు. నంతేకాని సమూలముఁ జెడు వానిఁ జూచుచుందురా? అట్లే కురురాజ్య శరీరపాండవాంగము కేవల వచనౌషధముచే వలనుపడమి శస్త్రవైద్యమే యాచరింపవలయు నప్పుడుకాని స్వాస్థ్యముఁ గలుగదు.

దుర్యో:—మిత్రమా! నీ యూహామిక్కిలి శ్లాఘాపాత్రము.

శకు:—నాకింకొక యాలోచన కలుగుచున్నది.

దుర్యో, కర్ణు:—అదియేమి?

శకు:—పాండవాభివృద్ధిఁగని, సహింపలేక, "సుయోధనుఁడీ జన్నము భంగపరచె" నని లోకులనుకొనుట కవకాశ మేర్పడకుండ మన సేనలు శిశుపాలున కొసఁగి యవసరమైనప్పుడు యుద్ధ మొనరించుట కాజ్ఞఁజేసి, మనముసు సన్నగిల్లించుచు నేమియు నెఱుగని వారి పగిది నిమిత్తమాత్రులముగఁ గన్పట్టుట యుక్తము.

కర్ణు:—ఇదియు బాగుగ నున్నది.

దుర్యో:—మామా! దూరదృష్టిఁ గలవాఁడవు సుమా!

కర్ణు:—మహారాజునకు మేనమామ కాఁడా!

దుశ్శా:—మనమింక రాజసూయమునకుఁ బోవ సన్నాహ మొనరింతమా!

దుర్యో:—అభ్యంతర మేమి? రండు పోవుదము.

(అందరు నిష్క్రమింతురు)

(తెరపడును.)

పదునొకండవ రంగము.

(యాగశాల, పాండవులు, శ్రీకృష్ణుఁడు, భీష్మ, ద్రోణ, నారద, ధౌమ్య, కర్ణ, శకుని, దుశ్శాసన, దుర్యోధన, శిశుపాలుఁడును, మరి కొందరు రాజులు, మునులు, గూరుచుండి యుందురు.)

ధర్మ:—(భీష్మునితో) తాతా! దేవవ్రతా!

మ. కులవృద్ధుండవు నీవుఁ, బెద్దలకు, నీ ◆ ... , భక్తిన
స్నేలుఁగా నీవసుదేవనందనుఁడుఁ, మో ◆ దంబార వీక్షించుచో
గలిగెగా దే బంధుంబు యాగమునఁ ◆ ... నా
వలనైగానగు కార్యమేదో యిఁకన్ ◆ ... .

భీష్మ:—ధర్మరాజా! యీసభ నెందరో మహనీయులుండ, నన్నా యిందుకు సమర్థుఁడను! ఆయుత్తమ నడితిరివిధాన నాయోపినకొలంది వచించెద (సదస్యులతో) సభాసదులారా! నేను ... వసుదేవశ్రేష్ఠత్వమునం జేసి యీ ... సన్న గౌరవంగాను మీ యెల్లరి యంగీకారము ననుసరించవలయు ... కుడు. శ్రీకృష్ణా! పరాత్పరా! రక్షింపుము. యుధిష్ఠిరా! వినుము. యాగానంతరమున, సకల సద్గుణ సంపన్నుఁడును, సిరుప

మాన చరిత్రుఁడును, సమస్తలోక వందనీయుఁడును, నగు నొక మహానుభావుని బూజింపవలయుననియు, క్రతువంతతో సమాప్త మగుననియు, బెద్దలవలన నెఱింగితిఁ గాన సృష్టిస్థితిలయ కారణుఁడు, లీలామానుష విగ్రహుఁడు, సకలచరాచరవ్యాపకుఁడు, యాగకర్తయు, భోక్తయు, నగు నీపరాత్పరుఁ డనకు, నీభగవత్స్వరూపుఁడనకు, నీగోపాల దేవునకు, విధివిధానముగ నర్ఘ్యపాద్యము లొసగి, పూజింతును. నాకిదే యీరాని మహాభీష్టఫలాప్తము, సకలలోక కల్యాణము, నిహ పర సౌఖ్యముఁ జేకూరును. ఇదియే నాయభిప్రాయము.

ధర్మ:—మహాత్మా! శ్రీకేశవా! నీ యానతి మూర్ధమునఁ ధరించి,

ఉ. ఎవ్వని నామసంస్మరణ ♦ మే, భవబంధవిమోచనంబొ, తా
నెవ్వనిబొడ్డుదమ్మి నుది ♦ యించెఁ జతుర్ముఖుఁ డాప్తరక్షకుం
డెవ్వఁడ శేషలోకభరుఁ ♦ డెవ్వఁడు, సర్వసముండవంచు నే
నవ్వరమూర్తి కృష్ణునిఁ బ ♦ వాఙ్మయులీసభఁ బూజసల్పెదన్.

సహదేవా! అర్ఘ్యపాద్యములఁ గొనిరమ్ము.

సహ:—చిత్తము (నిష్క్రమించును.)

శిశు:—(క్రోధముతో) ఓహో! ఇది యేమంచి యనయము? పోరాటమున కుపక్రమించి కృష్ణుఁ డెన్నఁడు పరిభవించెనోగాక (ప్ర) ధర్మజా! ఏమి నీ యవిశాలత? తెగునుమనని న్యాయము పలికి చెప్పుటయు, యుక్తాయుక్త వివేచన ముడిగి, యీ గొల్లపూజకిఁ ద్వరించి నీవు సంతోషించెదవగుటయు, విశిష్ట జనానీక భరితంబగు నీ సభామధ్యమున స్థిరముగు యాదవుఁడు పూజఁగొనఁ దగునటయా?

ఉ. శిష్టజనాపమానమున ♦ జేకుఱు దుర్యశముం దలంప కీ
దుష్టుని బౌరుఁబోతుఁ బటి ♦ తొల్తె యదువంశజుఁ జోరునిన్ కుల

భ్రష్టులఁగొల్చుకంటెఁ నొక ♦ పంచముఁసేవయైనఁ జచ్చుటే మహా
త్కృష్టపథంబుఁగాక మది ♦ నెంచి త్యజింపు మభీష్టకార్యమున్.

(పాండవులు నల్వురును, భీష్మ, ద్రోణాదులును, కోపమునూచింతురు)

శిశు:—(భీష్మునితో) ఓయీ! నిన్నుగా కుమారా! తలయుఁ గద్ద మునుఁ దల్లబడినంతనె ధర్మవేత్తవైతివా? అఘగుటయేఁ దడవుగ "కృష్ణు నర్చింపుము, కృష్ణునర్చింపు" మని బోధించి, యస్మాదృశ మహీనాథుల కవమానముఁ గలిగింప నెంచితివా? నీవన్యాయమిప్పింప గలవా? ధర్మజుఁడీ గలుగునా? (కృష్ణునిజూపి) వీఁడు పంగ గ్రహింపఁ జాలునా! అవక్ర పరాక్రముఁడగు నీ శిశుపాలుఁడు, అరి మదమాతంగ పంచాసన సన్నిభుఁడగు శిశుపాలుఁడు, సకల ధర్మస్వరూపుఁడగు శిశుపాలుఁడు, వీక్షింపుచుండగనే యిందొక యకార్యమా? ఇంత నీచమా? ఇంత ఘోరమా? ఛీ! ఛీ! ఈ దుర్మార్గ పూజ కేనిష్టపడను. ఈ జారుని సేవించుటకే నంగీక రింపను.

భీము:—ఓరీ! మూర్ఖా! ద్రోహీ! ఏమంటివి? (అనిమహాకోపమున)

మ. విమలారాతి కులాటవీదహన దో ♦ ర్వీర్యప్రతాపాగ్ని సం
భ్రమ భీభత్సవశీకృతాఖిల ధరా ♦ పాలుండు, భీముండు! వి
కరిముకేలిగా నిమురూపుమాపి, సుర సం ♦ ఘంబెల్లఁ గీర్తింపఁ ని
య్యములుగా గృష్ణునిఁ బూజసల్పునసి నీ ♦ యూర్ధ్వప్రతీకాసమ్ముగమా!

(అని మీఁదికురుకఁబోవఁ ధర్మరాజు వారించును.)

భీష్మ:—భీమసేనా నీవేటికి తొందర పడియెదవు. శాంతింపుము. (శిశుపాలునిజూచి) వీనికి వినాశకాల మాసన్నమైనట్లు దోచుచున్నది. కావున్న భగవంతుని దూషించునా!

శిశు:—ఓరీ! భీష్మా! నాతురా! కాలమాసన్నమగుట! ఎవరికినమీా పించినదో యిప్పుడేచూచెదవుగాక క్షణమాగుము. (కృష్ణునితో) ఓరీ! యాదవా! ఈ మూర్ఖులు నిన్నగ్గించినను, దగుమనని యెట్లంగీకరించితివిరా?

చ. నిరతము గొల్లచేడియల ♦ నేస్తమునన్ జరియించునట్టి కా
పురుషుడవీవు! నీకులఁ మ ♦ ముంగనిహైనను, భీతిలేక, సి
గ్గరివయి యర్ఘ్యపాద్యముల ♦ నాదఁగడంగితివౌర! కండకా
వరమునఁ గ్రొంమమీా దెరుఁగ ♦ వా? శిశుపాలుఁడు నిన్నుసైచునా?

మొగఁటిమిఁగల వీరుఁడవేని సంగ్రామంబునఁ నన్ను జయించి, యటుపై నీసేచసేవఁ గైకొనుము. అంతవరకు నిన్ను విడువను. నిన్నే గాదు. సురాసుర లడ్డపడినను ఖండించి చెండాడుదు నని దలంపుము. ఓ సేనానాయకులారా. మిత్రులారా! రెండు యుద్ధ సన్నిద్ధులుఁగండు.

కృష్ణు:—ఓరీ! చైద్యా! శిశుపాల! ఎంతటివాఁ డంతవాడవైతివిరా?

చ. మఱచితివేము? నాఁడునను ♦ మాఱ్కొని, సంగరమందుఁగుక్కిలో
బసువిడిపోవ? తీవ్ర శర ♦ వర్షముఁ సైపగలేక? బుద్ధి లే
కరమువిడి, రుక్మునిఁ ము ♦ హాత్ముఁనిమారిన పాతకంబు, నీ
శిరమునుద్రుంపదే! చెనటి! ♦ చెల్లెను బస్తము నీకు భూమిపై.

సాత్వతి కోరిన నూరు వరంబులకు సరిపోక్కటియె శేషించి యున్నది. ఏతత్కారణమున శాంతించి చెప్పుచుంటి. ఏల మడశెదవు. నాయుపదేశ మాలకించి సుఖింపుము.

శిశు:—ఓరీ! పాండవా! స్వభావసులభ చాంచల్యముఁగల యంగన కొఱకు, బాలుఁబోతగు వెఱ్ఱిగొల్లనితోఁ బోరాడుట క్షత్రియోచి

తముఁ గామి. మగిడి పురంబున కేగితిని గాని, మగంటిమి చాలక టరా? మూర్ఖా! నేఁడు నాకు బత్తెముఁ దీరెనా! వరశతంబున కొకటియే తక్కువయ్యెనా? పూర్ణమగు నెడల నన్ను వధియింపఁ గల మగతనముఁ గలుఁగునా; అటులైనఁ నో పోకిలి! ఓచెనటి! ఓమూఢాంధా! ఇదుగో హతమగుచున్నావు కాచికొమ్ము.

(అనుబంధం 15—i)

(కృష్ణుఁడు చక్రమును, శిశుపాలుఁడు విల్లునమ్ములును ధరింతురు.)

కృష్ణు:—

ఉ. నేవసుదేవనందనుఁడ ♦ నేని! మహత్తర ధర్మమార్గ సం
భావుఁడనైతినేని, జన ♦ వంద్యునిఁ భీష్మునిఁ దిట్టినట్టి దు
ర్భావునిఁ జైద్యుమూర్ఖము ధ ♦ రంబఁడవైచి, జగత్త్రిలోక సౌ
ఖ్యావహమున్ ఘటించి, యశ ♦ మందెదఁడిగాతి! సుదర్శనంబిటన్.

(చక్రిముఁ విఁడచును. శిశుపాలుని తల తెగిపడును.)

ధర్మ:—(విచారము సూచించును) (భీమాదు లానందింతురు. కర్ణాదులు లేచిపోవుదురు)

భీష్మ:—పాండవాగ్రజా! ధర్మముజయించె, నధర్మ మణఁగంటె ఏల విచారించెదవు? పరను సంతోషమున నీమహనీయునర్చింపుము. (అని కృష్ణుని జూపును.)

ధర్మ:—తాతా! మహాత్మా! అట్లే గావింతును.

(కృష్ణుని పాదములుఁ గడిగి పూలహారము మెడఁవేయుట నటింపుచు)

(అనుబంధం 15—ii)

(హారము మెడనుంచును తెరపడును.)

పండ్రెండవరంగము.



(మయసభాభవనము—ప్రవేశం దుర్యోధనుఁడు.)

దుర్యో:—(సభనంతయు బరిశీలించుచు) నాశ్చర్యము. ససహిష్టము నటించుచు (దలపంకించి)

అనుబంధము 16.

ఔరా! నాదాయలగు పాండుపుత్రులు, గర్భవిరోధులగు కౌంతేయులు, నాకన్నులయెదుట నిట్టి వైభవమునఁ దులదూగుటకే నెట్లు సహింపగలను! ధర్మమభివృద్ధిఁ గాంచుననియు, నధర్మము కులక్షయము నొనర్చుననియుఁ జెప్పుదురు గాని, జరాసంధ శిశుపాలుర నన్యాయముగ వధించిన యీ పాపులకే జయమగుచున్నదే! ఆహా! యేమి యీ మయసభా రామణీయకము! ఏమి యీ శిల్పికల్పనా చాతుర్యము! ఏమి యీ నిర్మాణనైపుణ్యము! చిత్రచిత్రితానంద సంధాయక గవాక్షములు, మనోహరంబు శిలావినిర్మితకుడ్య ప్రదేశములు, సముచిత సర్వపరాజిత గారుత్మత సోపానములు, స్ఫాటిక శిలారచిత సురుచిర నివాస మందిరములు, నిర్మలజలపూరిత సరోవరములు, సరోవరాంతర్గతవికసిత శతపత్రంబులు, నానావిధకుసుమఫలభరిత నవీనోద్యానవనములుఁ గలిగి "కేవలానుభవైకవేద్యమా" యనునట్లు యీ ప్రదేశమంతయుఁ మెచ్చఁదగియున్నది. ఇంక నాలోపలిభాగ మెంతగనుండునో పోయి చూచెదఁగాక! (అని వెళ్ళి ద్వారమను భ్రాంతిచే నట్టముసకు వల బ్రద్దలుకొట్టుకొనును. తెరలో ద్రౌపది, పరిచారికలు నవ్వుదురు. (దుర్యోధనుఁడు విని సక్రోధుఁడై) ఎవరీ తన్నుఁగాంచి పరిహసించువారు? (తెరలోఁజూచి) ఓహో! ద్రౌపది

పరిచారికా సహితయై యచ్చటనుండి యిప్పటి ద్వారపు తావునను నన్నుఁజూచి నవ్వియుండఁబోలు. ఔరా! ఏమి వీరి గర్వము. ఏమి దీని మదోన్మత్తత. ఏమి దీని నిర్లక్ష్యభావము రాజరాజను వెరపులేక పరపురుషుఁడను శంకలేక, నిర్భీతిగ నిరాఘాటముగ దాసీజనసహితయై, నన్నుఁగాంచి నవ్వుటయా? ఏమి దీనిభావము? ఆజ్ఞామాత్రపరిపాలిత నవఖండమండలాధీశ్వరుఁడు దూరీకృతవైరి వారనోద్దర్ప్రతాపుఁడు, నిఖిలరాజన్య కిరీటామూల్య మణివిరాజిత పాదపంకేజుఁడు, ఆభిజాత్య గౌరవాలవాలుఁడు నగు నీ సుయోధనచక్రవర్తి నీచకౌంతేయాంగనచేఁ బరిహసింపఁబడుటయా? దుర్భరము. దుస్సహము. (పాండవుల నెదుట జూచుచుండి నట్లు నటించుచు) ఓరోరి పాండవకురంగములార! అతిక్రాంత మర్యాదులార! రాజసూయ యాగ్గో నెగ్గించిన గర్వమున గ్రిందు మీఁదెఱుఁగక సంచరింపకుఁడు! మయ సభా ప్రాప్తికి విర్ర వీగకుఁడు. శత్రుజన మారణకర్మ నిర్వక్రకంకణుఁడగు నీసుయోధనుఁడు దుర్నిరీక్ష్య మహోగ్ర హర్యక్ష సదృక్షుఁడగు నీ సార్వభౌముఁడు. మీమీ గర్వమెల్లఁ ఖర్వమొనరించి, సమస్తైశ్వర్యముఁ హరించి, కట్టు పుట్టముంతో సహా డసిఁ గుల్లపాలుఁ జేసి, ఈ మీ మయసభ బందిశా లగాఁ బరిణమింపఁ జేయకుందునా? సమస్తరాజ సముత్తమున, గురు హిత పురోహితామాత్య సుబుధుల యెట్టయెదుట నీపురుష చిహ్నం బగు మీసముపైఁ జేయునైచి గోలుగోలున నేడ్చు సుమూత్రానందముగ గనుఁగొనకుందునా? ఓసీ! పంచభర్తృకా! పాంచాలి! త్రుళ్లిపడ కుము. నీ నాథులవంటి యనాథల కెందఱకో శాసనుఁడను, వందనీయుఁడు నగు చక్రవర్తిఁ గాంచి నవ్వెదవుఁగా! నిన్ను నిండు పేరోలగమునఁ జుట్టుపట్టి యీడ్పించి, నీమగలేవురుఁజూచి సిగ్గునఁ దలలువంప, నీగుట్టు పుట్ట మూడదీయింపకున్న నన్నీ పేరునఁ బిలువకుము. (స్వ) నేనింత

హస్తినాపురంబున కర్ణ, దుశ్శాసన, శకునులతో నాలోచించి మయ సభంబోలు సభ నొకదాని నిర్మింపం జేసి, నూతన గృహప్రవేశమిషచే వీరినటకు రావించి విదురాదు లెఱుంగకుండ వంచించి నా యీ పరాభవముం దీర్చుకొందుంగాక.

(అని నిష్క్రమించును.)

(హస్తినాపుర వీధి—ప్రవేశం విదురుఁడు.)

(అనుబంధము 17.)

కర్ణా! పాండవులార! ఓ ధర్మరాజా! ఎంత యమాయకుఁడవు నాయనా? యీ పరశ్రీ యసహన శీలుఁడగు యీ దుర్మార్గుని యీ సు[illegible]సి, రాజసూయయాగమున కేల యాహ్వానించితివి! బంధు ప్రేమచేఁ బిలిచితివో, యీ కుత్సితుఁడు పాండవ వైభవావలోకనా సహిష్ణుఁడై [illegible], మయసభ కెనయగు సభ తానును నిర్మింపించి నూతన సభాప్రవేశమిషను మిమ్ముఁ దోడ్కొని రమ్మనుచు, నన్నేలఁ బంప వలయును! సిగ్గువిడిచి నన్ను ధృతరాష్ట్ర మహారాజేల యనుమతింపవలయు అయ్యో! నామనస్సేదియో శంకించుచున్నది. దుష్ట చతుష్టయము, సన్మార్గులగు పాండవులకేదో [illegible] గల్పించుచున్నది. యే మాయోపాయమున మిమ్ము వంచింపుటకు పన్నుగడ పన్నిరో తెలియదు. కర్ణా! మొన్న మొన్నటివఱకు నెన్నరాని శ్రమలంబడి, యిప్పుడిప్పుడే భగవదనుగ్రహమువలన నించుక సౌఖ్యము బొందుచుంటిరి. మరల నీ దుర్మార్గ మెట్టిదో మోసము కానున్నది, యేమి సేయుదును. ఎంతయని వచింతు. మహాత్ములకు నీతిఁ [illegible] [illegible] సన్మార్గవర్తన కేని సాధ్యముగాదు కద! సత్యవ్రతదాన తత్పరతచే సకల సౌభాగ్యములుఁ గోలుపోయినను, దిరిగి యెన్నటికేని వెండియు మహదైశ్వర్య మనుభవింప నగు

గాని, మాయాతులచే ననుక్షణముఁ హింసింపఁబడువారు కోలు కొనుటెట్లు! ఓయుధిష్ఠిరా! విధిలేక మీకొరకై వచ్చుచుంటిని.

పదమూడవ రంగము.

(పాండవులు, విదురుఁడు కూర్చునియుందురు.)

ధర్మ:—అయ్యా! విదురుఁడా!

చ. జనకుఁడు లేని పిల్లలను సాకిన ♦ వాఁడవు నీవ నీరుణం
బునుఁ, బదివేలజన్మములఁబొంది ♦ యుఁ దీర్పగలేము ధర్మవ
ర్తనుఁడవు వాసుదేవు పద ♦ తామరసంబులఁ గొల్చువాడవో
యనఘ! వచింపవేఁడెద ♦ ద్వదాగమనంబది నేమి హేతువో.

విదు:—నాయనా! ధర్మనందనా! హేతువేమున్నది. మయసభ వంటిదింకొకటి నిర్మించిరి. తన్నూతన గృహప్రవేశమునకు మిమ్మెల్లరఁదోడ్తెమ్మని నన్నంపిరి.

భీము:—దీనిచేఁ దుర్యోధనునకు మాపైఁగల యసూయ సంపూర్ణముగ వెల్లడియగుచున్నది. కాని వేయిజన్మములెత్తినను ధార్తరాష్ట్రులు పాండవుల కెనయగుటకల్ల.

అర్జు:—అయ్యా! ఈసభానిర్మాణమున మా పెదతండ్రి యాలోచన కూడఁ గలదా? కేవల సుయోధనాభిప్రాయమేనా?

విదు:—వైరివాఁడా! కుమారునకు జనకుఁడుస్తుఁజెప్పునా!

నకు:—ఇది యేదన్నఁగడయోయని యనుమానముఁ గలుగుచున్నది.

సహ:—అగుగాక, నను భవింపక తప్పునా!

ధర్మ:—తమ్ములారా! ఏల యీ లీల బలికెదరు! అనుమానాస్పద కార్యమునకు గురువులంగీకరింతురా? యీ మహానుభావుఁడీ ష్టపడునా? మనల బిలచుకొని పోఁగాఁగలుగునా?

భీము:—అన్నా! ధర్మరాజా! ఎంతశాంతిమూర్తివయ్యా! నీయా సాత్వికమే లేకున్న జతుర్దశ భువనంబుల మన కెదురుఁగలదా? వారొనర్పనెంచిన కృత్రిమము వెల్లడిఁ గానిత్తురా? నిమిత్తమాత్రి ముగ గృహప్రవేశమని యంపి యుందురు. కాని, హృదయస్థిత కల్మషాభిప్రాయము మీయునఃసున కెట్లు తెలియును.

అర్జు:—ఏదియెట్లైనను, నానిశ్చయమొండు గలదు.

చ. జనకుఁడు పాండుభూవిభుఁడు ♦ స్వర్గముఁజేరినదాది నెంతయో
వనటఁగృశించి కష్టముల పాలయి ♦ నప్పుడుఁగాని దేని బా
సిన నపకీర్తియాఁచు నిరశింపక ♦ యుంటిమొ యట్టి ధర్మజా
జ్ఞనుఁ దలఁదాల్చిపోవుటె ఘనం ♦ బగు నెంతటి కష్టమైననుణ్.

విదు:—దానిచేత నేగద ధర్మజుఁడు “ షడ్భుజు” డని కీర్తిఁవడశినది.

ధర్మ:—(విదురునితో) ఆర్యా! లగ్ననిశ్చయ మెప్పుడు?

విదు:—రేపటి యుదయమున నేయని నిర్ణయించిరి.

ధర్మ:—సోదరులారా! ప్రయాణసన్నాహ మొనరించు టుచితము. పోవుదము పదుండు (విదురునితో) అయ్యా! దయ సేయుము.

(అందరు లేచి సిద్ధపడుదురు. తెరపడును.)



పదునాల్గవ రంగము.

——:o:——

(కృత్రిమ సభా భవనము)

(కర్ణ, శకుని, దుశ్శాసనులు గూరుచుందురు.)

కర్ణు:—(శకునితో) మిత్రమా! గాంధారపతి! ఏది నీయాలోచనము?

శకు:—ఏమున్నది! పాండవులరుదెంచిరి గదా. ఇక వారల సంపూర్ణకముగ వంచించుటకుఁ దెరవాలోచింపుమని సుయోధనుఁడు నన్నుం గోరుటచే, నొక పన్నాగము రూపించినాఁడ.

కర్ణ, దుశ్శా:—ఏమాల్గము!

శకు:—ధర్మజుఁడు ద్యూతప్రియుఁడు. ద్యూతము క్షత్రియోచితము బూర్వాచారము, శాస్త్రసమ్మతము గాన సుయోధనుఁడు ద్యూతమును నెపమున యుధిష్ఠిరు నాహ్వానించి ముందాతనికి జయము గల్గించి పిమ్మట సకలైశ్వర్యము హరించి నిరుపేదలను జేయవచ్చు. ద్యూతమునం దోటుఁబడిన కొలఁది యావేశ మెచ్చగు నందువలన దను ధనంబుల సతము నొడ్డుట కంగీకరించును. యోడిపోవును. ద్యూతదాసులగు కౌంతేయులు భార్యాసహితముగ దాసానుదాస సేవకులగుదురు. పాండవపట్టమహిషి యనఁబడుచున్న ద్రౌపది భానుమతీపరిచారిక కాఁగలదు. ఇత్యాది వ్యక్తుల కేమిక లేకుండ జరుపవలయు.

కర్ణు:—ఈ యోచన మిక్కిలి యానందప్రదముగ నున్నది. ఏమన!

శా. ధైర్యస్థైర్య పరాక్రమక్రమ ♦ భుజస్తంభప్రతాపాంకులై
శ్వర్యప్రాభవదీపితాముల కురు ♦ త్వన్మిత్రభర్త కౌంతేయులన్

శౌర్యోద్రగతఁ గెల్వఁలేకనని ♦ నస్మార్యక్రియామోసపుం
జర్యస్వంచనఁ జేసెనన్న నుడి ♦ నీచత్వంబుఁ గల్గింపదే.

క్షాత్రతేజమునఁ ననిర్వచనీయ యశోధనము సార్జించుటుచితములేకున్న వీరస్వర్గమలంకరించుట సమంజసము అట్టియెడ నిందెద్దియుగాక, దొంగతనమున నైతనప్రవర్తనమున పౌరుషహీనముగ, మాయామరోదరమున బాంధవుల నోడించుట పాడియా? దైవహితమా! శాస్త్రసమ్మతమా? వీరపురుషోచితమా? లోకనిందకంటె మానవునకు శత్రుస్థాన మొండుఁగలదా! కావున నిర్భయముగ, నిస్సంశయముగ ఘోరసంగ్రామాపతిరణంబున, శాత్రవ శిరచ్ఛేదన మొనరించి, తదైశ్వర్యసర్వస్వముఁ గైకొనుట పురుషలక్షణము.

కర్ణ:—నీవు చెప్పినది నిశ్చయమేయైనను, గోట ద్రుంపఁగలదానికి గొడ్డలిఁ బూననేల! యుద్ధ మొనరించుటవలన నెన్నికష్టము లొదవునో యోజింపుము. పోనిమ్మని తలపడినను, జయాపజయంబులు దైవాధీనము. బంధువులగు నోడలు బంధువులగుఁ గాన, నిరాయాసముగ నిర్జింపఁగల యీ మార్గమే మిక్కిలి యుపయుక్తము. దూరమాలోచింపుము.

దుశ్శా:—రాధేయా! శత్రుల వంచించుట కనేక మార్గములుఁగద; అందుఁ జూద మొక్కటి కాక మానదు. దీన వారోటువడినను సుహృద్ద్యూతముఁ గాన, మాయది మాకొసంగుఁడని తిరిగి కోరక మానరు. మన పందుల కంగీకరింపమి వారే రణమున కాహ్వానింతురు. అటుఁగాక, వారోడకుండిన, మనమే సమర సన్నాహ మొనరింతుము. ఎట్లైనను భండనము తప్పనిదియే. కాన నియ్యది కూడ వీక్షింతము.

కర్ణ:—ఎంత చెన్ని వచించినను, నాదృష్టి రణభూమియందే లగ్నమై యున్నది. మీ యిష్టమెట్లో కానిండు నేను మాత్రము పాముఖుడనై, నిమిత్తమాత్రముగ జూచుచుండెదను.

(ప్రవేశం-వికర్ణుడు, దుర్యోధనుడు, పాండవులు.)

(కర్ణ, శకుని సుశ్యాసనులు లేచి [illegible].)

దుర్యో:—(ధర్మరాజుతో) అన్నా! ధర్మనందనా! [illegible] మీరదు గూర్చుండి ప్రసంగింతము.

ధర్మ:—[illegible] [[illegible]]

శకు:—[illegible]

గాలము గడుపు[illegible] సుయోజనము

దుర్యో:—నా యుభ్యంతరి [illegible]. ధర్మ[illegible]

నించి [illegible] [illegible].

ధర్మ:—[illegible]! [illegible]! [illegible]

[illegible]

[illegible]

గాని, యుపాధాన [illegible]

[illegible]

[illegible] లేదు.

శకు:—(ధర్మరాజుతో) ధర్మజ! నీవు [illegible] గాక నీ యున్నవి కాక, [illegible]

[illegible] యుచితమైనది [illegible].

ధర్మ:—గాంధారి [illegible]! [illegible] నిరాయాసముగ సస్యను

[illegible] గెలిగించెను. మరియు [illegible]

ము, పానము, వేట, మొదలగు నివి వ్యసనములు. వ్యసనవాగురులం దగిలినవా [illegible] సేవ్య [illegible] నము, గష్టములఁ బొంది తిరవలము. [illegible] పాపము పాపమే యనర్థదాయకము. పెద్దలంగీకరి[illegible] [illegible], [illegible] కాన గర్హ్యంబగునది మన [illegible] ?

[illegible]:—([illegible]) అన్నా! [illegible] నీ నిర్ణయమున [illegible]! [illegible] జూదమాడునపుడుఁ గను [illegible] కలదు. అందుచే, [illegible] విద్యాపరిచ [illegible], [illegible] మేమమాయు సుహృద్వ్యాతమున [illegible] కాఁగలదు.

[illegible] వ్యసనము. ధర్మరాజా జూడబడక [illegible]

ధర్మ:—[illegible]! [illegible] నుండసలయునా ?

[illegible]:—[illegible]!

[illegible]:—[illegible] బిగిపింపుడు.

[illegible]:—[illegible]? [illegible] కేర్పఱచు [illegible].

[illegible]:—[illegible].

దుర్యో:—[illegible]!

[illegible]:—([illegible]) [illegible] పలుకు ?

దుర్యో:—[illegible]

శకు:—[illegible]. [నిన్నెచ్చరించుచున్న.]

దుర్యో:—ధర్మనందనా! ఇప్పటికైన నీ కయిష్టమై మా బలాత్కారమున నాడవలసివచ్చెనే యని తలంతువేని మాన్పించెద. నీయంగీకారము వ్యక్తీకరింపుము.

ధర్మ:—సుయోధనా! దేనికిఁగాని తొలుఁదొల్తనే యంగీకరింపకుండవలెఁ గాని పలికి బొంకుట ధర్మమా! నే నిష్టపడితిఁగద.

సేవ:—(ఫలకతో వచ్చి యమర్చును.)

(శకుని ధర్మరాజులు, ఫలక కిరువైపుల గూర్చుందురు)

శకు:—నా మేనల్లుని సకల రాజ్యమును బణముగా నొడ్డితి. ధర్మజా! ముందుగ నీవే యాడుము.

ధర్మ:—(పాచికలు వేయును)

శకు:—నీవే గెలిచితివి. కౌరవధనాగారముల నొడ్డితి పాచికలు వేయుము.

ధర్మ:—(పాచికలు వేయును.)

శకు:—ఇదియు నీవే గెలిచితివి. మఱల నీ నవీన సభాభవన మొడ్డితి నాడుము.

ధర్మ:—(పాచికలు వేయును.)

శకు:—ధర్మజా! గెలుపు మాది. పాచికలిటుఁ దెమ్ము. పందెము వేయుము.

ధర్మ:—(పాచికలొసగి) నా సకల రాజ్యము నొడ్డితి.

శకు:—(పాచికలు వైచి) మేమే గెలిచితిమి. తిరిగి పందెమిడుము.

ధర్మ:—ధన, కనక, వస్తువాహనముల వైచితి.

శకు:—(పాచికలు వైచి) ఇదియు మేమే గెలిచితిమి.

ధర్మ:—మా యేవుర కవచ కిరీటాయుధములనిడితి.

శకు:—(పాచికలు వైచి) గెలుపు మాది పందెము వేయుము.

ధర్మ:—[విచారమును సూచించి, పౌరుషమున] ఆగతానాగతవేదియు, గోశాస్త్రపారంగతుఁడును, శౌర్యసాహసుఁడును, మురిపెంపు సోదరుఁడును, నగు, సహదేవుఁడు నాయాజ్ఞచేఁ బందెముగా నియమింపబడెను.

శకు:—[పాచికలు వైచి] గెలుపు మాది.

ధర్మ:—దుర్మదోగ్రకుటిలాంతరంగాదుర్భుజంగ నకులుఁడగు నకులుండు పందెముగుఁ గాక.

శకు:—[పాచికలు వైచి] మేమే జయించితిమి !

ధర్మ:—[ఆవేశమున] మగధ, మాళవ, కాశ్మీర, పాంచాల, బర్బరాద్యనేక రాజన్యుల జయించి, నాచే రాజసూయాధ్వర మొనరింపించిన పార్థుఁడు పందెముగుఁగాక !

[శకుని పాచికలు వేయుచుండఁగను, దుర్యోధనాదులుఁ జూచుచుందురు]

శకు:—దుర్యోధనసామ్రాజ్యమునకే జయము !

దుర్యో:—[శకునితో] బాగు బాగు సహబాస్.

ధర్మ:—[తనలో] కటకటా ! ఎంతయవివేకనయితిని ? సర్వమెరిగియు, మూఢుఁడనగుచుంటినే !

శకు:—పాండవాగ్రజా ! ఏమాలోచించుచుంటివి ? పందెము వైచెదవా ? సర్వమోడిన పిదపఁగూడ గొండొకఁడు తిరిగి గెల్చుట యాచారమే కదా. ధర్మశాస్త్రమునకే విచారించెదవా ? గెలుత నీవు గెలిచినప్పుడు నిను యాచ్ఞఁ జేసి యవమానించెనా ?

ధర్మ:—నీ చతురోక్తులఁ జాలింపుము నేనేమి వెనుదీయువాఁడఁ గాను. ఏపరాక్రమసంపన్నుఁడు, ఘన, కిమ్మీర, హిడింబాద్యనేక

రాక్షసులఁ వధించెనో! యేబాహుబలుడు, జరాసంధుఁ జించి చండాడెనో! రాజసూయమున కెవ్వడుపేరిచెనో! అట్టి, యమశని సంకాశుడగు నా సోదరుఁడు భీమసేనుఁడు పందెమగుగాక.

[దుర్యోధనాదులుఁ జూచుచుందురు.]

శకు:—[పాచికలువైచి] మేమేగెలుపొందితిమి!

దుర్యో } సెబాస్ [అని ధర్మరాజు మొగమును సహేలగా జూ
దుశ్శా } తురు.
కర్ణ }

ధర్మ:—ఎవ్వఁడీ ద్యూతమునకియ్యకొని, సకల సంపదులు, గోలుపోవుటయేగాక నిరుపమానవిక్రమకళా పరిపూర్ణులును, వినయవిధేయులును, నగు సోదరులసైత మోటువడినకావలుఁడెయ్యానో యట్టి యీయమాత్మజుఁడేపందెముగా నియమింపబడియె.

శకు:—[పాచికలువైచి] యమనందనా! నీవేయోడితివి!

దుర్యో:—ఇంకేమైన నొడ్డుటకుఁగలదా?

కర్ణు:—లేకేమి?

శకు:—ధర్మజా! మీయేవురకు సాధారణయగు, ద్రౌపది నొడ్డకయే, సన్ను నీవుఁోడిపోయితివే! కానిమ్ము. పాంచాలి నిప్పటికేని పందెము వైచిచూడుము! గెలుతువేమో.

[పాండవులు గోపముఁ సూచింతురు]

ధర్మ:—[స్వ] కట్టా. యెట్టి బెట్టిదుఁడనైతిని! ఎంతమతిమాలినవాడనైతిని? కానిమ్మింతకు వచ్చిన దానిని గురించి విచారమేల కానున్నది కాకమానునా?

[ప్ర] పాండవపట్ట మహిషివణంబగుగాక.

[దుర్యోధనాదులు, పాండవులు చూచుచుందురు]

శకు:—[పాచిక వైచి] రాజరాజబిడౌజా! సుయోధనా! నీ యాదేశము సమగ్రముగా నెరవేర్చితి. [పాండవులఁ జూపుచు] ఇదిగో నీ సేవకులు. ఇదిగో గెల్చుసామగ్రి. ఇంక ద్యూతదాసి—కాదు. భానుమతి పరిచారికను బిలిపింపుము.

దుర్యో:—[సంతోషముతో] సేవకా! నీవుపోయి ద్రౌపదిని దీసికొని రమ్ము!

సేవ:—చిత్తము—[నిష్క్రమించును.]

(పాండవులు క్రోధసంతాపముల గనఁబరతురు.)

దుర్యో:—(శకునితో) మామా! నీయాదరణ మెంతయుశ్లాఘ్యము. త్రికరణశుద్ధిగ నీకుఁ గృతజ్ఞుఁడనే కౌంతేయులు తామె పరాక్రమవంతులమనియు రాజసూయ మాచరించితిమనియు మయసభాభవన ప్రాప్తులమనియు కృష్ణసహాయుల మనియు, విఱ్ఱవీగుచుండిరో, యేపాండవేయుల కన్నులకే సార్వభౌముఁ డలంతిగ గాన్పించెనో, అట్టి యీనాదాయుల సేవకులఁగా నొనర్చితివి. పంచభర్తృకదాసీజన పరివృతయై, మయసభాభవనో పరిభాగమునుండిపరపురుష శంకావిరహితయై రాజరాజను భయమేనిలేక నిర్భీతిగనటించెనో, అట్టి పాంచాలిని నా పరిచారికా పరిచారికఁగావించితివి. నీకృపావిశేషమునఁ బృథివీతలంబెల్ల నొక్క మొగిఁజేజేలా సర్వనాయుజ్ఞ నిరంకుశముగ సాగఁగలదు. మామా! అలసితివి కూర్చుండుము.

సేవ:—(ప్రవేశించి) జయము, జయము మహారాజా!

దుర్యో:—ఏదిరా? పాంచాలి!

సేవ:—దేవా ! ఆయమ యేకవస్త్రయట ! మఱియు, భార్యను "జూదమునందోటువడిన మహానుభావుఁడు, నన్నోడి తన్నోడెనా ? తన్నోడి నన్నోడెనా ?" యని ప్రశ్నించె. నేనేమియు బలుకక దేవరకు విన్నవింపవచ్చితిని.

దుర్యో:—(దుశ్శాసనునితో) సోదరా ! నీవేగి యిచ్చటికివచ్చి సదస్యుల నడుగుదువుగాక రమ్మని తీసికొనిరమ్ము.

దుశ్శా:—చిత్తము. [నిష్క్రమింతురు.]

భీము:—(స్వ) హా ! ఈ ధర్మనందనుమూలమున మాకెన్ని సంతాపములుకలుగుచున్నవి ? సకల జగన్నుత మాయ సభాభవన మోహము వడినందులకు దుఃఖింపనైతిని. సమస్తవస్తు సంపూర్ణభాండాగారములు పోయినందుకుఁ జింతింపనైతి. శత్రుకులోన్మూలనగదాద్యాయుధములఁ విడచుట కంగీకరించితిఁ గాని పరమపవిత్ర, సుశీల, పాతివ్రత్యాధికయగు పాంచాలినిఁ గోలుపోయినందుకు సగము చుంటి. కష్టా ! సుట్టయెదుట దన భార్య నొకనీచుఁడు పరాభవించుటఁగని సహించుటకంటె నొకక్షత్రియునకు జచ్చుటయే మేలుఁ గాకుండునా ! యింకనే సహింపజాల ! నింకటి దుర్భరవిచారమునకు ధర్మజుఁడే కారణుఁడగుట యాతని నే దండింప వలయు నీతఁడే హస్తమున నక్షదాయకములగు పాచికలం బట్టెనో యేకరమున్న సకల సంపదలుఁ గోల్పోయెనో, యేపాణిని మాపెద్దవారికి సంపూర్ణస్వాతంత్ర్యముగల ద్రౌపదినిఁ బణంబుగా నియమించెనో, యాబాహువు ఖండించెద నాహస్తముగాల్చెద. నాపాపిష్ఠిరూపుమాపెద. (అని ధర్మరాజుపై కుఱుకఁబోవ నర్జునుఁడు పట్టుకొని)

అర్జు:—అన్నా ! భీమసేనా ! ఇది యేటికోపము ? అగ్రజుని మఱచి

తివా ? ధర్మేతర వృత్తి పాండవులకుఁ జెల్లునా ? ధర్మనందనుఁడు భార్యతోఁగూడ మనలనోడుటఁయేగాదు. కానలపాలుఁజేసినను, అగ్గినురుకుమన్నను, శిరంబులఁ గోసి యిచ్చెదనన్నను సహింప వలయునేగాని, యాగ్రహింప నగునా ? శాంతింపుము. శాంతింపుము. (అని కూరుచుండఁబెట్టును.)

[తెరలో విదురుడు] ఓ సదస్యులారా ! ధర్మమార్గాటులారా! సకల పాపనిచయాలవాలమగు దురోదరము నాపివేయుఁడాపివేయుఁడు.

శకు:—సుయోధనా ! పాండవ పక్షపాతియగు విదురుఁడు గాఁబోలు వచ్చుచున్నవాఁడు.

దుర్యో:—మామా ! వచ్చిన వచ్చుఁగాక. గణించువారెవరు ?

విదు:—[ప్రవేశించి సభనంతయుఁ జూచి] (తనలో) ఆహా ! సర్వముఁ బూర్తియైనట్లున్నది ఇంకేమి లాభము. ఓ భగవంతుఁడా ! ఎట్టి దుష్కృత్యము జరిగెను ! పాండవులు నీ కొనర్చిన యపకార మేమి ! నిరత ధర్మతత్పరులగు వీరికే యిట్టి దుష్ప్రాప్తి కలిగెనే యిక సుఖించు మానవుఁడెవఁడు ? ధర్మరాజంతటివాఁడు పాచి కలఁబట్టి యోటువడిన నేమనవలయు! కట్టా పుట్టినప్పటినుండియు దురంత కష్టములనే యనుభవింపఁ జేయుచున్న వీరి పురాకృత మేమిః అయ్యో! నేనే స్వయముగఁబోయి పిలుచుకొనివచ్చితినే ! ఇంతఘోరము జరుగునని యెఱుంగనే, యీ సత్యసంధుల మోము లెట్లుగాంతు, నీమాంత్రీకూసర మణిపూసల నెట్లుతిలకింతు ? నీధర్మ జాజ్ఞా బంధీకృతావక్ర పరాక్రమ రాజ సింహులతో నెట్లు భాషింతు.

[భీష్మ, ద్రోణులువచ్చి నూర్చుందురు] అనుబంధము. 19

కానిమ్మాసుయోధనునితో నించుక చెప్పిచూచెదను. [ప్ర] ఓ ధార్తరాష్ట్రాగ్రజా! సుయోధనా! ఇంత దురాగత కార్యము తగునా? సకలధర్మ స్వరూపులగు నీ పాండవుల దుష్టద్యూతమునఁ బ్రవేశపెట్టి కపట మార్గమున సర్వ సంపదలు హరించి మరియుట పాఁడియా! నాఁచే బిలిపించితివి. జ్ఞప్తియున్నదా!

దూరమాలోచింపుము! ధర్మవిరుద్ధము తగదు! వంశ వృద్ధి గాఁజాలదు! యశోహాని, మహాపాతకము. సకల లోకదూష్యము. నామాట వినుము. చిన్నతనమునుండి నిన్నెత్తి పెంచిన వాఁడను. నీ శ్రేయోభివృద్ధి, గోరినవాఁడను, పాక్షికవిహీనుఁడను, ఇయ్యది నీకుఁదగదు. భగవంతుఁడు మెచ్చఁడు. సమస్తప్రజల మన్ననలందఁదగిన నీయట్టి రారాజు, లవాచ్యంబులగు నీచకార్యాచరణములం జరించుట చనదు. సుయోధనుఁడు దుర్యోధనుఁడయ్యెనని యీవఱకే లోకమునఁ బ్రతీతి కలదు. ధర్మభాహ్యుల నెల్లరు దూరీకరింతురు. చిరమునుండి పెచ్చు పెరిగిన స్వకుల గౌరవమును దలంపుము. కౌరవ నాధుఁడనుపమానయశో విరాజితుఁడని పలువురు శ్లాఘింపవిని యానందించుము. పాపకూపమునం బడకుము. యథార్థతి నిప్పాండవుల నంపుము. సకల జగద్వంద్యులగు నీపాండవులు, వైరిజనదుర్నిరీక్ష్యప్రతాప బంధుర దోస్తంభులగు నీ పాండవులు, ధర్మజాజ్ఞచే మంత్రరుద్ధభుజగంబుల భాతి; కదలకుండిరని నమ్ముము. ఒకొక్కరేకడఁగి దశదిగ్విజయ ధ్వజమును స్థాపింపఁ సమర్థులయ్యుఁ సత్యవతదీక్షచే శాంతించి యుండిరని తెలియుము. పాండవవిస్ఫులింగముల నీ మాయాజలంబుల నార్పనెంచితివి కాని ధర్మజభీమార్జున కవలహృదయ సంతాప మహా

సముద్రాంతరోద్భూత బాడబాగ్నిజ్వాల లార్పుటకు మార్గమెద్దియు లేదు. నిఖిలలోకాధారుఁడగు శ్రీ కృష్ణపరమాత్మ ధర్మపక్షపాతి. భగవంతుని కరుణకుఁ బాత్రులగువారల కేలోపమునుఁ గలుగదు. చేయు సహకట్టువారలుఁ నిగ్రహింపఁ జాలరు. యాదుకుల పారావార శశాంకుమన్ననల కునికిపట్టగు ధర్మజ వృక్షచ్ఛేదనమునకుఁ గడంగకుము. దైవభక్తుల మానసమీరివలన లేశమేని బరితపించునో, యాఖేద ము వైరిమారణ బీజముగా పరిణమించునని రూఢిగా నెఱుంగుము. కపటవిజయమున గర్వించి సంచరింపకుము. శాశ్వతాశాశ్వతముల గమనించి సంఖింపుము. కాలవశమున క్షీణదశఁగాంచినను, న్యాయ పథగాములెన్నిటికేని శుక్లపక్ష నిశాకరమండలము పగిది సంపూర్ణ దశఁగాంచక మానరు. నాకైఁ గోపింతువను భయము లేదు. యథార్థముఁ బలుకుటే మానవధర్మము. చెడకుము. చెడకుము. చెడకుము.

దుర్యో:—విదురా ఏమినీవాక్పారుష్యము? ఏమినీనిర్భయము? మాయదియు ధర్మమా? అకార్యమా! యీ కౌంతేయుల సత్యనిష్ఠ నేనెఱుంగనా! జరాసంధవధన్యాయమా? శిశుపాల సంహారము ధర్మమా! యీ కుత్సితుల సంరక్షింప శ్రీకృష్ణుఁడుఁ గలఁడా? సిరింతరనారీ లోలుఁడగు నాతఁడా భగవంతుఁడు! మూఢా! నామేలుఁగాంచి యోర్వలేనిచో మూరముగఁ బొమ్ము! శ్రుతిస్మృతి పురాణేతిహాస విద్యాధురీణుండగు రాజరాజునకా నీవు నీతిఁ గరపవచ్చుట! నా కృత్యమునందిసుమంతేని కపటములేదు! దోసములేదు! మాయ కాదు. ఈ ధర్మజుఁ డొప్పుకొనియే యిందు బ్రవేశించెఁగాని, దుర్మంత్ర ప్రయోగమునఁ గాని, మందు మందుల నుపయోగించి కాని, యెవ్వగును మోసమొనర్పలేదే! రాజధర్మము, క్షత్రియోచితము, సనాతనాచారము, నింద్యముఁ గాదు. నా ధర్మమే

ధర్మము. నాశాసనమే శాసనము, నాజయమే జయము, నా బల మే బలము, నా పౌరుషమే పౌరుషము! ఆజన్మద్వేషుల వంచించు టయే భూభుజులకుఁ మహాత్కృష్టమగునీతి! వీరలచే దాస్యము జేయించుకొనుటయె కాదు, భార్యా సహితముగ నేమి చేసినను దోసము లేదు. నన్నెవ్వరు నేమియుఁ జేయఁజాలరు. ఇంక నోరు మూసికొని పడియుండుము.

విదు:—ఆహా! నీకెంతలోఁ గన్నులు తలకెక్కినవి! యీమాత్రి మునకే మిట్టిపడుచుంటివా? యదార్థ మెఱిఁగించిన నన్నుఁ దృణీకరించితివిగా! కానిమ్ము. పాండవుల వంచింప రచించిన దుర్మార్గమునఁ గొలది కాలములో నీవు బడెడి పాట్లకు మితియుండునా? చూచెదఁగాక.

దుర్యో:—ఛీ! మూర్ఖా! ప్రేలకుము.

ద్రౌప:—[తెరలో] ఓ దుశ్శాసనా! మహామహులుఁ గలఁ కౌరవ సభకు నన్నీడ్వకుము. పరభార్యను. పతివ్రతను. చెరఁగు మాసిన దానను. క్షత్రియధర్మవిరుద్ధము.

కర్ణ:—[దుర్యోధనునితో] మిత్రమా! మన దుస్ససేనుఁడు, పాంచాలి గొప్పఁ బట్టుకొని యెట్లీడ్చుకొని వచ్చుచున్నాఁడో చూడుము.

దుర్యో:—దుశ్శాసనుఁడు చండశాసనుఁడు గాఁడా!

[ప్రవేశము:-ద్రౌపది వెనుక జుట్టుపట్టుకొని దుశ్శాసనుఁడు.]

కర్ణా! ప్రాణనాథులారా! యజ్ఞవేది సంభవయగు మీ యిల్లాలు ఆభిజాత్య గౌరవాలవాలయగు మీ యర్థాంగి యొక దురాత్మునిచే, నొక నీచునిచే, కేశాకర్షణమొనర్పఁబడి విలపించుటఁ గను చుండియు మిన్నకుంటిరే! యీ దుర్మార్గము తగదని దుశ్శాసను మంద

లించి నన్నుఁ దప్పించువారీసభ నొక్కరును లేరైరిగా! ఓ కురు వృద్ధులారా! భీష్మాదియోధవరులారా! కుంభసంభవాది గురువులారా! కన్నులార నీ యకార్యము నీక్షించియు, నూరకుంటిరే! ఏమి నాదోసము! ఏమి నాదుష్కర్మము! ఏమి నాదురదృష్టము! ధర్మోద్ధరణ దీక్షాపరతంత్రులగు తామే యుపేక్షించిన నింకేమన వలయు, ధర్మనందనుఁడు విధిప్రాతికూల్యతచే నోటుపడుఁగాకఁ నన్నోడి తన్నోఁడెనో! తన్నోఁడి నన్నోఁడెనో! యెయ్యది ధర్మమో! యీ నా సంశయమైనఁ దీర్చువారు లేరా! [కొంచెమూగి అందఱిని జూచి] ఆహా! ఎవ్వరును మారాడకుండిరే! అయ్యయ్యో యెంత యన్యాయము. కలికాలమప్పుడే ప్రవేశించెనా! నా మొరాలకించువారు లేరా! సకళంక యగు నీచకులాంగన నేని సభాంగమునకు రప్పించి పరిభవించిన, నయ్యది మహాపాతకమని పెద్దలు వచింతురే! పాండవాంగననా హింసించుట. మీ కెల్లరకు సమ్మతమా! లేక రాజుల లని భయమున నిట్లుంటిరా! తా మట్టివారుఁగారే! వెరపనునది కలనైన నెఱుఁగరే! రాజాగ్రహము జీవనభంగ కారణమగునని జంకువారుఁగారే! ప్రాణములనైనఁ బందెమిడి ధర్మరక్షణకై పోరాపోరిగఁ బోరాఁడు మీవంటి నీతికుశలుల కిది పాడియా? ఇప్పటికేని నన్నుద్ధరింపరాదా! నా ప్రశ్నములకైనఁ బ్రత్యుత్తర మొసఁగరాదా?

భీష్మ:—అమ్మా! పాండవపట్టమహిషి! పతిసేనాపరతంత్రవు. నీవెఱుఁగనిది కాదా! మమ్మేల యడిగెదవు సకల ధర్మస్వరూపుఁడగు ధర్మజునే యడుగుము. ఇక్కార్యము రవంతయేని మా కెఱుకబడకయేఁగావింపఁబడెను. పిమ్మట కర్ణాకర్ణికగ విని, యియ్యెడ కేతెంచి దుర్భర సంతాపమున మునింగియున్న ధర్మజాదులఁ గని, యితి

కర్తవ్యతా మూఢులమై, యింకేఘోరము జరుగునో యని యుండే యుంటిమి. తల్లీ! అయోనిసంభవవగు నిన్నినిండు సభా మధ్యమున విలపింపఁజేసిన పాపుఁడు కొలఁది దినములలో దీనిఫల మనుభవింపకుండునా? దుఃఖింపకుము.

దుర్యో:—ఎవఁడురా యక్కడ?

సేవ:—(ప్రవేశించి) మహారాజా! ఏమి సెలవు?

దుర్యో:—ద్యూతదాసులగు పాండవులకు సేవకోచిత వేషంబులు వేయింపుము.

సేవ:—చిత్తము. (అని పాండవుల వంకఁజూచును; పాండవులు లేచి లోపలికిఁబోదురు)

విదు:—ఓ దుర్యోధనా! నీకిది నీతికాదు! మహాత్ములగు భీష్మద్రోణు లేల శాంతివహించిరో, యోజింపుము. నిరుపమానధర్మోపేతుడగు నజాతశత్రుని మఱింత నొప్పింపకుము! భీమార్జునుల కోపజ్వాల రగుల్పకుము! ధర్మనందను కనుఁగొనలనుండి యొక్క నీటిబిందువు క్రిందఁబడెనేని, ధరాతలమంతయు భస్మీభూతమగునని తలంపుము. పతివ్రతాతిలకమగు ద్రౌపదిశాపాగ్ని కింధనమవుఁగాకుము తనను బాధింపఁదగిన పరికరములఁ దానే జాగ్రత్తపెట్టుకొను మూఢ మానవుడెందైనఁగలఁడా! ఏల యహంకరించెదవు? యేల భంగపడెదవు. యేల వంశనాశనకారణుఁడనయ్యెదవు! సాధ్వీపరాభవము కులక్షయ మొనరింపకమానదు! సాధుహింస జన్మజన్మములకు గట్టికుడుపక పోదు! పరస్త్రీవ్యామోహనశీలురై, యెందఱు దోగతుల పాలయిరో స్మృతికిఁ దెచ్చుకొనుము. ఇప్పటికేని నీ దుండగము మానుము! మానుము! మానుము!

[సేవక వేష పాండవులు వచ్చి కూరుచుందురు.]

విదు:—[స్వ] నేఁ బోయి వృద్ధరాజును దీసికొనివచ్చెద.

(నిష్క్రమించును.)

దుర్యో:—[అహంకారముతో] సోదరా! పాంచాలి వస్త్రముఁగూడ దీయింపుము!

దుశ్శా:—ఓసీ! ద్రౌపదీ! నీయంబర మూడఁదీసెదవా? నన్నూడఁ దీయుమందువా?

ద్రౌప:—హా! కృష్ణా! దీనబంధూ! నీవే సృష్టిస్థితిసంహార కారణుండవై, వేదస్వరూపుఁడవై యాపదోద్ధారకుఁడ వనుటయే నిక్కమనుమ్యోనేని నన్ను రక్షింపుము. ఓ జగద్రక్షకా! ఓపురాణపురుషా! ఓకులమువంశ చంద్రా! శ్రీకృష్ణా! దుష్టద్యూతమున నోటువడి ధర్మబద్ధులై, దుర్భర సంతాపమునఁ బొక్కుచున్న నా ప్రాణేశ్వరుల నీక్షింపుము. ఓ శిష్టజనపరిపాలకా! కొనగోటఁ గోవర్ధన మెత్తి, గోపకులఁ గాపాడిన యార్తరక్షణపరిత్రాణ పారీణుఁడవు. నిఖిలజంతు హృదయారవింద సదనసంస్థిత లీలామానుషవిగ్రహుఁడవు, ఓ కరివరదా! రమారమణ! ఈ నీతోఁబుట్టువు, నీభక్తురాలు యాదీన! యీ పాంచాలి నిన్నేనమ్మి భజించుట నీవెఱుఁగవా! ఓ దయాసముద్రా! ఓ శ్రీకృష్ణా! పాహిమాం! పాహిమాం! పాహిమాం!

దుశ్శా:—ఓసీ! సుయోధనదాసీ! యింకనుఁ జీరవిప్పవేమి?

భీము:—[రౌద్రముతో] ఓరీ! దురాత్మా! దుశ్శాసనా! కండక్రొవ్వుకొలంది నటింపకుము. చెడుకూతలుఁ గూయకుము. మీయైశ్వర్యములు శాశ్వతమని యెంచకుము. ఏనాటికైన నీభీమహార్య

క్షమము ధార్తరాష్ట్రమృగ సమూహముపై నతిలాఘవముగఁ దుమికి కంఠనాళములఁ దెగఁగొరుకునని నమ్ముము. ఏకాలమునకైనఁ నీ భీమమహోరగము, కురుకుల ప్రాణానిలముల భక్షించునని యెఱుంగుము. ఎప్పటికైనఁ నీభీమాశరభము, దుర్యోధనాది మదోన్మత్త మహిషరక్త ప్రవాహమున నోలలాడునని యూహింపుము. తరతమభావ శూన్యుఁడవై, మాతృద్రోహివై, పాండవపట్టమహిషీ కేశాకర్షణ మొనరించిన నిన్ను ఘోరసంగ్రామావసరణంబున నీయగ్రజు నెదుట, నీకర్ణాదులయెదుట, నీయనుజులయెదుట, కురువృద్ధుల యెదుట, నేనేమొనర్తునో తెలిపెద వినుము.

మ. "ప్రళయాభీలకృతాంతుఁడన్" యనుచు, మీవారెల్లరున్ జేరఁ భీ
తిలిఁ గాదవ్వులఁ బారఁ, సైన్యములు నందేనిల్చి చిత్తమ్ములన్
గలఁగన్ ఘోరగదాప్రహారమున సంగ్రామంబులన్ నీయుర
స్థలమున్ బ్రస్ఫలుకొట్టి, శోణితమునాస్వాదింతుగ్రాకృతిన్.

అటు సేయనైతి నేని విధవాధముల పగిది పితృదేవతాగతులకుఁ దప్పినవాఁడనయ్యెద.

దుర్యో:—అనేక విధముల మీభార్యవిధవయైనది చాలదా! [దుశ్శాసనునితో] తమ్ముఁడా! అసమర్థ దుర్జనత్వమునఁ బ్రేలెడి వీని పల్కులు మన కేమి లెక్క, నీపని నీవు నిర్వర్తింపుము.

దుశ్శా:—ఓసీ! కులటా! నామాట లెక్కసేయకుంటివే! ఇదిగో నే నేయూడఁదీయుచున్నాఁడ. నీయబ్బ యెవడడ్డమువచ్చునో చూచెద. [అని చీరలాగబోవును.]

వికర్ణ:—[అడ్డమువచ్చి] ఆగుము! ఆకార్యము తగదు. మనవిజయము న్యాయమైనదిఁగాదు. పతివ్రతల నిండుపేరోలగమునకు రప్పించుట

యేఁగాక, వలువలొలిపింప నుద్యమించుట కడుంగడు శోచనీ యుము. ఇయ్యది కురుకుల సంక్షోభకారణముఁ గాకమానదు. నిర్జనస్థలవిన్నిద్రిత ఘోర శార్దూలమును మేలుకొలుపు మూర్ఖుఁడుం డునా ? ఏకవస్త్ర, సాధ్వి, పాండవ పట్టమహిషి ! అభిజాత్యగౌర వాలవాల సామాన్యకాదు. స్వకుల గౌరవ వినాశనకరంబగు నిట్టి పాతక కార్యాచరణము సుక్షత్రియులకుఁ దగదు.

కర్ణ:—వికర్ణా ! సార్వభౌముఁడు నీపాటి ధర్మపద్ధతు లెఱుంగఁడా ! ధర్మమగుఁ గాక, యధర్మమగుఁగాక, నిర్ణయించుటకు నీవెవరు ? ద్యూతమక్రిమమా ? విజయమధర్మమా ! పాంచాలిని, పంచభర్తృ కనుఁ సభకురిప్పించుట యన్యాయమా ? క్షాత్రధర్మము కాదా, "రాజానుమతేధర్మ" మనుట మరచి ప్రభుదూషణ నొనరించు టమాత్రిము నీమదికి సన్మార్గముగాఁ దోఁచెనా !

విక:—ఓయీ ! రాధేయా ! అంగరాజ్యాధికారమున నిన్నొక మాన వునిఁగాఁ జేసిన రారాజునకు నీలాటి దుర్బోధనలచే విశ్వాసముగఁ బ్రదుచుట కంటె ప్రాణపరిత్యాగ ముత్తమము ఇదియుంగాక అధ ర్మాచరణుఁడగు వాఁడన్నయైన దమ్ముఁడైనఁ బ్రభువైనఁ గురు వైనఁ దుదకు దండ్రియైనఁ దిరస్కరించి దూషించుటయేకాదు. విసర్జింపవలసినదే ! ఛీ మీరెల్లరు దురాత్ములు, మీమోములఁ జూచుటకంటె కలుషమే లేదు. దీనికిఁ దగు ఫలము శీఘ్రకాల ములో ననుభవింపఁ గలరు. [నిష్క్రమించును.]

దుర్యో:—మిత్రుఁడా ! రాధేయా ! పిన్నవాఁడగు వికర్ణుని పల్కులు లెక్కసేయకుము. [దుశ్శాసనునితో] సోదరా ! ఆలస్యమేటికి.

దుశ్శా:—ఓసీ ! కులటా ! విప్పవేమి ? (అనిమీఁదికిఁ బోవును.)

ద్రౌపది:—[తొలఁగి] ఓరీ ! దుర్మదాంధా ! రాజసూయావభృథస్నాన పవిత్రకేశాకర్షణ మొనరించుటే కాక బహిరంగమగు సభామధ్యమునఁ బతివ్రతనగు నన్నుఁ దాకి వసనవిహీనఁ జేయనుద్యమించెడిఁ మిమ్మెల్లరఁ నామమాత్రావశిష్టులఁ గావింపఁజాలినను, ధర్మమునకై శాంతివహించిన జగదేకశౌర్యవంతులగు నాప్రాణేశ్వరులు మిమ్మెన్నటికైనఁ గృతాంతావాసమున కంపకుందురా ! నాహృదయసంతాపాగ్నికీల నీచధార్తరాష్ట్రారణ్య విదాహమొనర్పకుండునా ! నాభర్తలయాజ్ఞలేమి నూరకుంటిఁగాని, లేకున్న మిమ్మెల్లర నస్మదీయశాపానలజ్వాలచే భస్మమొనరింపకుండెడిదాననా ! ఓరీ ! పశువా ! ఏల నాశమొందఁ దలంచెదవు ! ఏల నాపైఁట చెఱఁగుఁ బట్టవచ్చెదవు, ఏల నన్యాయముగ లోకనిందఁ బొందెదవు ! ఏటికీయహంకారము ? ఏకారణమునఁ గురువృద్ధులు నిన్ను వారింపకుండిరో యూహింపుము చెడకుము తొలఁగి చనుము.

కర్ణు:—[ద్రౌపదితో] తరుణీ ! పాంచాలి! ఏవురుపతులకొక్క భార్యవై, యుమ్మడిగొడ్డుచందమున నేల బాధనొందెదవు ? పరాక్రమహీనులఁ గట్టుకొనినందుననే యిట్టిపాటు కలిగినది. యెన్నియార్భాటము లొనరించినను బోనునఁజిక్కు జంతువేమి సేయఁగలదు ! అసమర్థురాలవై, యనాథవైన నీవెంతకొట్టుకొన్నను, దుశ్శాసనుఁ డూరకొనఁడు. కావున, నీపరాభవము, నీసంతాపము, నీబహుభర్తృకపిశాచము నడుపఁజాలుసమర్థుని, సకలైశ్వర్య సంపన్నునొక్కనిఁ జేపట్టి సుఖింపుము.

దుర్యో:—[తొడజరచుకొనుచుఁ గూర్చుండరమ్మని ద్రౌపదికి సైగ జేయును. పాండవులందఱుఁ గోపముఁ జూపెదరు.

ధర్మ:—[తమ్ములను చేతితో నాపుట నటించును]

భీము:—[క్రోధముతో] ఓరీ! పాపిష్ఠా! కౌరవచండాలా!

మ. పడతిన్, సాధ్విని గూరుచుండుమని యాస్ఫాలించుచున్నట్టి, నీ
తొడ, మద్ఘోరగదా ప్రహారమునఁదుత్రింతున్, జీల్చెదన్, జెండెదన్
బొడతున్, దూళిగ నొనర్తు, రాల్తు, విదళింతున్, గాల్తుఁ, గామానలం
బడగింతున్, సమరోద్వీభీముఁడన నెవ్వాఁడంచు నూహించితో.

ధర్మ:—భీమసేనా! ధర్మజుడింకను జీవించియుండెనుమా!

భీము:—[కూరుచుండును]

దుర్యో
కర్ణు
శకు } [నిరసించినట్లు నటింతురు]

దుశ్శా:—ఓసీ! పాపి! నిన్నింక నుపేక్షింపను [అని పైఁట చెరఁగుబట్టి చీర నూడఁదీయుట ప్రారంభించును]

ద్రౌప:—హా! కృష్ణా! మాంపాహి! మాంరక్ష!

అనుబంధము 21.

[కృష్ణుఁడు ప్రసన్నుఁడై యక్షయవస్త్రదానమొసరించుచుండుటఁ జూపఁబడును. దుర్యోధనాదులు సిగ్గున లేచిపోదురు. భీష్మాదులు కృష్ణు నుతింతురు.

[తెరపడును.]

[ఇచ్చట ప్రేక్షకజనవిరామము]

ద్వితీయాంకము సంపూర్ణము.



శ్రీ

సంపూర్ణ భారతము.



తృతీయాంకము.

1-వ రంగము.



[అరణ్యము. ప్రవేశము ధౌమ్యుఁడు.]

అనుబంధము 22.

కటకటా ! కాలవైపరీత్యమున కేమనవలయును. తొలుతటి జూదమున ధర్మనందనుండోడిన దంతయు ద్రౌపదీదేవి పాతివ్రత్య ప్రభావమునకు వెరచిన వృద్ధరాజు మరల నొసంగినను మాయావి యగు శకుని, దుర్యోధనుని వెండియుఁ బురికొల్పి యొరులెఱుంగకుండ నోటువడినవారు పదిరెండు వత్సరము లరణ్యవాసమును, నొకయే డజ్ఞాతవాసము జరుగునట్లు పణనిర్ణయమేర్పరచి తిరిగి ధర్మరాజు నొప్పించి సర్వము హరించి కట్టుగుడ్డలతో నిక్కానకంపిరి. అయ్యయ్యో ! హంసతూలికాతల్పముల కెడమైరిగద. మరకత మణిహర్మ్యనిర్మితమందిరములకు దూరమైరి. రాజసూయాధ్వరసమయసామంతభూపాల సమర్పితామూల్య పారితోషికములతోఁగూడ జగదేక సంస్తుత్యమై యలరు మయసభాభవనముఁ గోలుపోయిరి. తుదకాటవిక వృత్తి

కలవాటులేక ఘనముగ వచ్చిన బంధుమిత్రుల సన్మానించుటకే నిక
చాలకుండెడిదిక. దైవవిధి కేమి సేయనగు.

[తెరవాలె.]

ద్రౌప:—హా! ప్రాణేశ్వరులారా! ఎందుంటిరి. నన్నీదుష్టసైంధవుని
బారినుండి తప్పింపుడు.

ధౌమ్యు:—(చూచి) ఆశ్చర్య [illegible] సైంధవుడు జెరుపసమ
[illegible] ఛీ! ఛీ! దైవమా! నీకాపురుషు మూడినదిలే.
నేనేగి పాండవులకు [illegible] గోలగించెద.

(నిష్క్రమించును.)

(ప్రవేశము [illegible] సైంధవుడు [illegible] ద్రౌపదియు)

సైంధ:— (ఆనంద [illegible])

సైంధ:—[illegible]! [illegible]! [illegible] గుణా?
[illegible] ప్రాణము [illegible]. నే [illegible]. [illegible] జెల్లెవగు
[illegible]

[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]!
[illegible] ♦ [illegible] నా
[illegible] ♦ [illegible] నమ్ముమిదా.
ఏల వలవల [illegible]! [illegible]. (చూచి [illegible])

ద్రౌప:—హా! ప్రాణేశ్వరా! ధర్మనందనా! ఈవార్త నీవైన
వినలేదా?

సైంధ:—ఛీ! గయ్యాళి! నోరు మూయుము!

భీము:—ఓరీ ! పాపాత్మా ! దుశ్శాసనా ! ఇదే వచ్చితిని అని ప్రవేశిం
చును.) (దుశ్శాసనుని మెడబట్టి నేలమీదను ద్రోయును.)

ధర్మ:—భీమసేనా. వినుము. వినుము. [అని వెంటనే భీముని బట్టు
కొని దుర్యోధనుని విడిపించును]

ధౌమ్యు:—[ప్రవేశించి] ఓహో ! ఎంత [illegible] !

అర్జున, నకుల, సహదేవ:— ఓరీ ? దురాత్మా ! దుర్యోధనా ! [అని ప్రవేశించి ధర్మరాజు
న గాంచి [illegible].

ధర్మ:—ఓ బాబా ! [illegible] !

ఉ. [illegible] ♦ [illegible] ! [illegible] యె
వ్వారు [illegible] ♦ పాడి [illegible] నే
[illegible] పాపమహానని [illegible] ♦ [illegible]
[illegible] ? ♦ [illegible] ?

భీము:—[illegible] ! [illegible] ! [illegible] శాంతి మూర్తి
[illegible] ! [illegible] ! [illegible] నేర్పువిధముల బోధించు
చున్నా !

సీ. [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible] ము
[illegible] ♦ [illegible]
మహా[illegible] ♦ వ్యాసమహాముని [illegible]
ల్పించిన నిన్ను వ ♦ చించుకొఱకు

గీ. పాపి పెద్దపు [illegible]ధవ ♦ పసువు వింటిఁ
జెరఁ గోసుమ[illegible]ంచుఁ [illegible]ట్టిమూ ♦ మృగాలగార
వాఘవుల సిప్పటికి నేసి ♦ నా[illegible]మెయిసర్పఁ
గాఁ బెలంపఫు ! యిది యేమి ♦ కర్మమన్న.

ఈ గుస్సద్రో[illegible]హాన్తోక్కన్నైనఁ జూపనిమ్ము !

ధర్మ:— [illegible]నా ! ధర్మసాత్త్విక గుణం[illegible]కారణముగాని, రజస్తమాదులు కావు. నివర్తింపదగినది [illegible]వ్యము. దుర్మార్గులయెడఁ శాంతము సహించుట [illegible] సహజధర్మము. భగవంతుండు లేడా ? అదియునుం గాక.

చ॥ [illegible] ♦ [illegible]బాణముం గేయుల పాడిగాను వి
[illegible] మునిఁ మెచ్చ [illegible] ♦ సంగ్రామిన పాసియుద్ధతు పాండుపు
త్రుఁ [illegible] ♦ తాఁ [illegible] వాక్యముల్
[illegible], గా[illegible] ♦ [illegible] రిపుమారొసెన్.

[illegible] యా [illegible]ంది కిట్టి
నాగు [illegible] మూర్తిపు [illegible] సము.

[illegible]:—([illegible]) [illegible] ! [illegible] ?

[illegible]:—నాథా ! [illegible] ! మీ [illegible] యోగ్యత వ్యతిరే
కము [illegible] ? ఈ నీచ [illegible] చాచి [illegible] క్రొత్తపడక
పెండ్లకొడుకును గావించి [illegible]

భీము:—మంచిది (అని క [illegible]) ఓరీ ! మూ[illegible] ! దుష్టుల మాంగ
ల్య [illegible]ములు, ధర్మనందను కృపారసంబునను నిప్పటికి
[illegible]లికితివి. ఇటురమ్ము. [అని చెయి[illegible]లాగి కూర్చుండఁబెట్టును.
అర్జున, నకుల సహదేవులు పట్టుకొందంగ భీముడు తలగొరిగి శిఖ

ఉంచుట సహించి] [నిలువఁబెట్టి] నిన్నువ్వారేని "ఎవ్వఁడవురా" యని యడిగిన "పాండవదాసుఁడ" నని వచింపుము. పొమ్ము. [అని తన్నును].

సైంధ:—(తలవంచి క్రోధమునఁ బోవుచుండును)

భీము:—ఓరీ! పాండవదాసా! ఇటురమ్ము (అని పిలుచును)

సైంధ:—(వెను[illegible]చున్నను)

భీము:—ఏరీ! పాండవదాసుఁడనని ముమ్మా[illegible]ము.

సైంధ:—పాండవదాసుఁడ, పాండవదాసుఁడ, పా[illegible]దాసుఁడ.

ధర్మ:—పొమ్ము ఇఁక నెన్నఁడిట్టి [illegible]

సైంధ:—(స్వ) ఈ పరాభవమునకు, ప్రతిక్రియ [illegible]కున్న, నే[illegible] భూపతినేనా! కానిమ్ము. [నిష్క్ర[illegible]ను]

(తెర[illegible])

[illegible] — [illegible] సమాప్తము.

([illegible])

([illegible] 24)

పరి:—[illegible] నా[illegible] [illegible] నిను [illegible]! మా[illegible]మాఁటికి నన్నే హింసింపవలెనా! [illegible] ? నీ [illegible] కాదు, నా [illegible] ? నీ [illegible]మ్ము [illegible]నా ? నిన్ను [illegible]ముని కోరితినా ? యిట్టిపనులు [illegible]కున్న పొమ్ము [illegible] నా[illegible] నీకేటికి ? నీ [illegible]కంటె నా బ్రతుకు చెడిపోయినదా ? సింహబలునకు [illegible] చెలికాఁడనగదా యని [illegible]! విధవా ! నీకీ తొం[illegible] పోయిన నేమి [illegible] [illegible]!

విటు:—ఓసీ! గయ్యాళీ! మూయుమింక నీనోరు.

పర:— ఛీ! కుంకా! నీయాజ్ఞయేమిరా! నేను మొదలు నాగుమ్మ ముద్రొక్కకుము. కూటికి గుడ్డకు లేక విరాటరాజునొద్ద కొలువుండ వచ్చినవారి భార్యను కీచకునకుఁ దార్చవలెనని యాలోచించుచున్న నిన్ను ఆసైరంధ్రి భర్తలగుఁ నేవురలో నొకరైన నీదుర్వృత్తి గనిపెట్టకుందురా! వారిచేత నీవు జావకుందువా?

విటు:—నిన్నుఁ దెగనరక! నీకావిషయ మెందుకే!

పర:—నీకా పనియెందుకురా?

విటు:—నీ కొఱకే.

పర:—నా కొఱకేమి?

విటు:—ఎల్లుని యాసైరంధ్రిని గీచకుమందిరమున కేగునట్లొనర్చితి నేని వేయినవరాల బహుమతి రాఁగలదు. దానిపై నీ యిల్లంతా బంగారము ఒళ్ళంతా బంగారమే నీవేదికోరిన నదే.

పర:—ఆలాగా! ఓహోహో హో (అని విటునిఁ గౌఁగిలించుకొనును.)

విటు:—(మీఁద చెయ్యివైచి) సరేకాని నీవాసందులో నెందుకుంటివి!

పర:—నీవు ప్రయత్నించుచున్న యీపనిలో నేమోహానికైన సంభవించునేమో యని భయపడి నిమిత్తమాత్రముగ వారిద్దరను బుట్టలోఁ బెట్టి నీకు సాయపడ నంపుటకై నృత్తశాలాశృంగారమున మాటలాడుచుంటిని. నీవది చూచి యనుమానపడితివి.

విటు:—నిజమేనా?

పర:—నిన్నుఁ జంపుకొనినట్లు.

విటు:—ఎంత పొరబడితిని. ఏదియొకముద్దు!

పర:—(ముద్దొసఁగుచున్నట్లు విటుఁడు కొనుచున్నట్లుండ తెరపడును.)

3 వ రంగము.

(ప్రవేశము—సైరంధ్రిచేత నొక కలశము బట్టుకొని)

సైరం:— (అనుబంధము 25)

కట్టా నాజీవితేశ్వరుల దుస్థితులఁ గాంచి దురపిల్లుచు, మఱలఁ నెన్నటికేని సౌఖ్యము నొందుదుందురా యని, ధైర్యము వహించి సైరంధ్రీవ్రతమునఁ గాలముఁ బుచ్చుచుండ నీసుధేష్ణ నేడేకారణముననో తన తమ్ముఁడగు కీచకునింటికేగి యీపాత్రనిండ సురఁగొనితెమ్మని యంపెగా! అహా! పరాధీన జీవనమంత నీచపుపనినైనఁ జేయించునుకద. వారి[illegible] జీవనభంగి మెగాక, మానా[illegible] ని[illegible] [illegible] నిశ్చయము. ఇఁక విచారించి లాభమేమి? ఇదెల్ల తప్పను. ఈ కీచకుఁడు పరమదురాత్ముఁడని వింటిని. కానిమ్ము భీము నితోఁ జెప్పవచ్చితిఁగద! మీఁదదైవమున్నవాఁడు (అని కీచకు నింటికిఁబోవుచు సమీపించుచుండ లోపలనుండి కీచకుఁడు ప్రవేశించును.)

కీచ:— ఏమే! వచ్చితివా!

సైరం:— రాజా! [illegible] పూర్తిముగు [illegible] బాధ నొందుచు మీ [illegible] ఈ పాత్రనిండ [illegible] తెమ్మనెఁగాన, దయచేసి వేగ [illegible].

కీచ:— కోమలీ! [illegible] నిరీక్షించుచున్నాను [illegible] [illegible] సుదసనుచుంటివి! ధర్మమా? [illegible] (అని పడకటిల్లు జూపును.)

చ. [illegible] కుసుమ[illegible] ♦ [illegible] పించి మానసం
బున [illegible] ♦ [illegible] మందమోహనా చే
[illegible] ♦ [illegible] నిలిచి నీ
[illegible] ♦ [illegible].

ద్రౌప:—(స్వ)! హా! శ్రీకృష్ణా! నాఁడు కౌరవసభలో రక్షించిన భంగి నేఁడునుఁ దయఁజూడుము!

కీచ:— యువతీ! ఏలపలుకవు? మౌనమంగీకారసూచనమా? అటులైన నికఁ దడయకుము. ఈ నీదాసుని నిస్తుల సంతోషవారాసిని నోలలాడింపుము. [అనిచేబట్టఁబోవును.]

ద్రౌప:—[తొలఁగి] అన్నా! ఇంత పాపమువ్వారికేనిఁ దగునా? సుధేష్ణాదేవి పరిచారికనగు పరస్త్రీని నన్నిట్లనఁ జెల్లునా?

[అనుబంధము 26]

కీచ:— సైరంధ్రీ! వేయిచెప్పను, నీతో సౌఖ్యముననుభవించి, నాజన్మమును సార్థకపరచుకొనవలయు కాదా! నీపైఁగల యపారమోహసాగరమునఁ గ్రుంకి మునిఁగిపోవలయు నంతేకాని పాపమని గీపమని వెనుదీయువాఁడఁగాను ఇఁకనాలసింపకుము.

ద్రౌప:— సోదరా! మానవజన్మము దొరకుట దుర్లభము. అందు బ్రాహ్మణక్షత్రియకులమునఁ బుట్టి, ఐశ్వర్యసంపన్నుఁడవైన నీవంటివారు, పూర్వజన్మసంచితపుణ్యమున కొనసాగించుచు, సద్గోష్ఠులయందే ప్రవర్తింపవలయును. ఇంతియేకాని, సకలానర్థదాయకమగు, నీచకార్యాచరణమునకుఁ గడంగుట తగునా? నీవెఱుఁగని ధర్మముఁగలదా! నన్నేల బాధింపఁజూచెదవు! మహాగ్రహమే మానవుని సకల విధముల నాశమొనరించునని, ధర్మశాస్త్రములు ఘోషించుటలేదా! పరసతుల నపేక్షించి యెందఱు అధోగతులఁ బొందిరో తలంపుము. బలవంతులగు నాపతులేవురు కలరు. కాలవశమున పదవీతొలఁగినను, నీతికిమాత్రము లోపముండదు. దురాలోచనమానుము సుఖింపుము.

కీచ:—లతాంగీ ! నీ పతులు బలవంతులని నన్ను భయపెట్టుచుంటివా ! సమయము వచ్చిన భగవంతునకేని వెరవను. నిన్ను విడువను.

ద్రౌప:—అన్నా యని బిలిచినను, విముఖతఁ జెందకుంటివే ? ఏల యింత యవివేకము ?

ఉ॥ అందని కొమ్మపండ్లకును ♦ లగ్గులుసాచగఁ బాడియౌనె ? నీ
చందము గాంచువారలు ♦ ప్రశంసయొనర్తురె ధర్మమంచు

కీచ:— నేనందినఁగోసికొందు నిఁక ♦ వా ! చను దెమ్ము

(అని ద్రౌపతి హస్తమున చేఁజాచును.)

ద్రౌప- అందకొమ్మని

కుందగు మ్రుస్వ్యకాంతయను ♦ కొమ్మగఁబ్రింపుము తత్ఫలంబులన్.

భీము:—[గూఢముగా, స్వగతముగా] ఓరి మదాంధా ! యిదే చచ్చితివి (అనుచు ప్రవేశించి కీచకుని మెడబట్టి క్రింద బడద్రోచి వక్షమున్నై నెక్కి గుద్దుచుండుట సకీచకుడు.) తెరపడును.

(... వెలుపలి భాగమున పరిచారకులు ... , ... కొసఁబోవు ...)

4-వ రంగము.

ఉత్త:— [గాన సంఖ్య 27]

అర్జు:—ఓ యుత్తరకుమారా ! "... వులు మన గోగణంబులఁ గొనిపోవుచుండె" నని గోపాలురు ... చినంతనె, "తగిన సారథి యున్నచో, వారలనెల్ల గెలిచి క్షణమాత్రంబున, గోవుల మరలింపనా !" యని ప్రతిజ్ఞఁ జేసి, ఇయ్యెడ కేతెంచి, సమర భూమిఁ దిలకించినంతనె, భయభ్రాంతుఁడవగుట హాస్యాస్పదము. క్ష

త్రియకృత్యముఁగాదు. రాచబిడ్డ రణమునకుఁ జంకవచ్చునా? నీకంతభయమయ్యెనేని, నేను రథినయ్యెద. నీవు సారథివిగమ్ము. శత్రులఁ జంచి చెండాడి నీతండ్రికి యశోహానిగాకుండ పశులం గొనిపోవుదము.

ఉత్త—

ఉ॥ అక్కట! ద్రవ్యమూలమున ♦ నాట్యకమ్ము గొని తెచ్చుకొన్నయ
ట్లొక్కడ దాపవించితివి! యేటికి నన్ శ్రమఁబెట్టుచుంటి వే
నొక్కడనైననున్ జనఁగ ♦ నొల్లను యుద్ధపుత్రోవఁ బ్రాణముల్
దక్కనఁజాలుఁ నే బ్రతికె ♦ దన్ బలుసాకయినన్ భుజింపుచున్ ॥

అర్జు—ఉత్తరా! నిన్ను సారథిఁ గమ్మంటినిగదా! భయ మేటికి?

ఉత్త.—మాట యెన్నయినఁ జెప్పవచ్చును గాని, రిపుల జయించుట మాత్రముఁ దుర్లభము. నీకంత ముచ్చటయ్యెనేని రథము డోలు కొనుచుఁ యుద్ధమొనరింపఁబొమ్ము నేను బురంబున కేగెదను.

అర్జు:—విరాటనందనా! నా మాట వినుము. ఈకురుసైన్యమేకాదు. సురాసురులు లోకమ్ము నచ్చినను, మనల జయించ లేరు వెఱవకుము రమ్ము, రథ మెక్కుము.

ఉత్త:—కటకటా! బృహన్నలా! ఏల యడియాస.

చ. అరులఁ జయింపగాఁదగిన ♦ యాయుధమొక్కటియేని లేక యే
వెరవునఁ గెల్వనెంచితివి ♦ ఎరివకేళ్యల శస్త్రశాస్త్ర వి
ద్వరుల సుయోధనాది బల ♦ వంతులనాకిఁకఁ జెప్పబోకు సం
గరమనుమాట స్వప్నమునఁ ♦ గాని దలంపగనోప నెన్నఁడున్.

అర్జు:—రాకుమారా! సరియగునాయుధము లేదని సంశయింపకుము. అల్లదే యాశమీవృక్షమున శవాకారముగఁ గనఁబడు దాని

యందు పాండవమధ్యముఁడగు నర్జునునిచేతి గాండీవము గలదు. నీవది గ్రహించి, తక్కినవాటి నెప్పటియట్లుంచి రమ్ము. తన్మహాకార్ముకమున, రిపుసమూహముఁ జెదరవండర కావింతము.

ఉత్త:—అయ్యా! "అర్జునుం" డన జ్ఞప్తికి వచ్చినది. ధర్మసుతాదులగు వారెందుండిరో, సాధ్వీమతల్లియగు ద్రౌపది యేమయ్యెనో వారెల్లరుఁ మాకు సమీపబాంధవులుసుమా! బృహన్నలా!

అర్జు:—ఉత్తరా! ఇంకను దాపనేటికి, వినుము.

సీ. కంకాభిధాన విఖ్యాతిఁ ♦ గాంచిన జగ
ద్వందితుఁడతఁడు ♦ ధర్మనందనుండు
కీచకవనవహ్నికీల ♦ మీవంటవాఁ
డుగ్రప్రతాప ♦ వృకోదరుండు
అశ్వరక్షకుఁడై ♦ వ్యాఘ్రపాలకుఁడై వి
భ్రాజితుండైన ♦ వాఁడు నకులుఁ
డాలఁగాచెడివార ♦ డధిపుఁడై పిలువఁ
బడెడు సహదేవుఁ ♦ డనెడివాఁడు

గీ. కన్నెలకునాట్యవిద్యను ♦ గఱపుచున్న
యర్జునుండను సైరంధ్రి ♦ యాజ్ఞసేని
కాలవశమున మాకు వే ♦ సాలతోడఁ
జేరనొదవె మత్స్యపతి ♦ వాసదికి.

ఉత్త:—(సంతోషసందేహములతో) అయ్యా! నీవు పార్థుఁడవా? నిక్కమా?

అర్జు:—ఇంకను సందేహమా? గాండీవము ధరించి నీ యనుమానముఁబాపెద నుండుము (అని నిష్క్రమించును).

ఉత్త:—ఆహా! ఆశమీవృక్షముపై నెక్కుచున్నవాఁడు. అల్లదే గాండివము. ఇతఁడు తప్పక యర్జునుడే. మిగిలిన యాయుధములు మఱల భద్రపరచి యిటువచ్చుచుండె. నాఁడింకను భీమాదులగవాక్షములుండనోపు. వనవాసానంతరమున వీరినెల్ల నిల్లు జాగ్రత్తపఱచి మారువేసములతో నీగోడాదినుండియు కాలముఁ బుచ్చిరి కాఁబోలు ఏవురుభర్తలు, నొక భార్యయు నుండుటను గూర్చి యనుమానపడియు స్పష్టీకరింపఁజాలనైతి. కటకటా! ద్రౌపది తిరస్కృతచేసిఁ గద మృగరాజసన్నిభులు మశకసమానులై దీనతఁ గృశించిరి.

అర్జు:—(నిజస్వరూపముతోఁ గాండివధారుడై ప్రవేశించును.)

ఉత్త:—[పరమసంతోషముతో] మహాత్మా! నమస్కారము.

అర్జు:—[ఉత్తరునిమూఁపుపై చేయుంచి] ఉత్తరా! ఇంకరథ మెక్కుము

ఉ. గాటపుటల్కఁ గప్పి చెడ ♦ కాలముచేతఁ బ్రసూనదామముల్
మాటుమడంగియున్న శర ♦ భాసనమున్ భుజవిక్రమంబు బా
హాటమొనర్చి, సంగరము ♦ గానని నాధృతిరాష్ట్రసూతిదోః
పాటవముం గలంచి చెరఁ ♦ బట్టినగోగణముం మరల్చెదన్.

(ఇరువురు రథము నధిష్ఠించి నిష్క్రమింతురు.)

దుర్యో:—[ప్రవేశించి] ఈతఁడు తప్పక యర్జునుడేయగు నేనాలమునందల చేతఁ గాపుండెదను. నా బలంబులఁ గడచి కద నన్ను సమీపించుట యీసమయభంగమున మరలఁ బదుమూఁడువత్సరము లరణ్యాజ్ఞాతవాసము లొనర్పఁ బాలుపడుదువా! కానిమ్ము.

[అని గదమూఁపున ధరించి నిష్క్రమించును.]

అర్జు:—[పటాక్షేపమున నుత్తరునితోఁ బ్రవేశించుచు] ఓయీ! కౌరవాపశద! మూఢదుర్యోధనా!

ఉ. రాజవుగావొ లేక కురు ♦ రాట్కులమందు జనింపలేదొ ని
స్తేజుఁడ వేమి సేయఁ జను ♦ డెంచితివో యిటు నీకరంబులన్
గాజులఁదాల్చి నాడవె ? స ♦ గౌరవకృత్యమె యిద్ది ; సాటిరా
రాజులువిన్నఁ నవ్వరె ? దు ♦ రంబులఁ బారెదరే నృపాలకుల్.


ఆజన్మ పాండవద్వేషివగు నిన్నుఁ జిరకాలమునకుఁగాంచి, శర కుసుమనామమున సన్మానింపవచ్చినఁ పార్థునిఁగని వెన్నుఁ జూపిన, నీతోఁ బోరాడుటకంటెఁ గౌరవహీనమున్నదా! ఛీ! ఛీ! క్షత్రియ కుల కళంకా! ఇంతకంటె నీకుఁ జావు మేలుగదా! పగటిమిఁ గల ధీరుండవేని, పోరికలనికి రమ్ము, నావలన వెఱపకుము. నిన్ను నే చంపను, ఏమందువు?

చ. "కురుపతియూరువుల్విరుగఁ ♦ గొట్టివధించెద" నంచు మాన్యకో
దరుఁడుఁ బ్రతిజ్ఞ జేసిన క ♦ తంబునసిన్ దునుమాడ నేటిసం
గరమునఁగాని, యోనిబల ♦ గర్వమునమ్మి జయింపవచ్చితీ
ద్ధురమున నీను సత్కీర్ణవప ♦ దూల్చిమరల్చెద గోగణంబులన్.

[ఉత్తరునితో] ఉత్తరా! యీతఁడు మా తొడలఁ గ్రొగుఁడైనను, మహాభిమానియగుట, యుద్ధమునకు రాకమానఁడు కాన, నీజోదుల నెల్లర మోహనాస్త్రప్రయోగమున మూర్ఛాగతుల నొనరించెద. నీవుఁ గడు జాగరూకుఁడవై భీష్మాచార్యుని మాత్రము సమీపింపక కర్ణాదుల తలపాగ లుత్తర బొమ్మపొత్తికలకై కత్తిరింపుము. పోవుదమురమ్ము. [ఇద్దఱు నిష్క్రమింతురు].

[తెరయెత్తఁగా సైన్యము మూర్ఛిలియుండును. ఉత్తరుఁడు తలపాగకుచ్చులు కోయుచుండును. తెరపడును]

తృతీయాంకము సంపూర్ణము.



శ్రీ

సంపూర్ణభారతము.

———:o:———

చతుర్వింశకము.

(అనుబంధము 28)

[హస్తినాపుర ప్రవేశము, పరిశేషము ...]

ఓ పరమాత్మా! మురళీగానలోలా! శ్రీకృష్ణా! ఏమి నీ భక్తపరాధీనత? ఏమి నీ వాత్సల్యము. ధర్మాత్ముఁడగు పాండునందనులచే రాయబారిగాఁ బంపఁబడియు, దుష్టుఁడగు కితవుఁడగు, సుయోధనుని యతిథిసత్కారము నిరాకరించి విదురుని విందున కంగీకరించితివి. పరమభక్తుఁడగు దాసీగర్భమున జన్మించినను భాగవత శిఖామణి యగుననియు సర్వదా నే నట్టి భక్తులనంటి గోవువెంట నరుగు లేగ చందమున నుందుననియు, నట్టి యుత్తమభక్తి సంపన్నులచేతి జలంబైన నమృతతుల్యముగ గ్రహింతు"ననియు నాఁడు సెలవిచ్చితివి నేఁడగపఱచితివి. ఈ సుయోధనుఁ [illegible] పోవనె? పిపీలికాది బ్రహ్మపర్యంతవ్యాప్తుఁడగు గోవిందుఁడు నిరభిమానదీక్షా పరతంత్రుఁడగు ముకుందుఁడు. గోపస్త్రీ పరిరంభణానందకందళిత హృదయారవిందుఁ

డగు నందనందనుఁడు బ్రహ్మాండమండితోదర కుమారుండని యెఱిం గియు, సత్యాశ్రితులగు పాండవేయుల కాత్మబంధుఁడని తెలిసియుఁ దెలి యని మూర్ఖునియట్లు నటించుచున్నవాఁడు కాని, జ్ఞానమార్గమునం దించుకేనిఁ బ్రవేశింపఁడయ్యెఁగద ! కానిమ్ము ; ఎవరికర్మమున కెవరు కర్తలు ! విదురుని భవనమునకేగి శ్రీకృష్ణ భగవానుని దర్శించి, యామహాత్మునితోఁ గలిసి కౌరవసభ కరిగి, వృత్తాంత మేమగునో వీక్షించెద.

[అనుబంధము 29 నారాయణ యనసరి. నిష్క్రమి]

(కౌరవసభ—ధృతరాష్ట్రుఁడు, భీష్ముఁడు, ద్రోణుఁడు, కృపుఁడు, కృతవర్మ, అశ్వత్థామ దుర్యోధనుఁడు, కర్ణుఁడు, దుశ్శాసనుఁడు, శకుని కూర్చుండి యుందురు.)

దుర్యో:—కులవృద్ధులారా ! గురువృద్ధులారా ! నా సుజనులారా ! కృష్ణుఁడు, పాండవదూతయై, సంధి పొసఁగించుటకు నను తెలుపుచు వచ్చి విదురునింట విడిసె, సంధి రచన ప్రస్తావనమునకై సభాస్థలమున కేతెంచునని వింటిఁ గాన, నేనిప్పుడు [illegible] యాదవానుగాగ, కౌంతేయు [illegible] పుత్రులు, [illegible] లాడ [illegible] ! ఒకటి చెప్పెదను [illegible] ను. కృష్ణరాయబారము [illegible] కేవల భగవంతుఁడు [illegible] పమ్ముఁగాక, లేనిపోని విశ్వసింపను ! [illegible] నుఁ గలుగదు. మా పాండవులకు, యాదవులకు, ఒకటే వారు గాన. సంధి కొడంబడుట నేనొప్పుకొనుట కాకపోవును. మహాధనులగు నరనాథులకిది మిక్కిలి హానికరము. [illegible] నియాగు [illegible] ముండిన నేమి లేకున్న నేమి ? కావున, కృష్ణునకు స్వాగతమును యొసంగదగదనియే నా శాసనము. (సభ కలగుచుండును)

(ప్రవేశము కృష్ణుఁడు, వెనుక విదురుఁడు, నారదుఁడు, సాత్యకి.)

(భీష్మాదులు, లేచి నిలుచియుందురు. దుర్యోధనుఁడు తత్తర పాటుతో లేచి, చేతులతోఁ జూపుచు)

దుర్యో:—దేవా! శ్రీ-కృ-ష్ణా! దయ-సేయు-ము.

(అని గద్గదికముతో మాటాడును)

ధృత:—మహానుభావా! దయచేసి పీఠమలంకరింపుము.

(అందఱుఁ గూరుచుందురు)

ధృత:—దేవా! పరాత్పరుఁడవగు నీవు వచ్చితివని వింటినికాని, జగా భావవహుఁడనై యున్నవాఁడ నగుటచేతను, భేదరహితుఁడగు నీకు నమస్కరించుచు చేసిన నీ దివ్యమంగళ విగ్రహమును గనఁ జాలని దురదృష్టవంతుఁడను చేతను నాంజల్యమైతి.

కృష్ణ:—మహామహా! సాత్వికపుణ్యమూర్తీ! మహాత్ములకేమి మనసునఁ జింతించినఁ జాలదా! సర్వేశ్వరుఁడను పాండవపక్షపాతినై నీతోఁ గొన్ని యుపాయములు మాట్లాడుటకు నిటువచ్చితి నాలకించెదవని నమ్ముచున్నాఁడ.

ధృత:—వినుటకేని నోచుకొననా? సెలవిమ్ము!

కృష్ణ:—వినుము,

చ జనకసహోదరుల్ గొటుయను ♦ జన్మతఃసిద్ధము రాజ్యభాగమి
మ్మని మాటుగా నడిగి రయ్య ♦ ... నను నేపురి కిమ్ము లేక తో
చిన యుటులేని ... లనని ♦ చె... పూ పెనగొంటి ... డ నం
చును వచియించిరి ... ♦ ... నలుగాగ నేటికిన్.

ఇంకేదియు మీ కిష్టములేకున్న వారేవ్వరును పాంచాల రాజపుత్రియు వేశ్వేఅవచించినవి కలవు. ప్రస్తుతము గాని వీ మించు నీ యభిమతం బేదియో వ్యక్తీకరించి వేవేగ నను బంపుము

ధృత:—దేవా! జాత్యంధుఁడనగు కతన నీ ధరాతలము పాండురాజే కొంతకాలము పరిపాలించె నిప్పుడాతని తనయులేలుకొను సమయము వచ్చుసరికి మాటసైతముఁ గ్రుక్కిడనైతి. నైనను, నీ యెదుటనే కుమారునకు జెప్పెదను. (దుర్యోధనునితో) నాయనా? సుయోధనా! వాసుదేవునిపల్కు లాలకించితివా?

దుర్యో:—తండ్రీ! వినుచుంటిని ఎవ్వరేమనుచున్నను, అనకున్నను, దాయాదులకు నేను జీవించియుండఁగ వాఁడిగల సూదిమొన మోపునంత నేలనిచ్చియుండను. సకల గురుగోత్రబంధువుల యెదుట ధర్మద్యూతమున నిరాఘాటముగ గెలుచుకొనినదాని నెవ్వ డిఁకఁ గోరును? కోరుట యేటిన్యాయము? ఇంకొకపరి యుద్ధప్రసంగము చెప్పకుఁడు! వినలేపని నిందింపకుఁడు.

భీష్మ:—సుయోధనా! సవినీతుఁడవని సులోకనిందితుఁడవు ... బట్టి వచింపవలెను. వినుము. సాధ్వీమణియగు ద్రౌపదీమానినిపట్ల ధర్మవేత్తలగు పాండవులు గారుచూపిన సహనమే దయచేసినది. భువనపావనుఁడగు శ్రీకృష్ణపరమాత్మ సభాభవనమా అస్మదాది కురువృద్ధ సంభరితము. సింహాసనమా సకల జనాదరణీయము. వాసుదేవుఁడు పలువిచ్చినట్లు నీ నిష్టురఁడవే మానవుఁడవే కావు. దేవతలు సైతముఁ గీర్తింతురు. స్వకుల నరవాక్ప్రవృత్తి సమంజసముగుఁగాని విఘాతకారణంబగు మాత్సర్యము శ్రేయము గాదు. ధర్మరాజాదులు సామాన్యులుగారు కావునఁ గ్రమముగ ధరాతలముఁ బంచియిమ్ము! సుఖింపుము.

కర్ణ :—ముదుసలివైనను పాక్షికము విడువవైతివి. సామాన్యులు గాక చేయునదేమి! నాటిదురోదరంబున భార్య కట్టుపుట్టము లొలుచుచుండినవేళ నెవరెవరి పరాక్రమములు విశదముకాలేదా! నేడు క్రొత్తలేమైనఁ గలవా? సంధిపొసఁగనిచో యుద్ధసన్నద్ధులగుదురు గాక, అదియటుండఁ బ్రస్తుతాంశమును గురించి ముచ్చటింప వలయుఁగాని యితర విషయమేటికి?

ద్రోణు :—రాధేయా! నీకింత తొందర యెందులకు?

అశ్వ :—రారాజున కాత్మప్రియుఁడని యెట్లు వెల్లడియగును?

కర్ణ :—అగుఁగాక. మీవలె స్వామిద్రోహినిగాను.

అశ్వ :—ఓరీ! సుతాధమా! మేము స్వామిద్రోహులమురా? అవును.

ఉ. నమ్మికఁ జొత్తుఁజేసి, జన ♦ నాథునిఁ మోసమొనర్చి, యుంగరా
జ్యమ్ము గ్రహించి, మేటి బల ♦ శౌర్య పరాక్రమశాలివోలె మీ
నమ్ములఁ ద్రిప్పుకొంచు గతి ♦ చాలక, సిగ్గిడనొచ్చు, భుక్తశే
షమ్మును మెక్కునీకెవరు ♦ సామ్యమువత్తురిలాతలంబునన్.

కర్ణ :—(కోపముతో)

ఉ. చాలును జాలు ప్రేలకుము ♦ జాల్ములు పెక్కుగనూడి, రాజు దు
శ్శీలుఁడు, వానిమిత్రుఁడును గు ♦ చేష్టితుఁడంచును నిందమోపి, గో
పాలుని పక్షమూని బహు ♦ భంగులఁ జాటుచుఁ దిన్నయింటివా
సాలను లెక్కవెట్టు ఖల ♦ సంగతి, కర్ణునిరుందుఁ గల్గునే?

పేరునకు మాత్రమాచార్యాంశము. ఏటికీ నేతి బీరకాయ వాక్యము?

అశ్వ:—(కోపమునఁ గత్తిదూయఁబోవ)

ద్రోణ:—(కుమారు నాపి) రాధేయా ! నోటికొలఁది కారు లాడకుము. బ్రాహ్మణవేషమున భృగురాముని చెంతఁజేరి, విలువిద్య నభ్యసించి, పిదప నమ్మహానీయుఁడు, నీకులగోత్రము తెలిసినపుడు జాల్మొలెవ్వరైనది విశదముకాలేదా ? మేము తిన్న యింటి వాసముల గణించువారమో ! సమయము వచ్చిన కంఠ రక్తధారల ద్రింతుమో! నీవే మెరుంగుదువు !

కర్ణు:—అటులా ! (అని యింక నేమో యనఁబోవ)

దుర్యో:—(కర్ణుని వారించుట నటించుచు) మిత్రమా ! యూరకుండుము. [ద్రోణునితో] గురువరా ! పెద్దలగు తాము సైతము తొందరపడవలయునా ?

ఉ. బాలురుఁగాన, వీరికి వి ♦ వాదముగల్గె ! నదేల పాండుభూ
పాలుని ధర్మనందనలికి ♦ "భాగము నీ"య్యమ్మని చెప్పఁబోక, తా
మాలమునందు, నాయెడ స ♦ హాయ మొనర్పుఁడు లేద యేనియే
జోలియుఁబోక యుండుఁడు త్రి ♦ శుద్ధగనిూకు నమస్కరించెదన్.

(అని నమస్కరింపఁ బోవ)

కర్ణు:—(దుర్యోధనుని వెనకకులాగి) ఆహా ! హస్తిపురసార్వభౌమా! బ్రాహ్మణుఁడగుట గాని, ఆచార్యుఁడగుటఁగాని, నమస్కరింతువుగాక. యుద్ధమున సాయపడరమ్మని మ్రొక్కవచ్చునా ? ఈకర్ణు మేనఁ బ్రాణముండఁగఁ బ్బదానందనులకుఁ వెరచెదవా ? ఏమిపని గావించితివి.

అశ్వ:—(కత్తిదూసి కర్ణునిపై కురుకుచు) ఓరీ! కురుకుల రూపథేయా ! రాధేయా ! కర్ణా! ఏమంటివిరా ? బాలిశా!

దుర్యో:—(అశ్వత్థామ నడ్డుకొని) తమ్ముఁడా! గురునందనా! శాంతింపుము. మనలో మనము కలహింపనగునా?

అశ్వ:—ఓయీ! దుర్యోధనా! ఏమి చక్కట్లు దిద్దవచ్చితివి?

చ. "అని యొనరింప ర"మ్మని మ ♦ హాత్ముని దేశికు పాదపద్మ వం
దన మొనరింప వద్దనుచుఁ ♦ దా నినుమాన్పిన మానువాఁడ వే
మనితనుఁ దిద్దవచ్చితి వ ♦ యా? కురువంశమునందుఁ బుట్టి సూ
తుని నడువాలకించితివి ♦ దుష్టుఁడవీవును నొక్క రాజవే?

కర్ణ:—(దుర్యోధనునితో) మిత్రమా! నన్నుఁ గూర్చి నీవేల నిందింపఁ బడియెదవు? రానిమ్మేమి సేయఁగలవాఁడో?

అశ్వ:—ఓరీ! బ్రహ్మఘాతుకా! ఏమిసేయఁ గలడా? యీముష్టిఘాతంబునఁ నీతల వేయివ్రక్కలు గావింపఁగలఁడు. (అని గుప్పిలిఁబట్టి కర్ణునిపై దుముకఁబోవ)

దుర్యో:—(అశ్వత్థామను బట్టుకొని, కర్ణునితో) మిత్రమా! కార్యవాదివికమ్ము.

అశ్వ:—రాజా! నన్ను వదలుము. అవసరమైననాఁడే వచ్చెదములే [ద్రోణ, కృపులతో] తండ్రీ! రమ్ము మామా!

కృష్ణు:—[అశ్వత్థామఁ జేయిపట్టుకొని] ద్రోణాచార్యపుత్రా! అశ్వత్థామా! కొంచెమోపిక సేయుము. మందఱముఁ బోవచ్చును. [దుర్యోధనునితో] బావా! సుయోధనా! నీకొల్వుకూటము, క్రమక్రమమున, రణకూటమగుచున్నయది. మీరెల్లరుండఁగ సేనానిశ్చితాభిప్రాయ మెఱిఁగించెద వినుము.

సీ. రణసీమబంధుమా ♦ రణమొనర్పఁగ, ధర్మ
జుఁడు మనంబునదుఃఖ ♦ పడకమున్నె
భీమమత్తేభంబు, ♦ విడివడి, గదచేఁ గ్ర
హించి యుద్ధమునఁ గా ♦ లిడకమునుపె
విజయహార్యక్షు దో ♦ ర్విక్రమాగ్నిజ్వాలఁ
గురుసైన్యములు, భూమిఁ ♦ దొరగనపుడె
శాత్రివానీకమ ♦ స్తక విదారణులాక
వల్ గత్తిఁ దూసి వా ♦ ల్వాడకమునుపె

గీ. ధర్మరక్షణగావింపఁ ♦ దలఁచి యేను
"పార్థసారథి" యనెడి పే ♦ ర్వాడకమున్నె
సంధిమార్గముఁ యోజింపఁ ♦ జనుదుగాని
పిదపఁ జింతించి లాభముం ♦ డదు నిజమ్ము.

కర్ణ దుశ్శా:—[చెవిలో నేమో చెప్పికొని దుర్యోధనునకు రహస్యముగఁ దెలిపి నిష్క్రమింతురు.]

సాత్య:—[కనిపెట్టి తానును నిష్క్రమించును.]

కృష్ణు:—ఇంకొక విశేషమూలకంపుము. మాయాదుర్యోదర సమయమున వారొనరించిన ప్రతిజ్ఞలనైనఁ దలంపక యుధిష్ఠిరు నాజ్ఞాను సారమున సంధిఁగావింపనున్న భీమార్జునుల క్రోధానలము మఱల రగుల్ప యత్నించుటకంటె యనౌచిత్యము లేదు.

దుర్యో:—కృష్ణా! ఏదియెట్లైనఁ గానిమ్ము సంధిమాట నాచెవిఁ జొరదు.

[తెరలో] అన్నా! శ్రీకృష్ణా! నిన్ను బంధించుటకై, కర్ణ దుస్సాసనులు, పగ్గములఁగొని వచ్చుచున్నవారు. కరవాలంబునకు సెలవా?

కృష్ణు:—[విని] సాత్యకీ! వీరు నన్నేమి సేయఁగలరు? త్వరపడకుము [దుర్యోధనునితో] బావా! నన్ను బంధింప యత్నించితివా? కానిమ్ము. ప్రస్తుతము నీ మందిరమునఁ జిక్కితి నింకెట్లుపోనేర్తును వీరందరు నీవారెకద! రమ్ము పగ్గములు వచ్చునంతలో నన్ను బట్టుకొమ్ము [అని దుర్యోధనునిమీఁదికిఁ బోవుచు విశ్వరూపముఁ జూపును.]

దుర్యో:—(వెరఁగుపడి లోపలికి పారిపోవును.)

కృష్ణు:—గీ. దివ్యదృష్టి యొసంగితి ♦ దృష్టిశూన్యు
లైన వారునుఁ గలవార ♦ లాప్తులెల్ల
వారు; దర్శింపుఁడిదియె వి ♦ శ్వస్వరూప
మిది యదార్థము మోక్షమి ♦ య్యదినిజంబు.

(ధృత, భీష్మ, ద్రోణ, కృప, విదుర, నారదాదులు కృష్ణునినుతింతురు)

[అనుబంధము 30]

[తెరపడును].

౨వ రంగము.

(యుద్ధభూమి సమీపమున చాపధారియై కర్ణుఁడు ప్రవేశము).

కర్ణు:—ఓహో! సేనలారా! సేనానాయకులారా!

ఉ. జంకక లేశమేని, భుజ ♦ శౌర్యమునన్ రిపువర్గమెల్ల ని
శ్శంకననిన్ వధించి, మన ♦ స్వామి ఋణంబును దీర్చుకొండు యే
వంకను మూర్ఖమైపడినఁ ♦ బర్వెడినన్, “శర” ణన్న వారలన్
సంకటపెట్టఁబోకుఁ డటు ♦ సల్పుట, ధర్మముకాదు గావునన్.

కృష్ణు:—(ప్రవేశించి కర్ణునిభుజముపైఁ జేయునైచి) బావా! సూర్య నందనా!

మ. అరరే! యెంతటియక్రమంబు! ♦ నిను, భీష్మాచార్యుఁడేమంచున
ర్ధరథుంగానొనరించెఁ గర్ణుఁడన, నే ♦ తన మ్మాత్రుఁడంచెంచెనో?
పరిభావంబు సహింపనొప్పునె? రణ ♦ ప్రావీణ్యముంగల్గి! యి
త్తరినైనన్ జనుదెమ్ము పాండవులు మో ♦ దంబంది యగ్గింపఁగన్.

ధర్మరాజాదులేకాదు. నీజనకుఁడగుభాస్కరుఁడును, జననియగు కుంతీదేవియు, సంతసింతురు. జననీజనకుల స్వాంతముల కానందము దయింపఁజేసిన యతఁడే కుమారుఁడు. ఇయ్యది క్రమముగాదా! కృష్ణుఁ డననెవ్వఁడో సుంతయోజింపుము! కాని పనికి నిన్నుఁ బ్రేరేచునంతటి యవసరము నాకేమియులేదు. ఇదియిటుండ, యుక్తాయుక్తవిచారణ లేక బలపరాక్రమముల గమనింపక, నిన్నర్ధరథికునిగాఁ జేసి చిన్న బుచ్చిన భీష్మునిపై నీవు గోపించితివఁట; తత్కౌర్యావార్య విజృం భణమునఁ బగఁదీర్చుకొనవచ్చును. కాన నామాట వినుము. ఈ ధరా తలంబంతయుఁ బట్టముఁగట్టించెద నమ్ముము.

కర్ణు:—దేవా! శ్రీకృష్ణా! రాయబారివై కౌరవసభ నలంకరించి మగిడి చనుచు నాకెఱిఁగించిన జన్మరహస్యము విని, నానిశ్చితా భిప్రాయ మప్పుడే వ్యక్తపరచితిగద, భీష్మునిపై నేనప్పుడు కోపిం చినను యిప్పుడా వైర మిప్పటికిఁ గలదా? ఇదియునుం గాక! నిరత స త్యసంధుఁడగు ధర్మతనయుఁడే భూమిని పాలించుట సమంజసము. మఱియు—

మ. జరుగుం ఘోరరణంబు; నేనెఱుగుదుం ♦ సాక్షాన్మహావిష్ణువీ
వరయన్ బాండవపక్షమందుఁగలవా ♦ హాకారదిగ్భిత్తిమై

పరగన్ గౌరవులెల్లఁ గూలుదురు వి ♦ శ్వంబెల్లఁ గీర్తింప ధ
ర్మరతుండే ధరయేలు నెందులకు సం ♦ రమ్మందువో కేశవా.

అదియుంగాక, ఎవ్వఁడు నాకత్యంత ప్రియుఁడై, సకల విధముల గౌరవించుచు, నాయభివృద్ధిఁగాంచి మురియుచు, నాభుజబల సాహసముల నమ్మి, యీ ఘోరయుద్ధమునకు ముందంజవైచెనో! అట్టి స్వామి యగు సుయోధను విడచి రేపో మాపో చావనున్న నేను, ఈ స్వల్ప కాలములోఁ బాండవరాజ్యలక్ష్మికై పరువెత్తి వచ్చుటకంటె నీచము న్నదా! నీతోఁ గూడివచ్చు వివ్వచ్చునిఁ గాంచి భయంపడువారెల్లరు ధర్మజాదులతోఁ జనుదెంచెడి నన్ను గని పోరి పోరి నవ్వకుందురా? మానధనుల కియ్యది గర్భశల్యముఁ గాదా? ఇదంతయుఁ దెలిసిన వాఁడనగుటంజేసియే భీష్ముఁ డపచరించినను సహించి, సార్వభౌముని ఋణముఁదీర్పఁ గడంగితి మఱియు సుయోధనుని పేరు మాత్రమే కాని, పదుమూఁడు వత్సరములనుండి యీ ధరాతలంబంతయు నిరంకుశముగ నేనే పాలించితి. ఇంక విషయ సౌఖ్యాభిలాషయు నశించెఁగాన నాకు సెలవిమ్ము. రహస్యములఁ గాపాడుము.

(నిష్క్రమించును.)

కృ:—గీ. పృథివికి వినాశనముఁగల్గు ♦ వేళయయ్యెఁ
గాని; చేరకున్న నాపల్కు ♦ కర్ణుచెవిని
శాంతనవుఁ డీఁకొనఁగఁబోవు ♦ సవ్యసాచి
యురదమునకుఁబోలసారధి ♦ నగుదుఁగాక.

(కృష్ణుఁడు నిష్క్రమించును.)

---

3 వ రం గ ము .

(యుద్ధభూమి, ప్రవేశము భీష్ముఁడు ధనుష్పాణియై)

భీష్మ:— (అనుబంధము 81)

(కృష్ణుఁడు చక్రము ధరించి, రౌద్రమూర్తియై వచ్చుచుండఁ నర్జునుఁడు బ్రతిమాలుచు కృష్ణునడుమునకు బగ్గముచైచి వెనుకకు లాగుచుఁ బ్రవేశింతురు.)

భీష్మ:—(తలవంచి నమస్కరించి సంతోషముగా నిలుచును.)

కృష్ణు:—(చక్రముధరించిన చేయిపైకెత్తి క్రోధమునటించుచు)

మ. సమరారాతివిఖండనుండఁ, యదువం ♦ శక్షీరవారాశి, సీ
తమయూఖుండగు పార్థసారథిపయిన్ ♦ దర్పించి బాణమ్ముల,
క్రమలీలన్ గురిపించు, నీ శిరము, చ ♦ క్రజ్వాలలన్ భస్మమై
జమునాస్థానముఁ జేరఁ బోయెదు జగ ♦ జ్జాలంబుఁ గీర్తింపఁగన్.

[తెరలోఁ జూచుచు] ఓ సేనాధిపతులారా! సేనలారా! మీ రెల్లరు సమరముఁ జాలించి ధర్మజునొద్దకరిగి మహోత్సాహులై "ఎల యూర్జిత ప్రభావసన్నిభుఁడగు చక్రపాణియే ధర్మరక్షణార్థ యుద్ధసన్నద్ధుఁడయ్యె" ననియుఁ బట్టాభిషేక ప్రయత్నము లాచరింపవలయునని యుం జెప్పి మీ మీ స్థలాలుబిడ్డలం జేరి సుఖింపుఁడు (భీష్మునితో) ఓయీ! భీష్ముఁడా! పార్థుఁడు నీయుద్ధప్రక్రియ కోహటిల్లెనని గర్వించి స్వేచ్ఛాసంచారం బొనరించు నిన్నిదే ఖండించుచున్నవాఁడఁ గాచి కొమ్ము [అట్టహాస మొనరించును.]

అర్జు:—[కృష్ణుని బతిమాలుచు]

శా. దేవా! శాంతివహింపుమయ్య! నినుఁ ♦ గీర్తింపంగ నేనెంత ? నీ
వేవీరత్వముఁ బూన గెల్వఁగలఁడో ♦ రీర్యుండెవండా మొనన్
ఓ విశ్వంభర! ధర్మనందనునిఁ ధ ♦ న్యుం జేయవే! నాయకీః
శ్రీవర్ధిల్లఁగఁ జేయవే పెద మురా ♦ రీ! పార్థునిన్ బ్రోవవే!

కృష్ణు:—అర్జునా! నన్ను వారింపకుము! నీబలమును నీసేనల బల
మును దెలిసియే నేనీకార్యమునకుఁ బూనితి. నేనే చక్రముఁధరింప
కున్న ధర్మజుఁడేకచ్ఛత్రాధిపతియగుట దుర్లభము. విడువుము.
[భీష్మునితో] ఓయీ! కురునృద్ధుఁడా! సిద్ధపడు!

భీష్ము:—(సంతోషముతో) దేవాదిదేవా! మహానుభావా! లీలా
మానుషవిగ్రహా!

సీ. సకిలలోకాలోక ♦ సంస్థాయమాన భా
స్వర మైనతనుసునే ♦ వాని చరిత
కడుపార నినుఁగన్న ♦ గంగామహాదేవి
ప్రభవించె నేవాని ♦ పాదపీఠిఁ
గౌస్తుభావనివార్ధి ♦ కన్యముప్పిరిఁగొంచుఁ
వసియింతురేవాని ♦ వక్షసీమ
భువననిర్మాణ సం ♦ పూజ్యుఁడౌ, వాక్పతి
పుట్టెంగదె నెవ్వాని ♦ బొడ్డుఁదమ్మి

గీ. నట్టిసర్వేశ్వరుఁడు నన్ను ♦ హతమొనర్ప
నరుగుదెంచుటకంటె భా ♦ గ్యంబు గలదె?
రమ్ము! దయసేయుమిటు, భూభ ♦ రమ్ముదీర
వేగఁగడతేర్చి మోక్షమ్ము ♦ నీగదయ్య!

అనిర్వాచ్య ప్రభావిభాసురమై, నిర్వక్రపరాక్రమాక్రమితభూనభోంతరాళమై, దితిసంతానక్రూరారణ్య దావపావక శిఖాజాజ్వల్యమానమై యలరు, భవత్సుదర్శనధారచే నాకుత్సుక నుత్తరింపుము. ఆలసింపకుము. [అని మోకరించి, తలవంచి నమస్కరించును.]

అర్జు:—బావా! వాసుదేవా! గీతోపదేశమున, రణంబునకుఁ బురికొల్పి, యిప్పుడిట్టి యవమానము గలిగించుట పాడియా? చక్రముధరింపనని ప్రతిజ్ఞవట్టి తిరుగుట ధర్మమా? రమ్ము! రథమెక్కుము! నేనే యీ గాంగేయునిఁ బరిమార్చెద

కృష్ణు:—అర్జునా! ధర్మరక్షణకై యొకప్పుడు సమయభంగ మొనరించినను, దోషము గాఁజాలదు. నేనే యుపేక్షించిన వీరవ్యాఘ్రమహాకిరాత సదృశాట్టహాసమున నున్న యీ భీష్ముని జయింపఁగల యోధుఁ డెవ్వఁడు? ధర్మనందనుఁ డెట్లు సంతాప విముక్తుఁడగునో? నీ వారకుము! [తెరలోఁ జూపి] అదిగో సైన్యము పెల్లుకలఁగుచున్నదో చూడుము!

అర్జు:—శరణనే, నీవు శాంతించి దయసేయుము.

ఉ. మానినిసంగనో! యనఁగ ♦ మార్తురనెల్లఁ గంపుమాపి, దు
ర్మానిని భీష్ముఁ గూల్చి, కురు ♦ రాజులగర్వ వినాశనంబుఁ జే
కూర్చి, ధర్మనందనున ♦ కుర్వు ముద మేర్పడఁ జేయుచున్న నీ
పేరునఁ బిల్వఁ గొంకు, మఱి ♦ వీరవరోద్యమ ముజ్జగింపుమా!

కృష్ణు:-[స్వ] ఇప్పటికి యకాండతాండవమున, సీయుష్టను మఱింత పురిఁగొల్పినను, శిఖండినిఁ బురస్కరించుకొనినఁగాని గెలుపు సులభము గాఁజాలదు; ఇఁక శాంతించి, యట్లొనరించెద [ప్ర] ధనంజయా! నీ వాక్యములు యథార్థములా?

అర్జు:—నీ దయయు జేతి గాండివము నుండవలయుఁ గాని సందే హమా?

కృష్ణు:—సరియే? నీనలఁ బురికొల్పుదము రథమెక్కుము.

అర్జు:—మహా ప్రసాదము. [ఇరువురు నిష్క్రమింతురు].

భీష్ము:—విశ్వప్రయత్న మొనరించి, యెట్టకేలకు పార్థుఁడు శ్రీకృష్ణు నిలు వరించెఁగాని, నాకింకను మోక్షమబ్బినదికాదే యని విచారింపవ లసె. ఆహా! యీ మహానుభావుఁ డెంత భక్తపరాధీన మానస నుఁడు! అర్జు కానిచో రాయబార సమయమున దన్నుఁ గట్టనుం కించు దుర్యోధనాదుల గుంపు మాపఁదలంచియు, విశ్వరూపప్రద ర్శన మాత్రమునసనే శాంతించునా? ఇట్టి పరమేశ్వరుఁడు పాండవ పక్షమున నున్నవాఁడని తెలిసియు, నీ మూఢ సుయోధనుఁడు దు ర్మార్గరూపమున దిగుచున్నవాఁడు కాని, ధర్మసూక్ష్మము లెఱుం గకుండెఁగద. కానిమ్ము, కలికాలము ప్రవేశింపనున్నది ఎవ రేమి సేయఁగలరు నేనుమంటిని, భీష్ముఁడు గతించెనని చీకాకుపడిన బ లంబుల మరల్పెదఁగాక. (తెరలోఁజూచి) ఓ కురుసేనలార! భ యపడకుఁడు!

ఉ॥ వచ్చెను భీష్ముఁడంచు మది ♦ సందియమొంది కలంగఁబోకుఁ డే
వచ్చుచునుంటిఁ శాత్రవులఁ ♦ బట్టిపలార్చఁగ మీరలెల్ల వి
వ్వచ్చు నెదిర్చి తీవ్రశర ♦ వహ్నిరగుల్చుఁడు వీరుఁడైనచోఁ
జచ్చెనుదాఁకఁ బోరుటయే; ♦ జన్మముధన్యతమంబుఁ జేసెడిన్.

[అని యుత్సాహమున శంఖముఁబూరించుచు నిష్క్రమించును.]

[ప్రవేశము-భటుఁడు.]

భటు:—కటకటా! జితేంద్రియుండును, శ్రీహరిపదసేవాపరాయణుం డును నగు భీష్మాచార్యుఁ డకొని పోరుట దుర్భరమై పార్థుఁడు

కృష్ణ ప్రేరేపణమున నెంతటి యకార్య మాచరించుచున్నాఁడు! నాఁడు తన కపకృతి యొనర్చెనని భావించి, పగఁ దీర్చుకొనఁ దపం బాచరించి, పరమేశ్వర వరప్రభావమున భీష్ము వంచింప సమయము వేచి పాండవుల నాశ్రయించియున్న "శిఖండి" యను నంబను నొగలిపైఁ గూరుచుండఁబెట్టుకొని కృష్ణార్జునులు గాంగేయునితోఁ దలపడఁబోవుటయా? ఈ శిఖండినిఁ గాంచినతోడనే కురువృద్ధుఁడు విముఖుఁడగుం గాని యితరముకాదు. కావున నేమి జరుగునో పోయి వీక్షించెదఁగాక. [నిష్క్రమించును]

---

4 వ రంగము.

(తెర యెత్తఁగా భీష్ముఁడు నేలపైఁ బరుండును. కౌరవులు, అశ్వత్థామ, కృప, ద్రోణ, పాండవులు చెరియొక వైపున నుందురు.)

ధర్మ:—దేవవ్రతా! గాంగేయా! మహానుభావా!

ఉ. అంచితబాహుశాలిని, మ ♦ హాత్ముఁ బితామహు నిన్నెదిర్చి సా
ధించెడి శక్తిలేక, వెలి ♦ తింగడి గాఁగ శిఖండిచేత వం
చించిన పాండవేయులకు ♦ నిఁక యవసానమునందు, నేమి బో
ధించెదవో! యొల్లకుండగనె ♦ యప్పి పనున్ గృతకృత్యుఁ జేయుమా.

భీష్మ:—నాయనా! ధర్మనందనా! యిది యంతయు భగవద్విలాసము, మీ రేమి చేసితిరి? ఇది యటుండ, నాకొక యభిలాష కలదు. అయ్యది మీరుకాని, సుయోధనాదులు గాని చెల్లించి మాట దక్కించుకొనుఁడు.

దుర్యో:—ఇదే నీమనుమఁడగు సుయోధనుఁడు సిద్ధముగ నున్నవాఁడానతిమ్ము!

ధర్మ:—మహాత్మా! సెలవిమ్ము.

భీష్మ:—సుయోధనా! నేను నీపక్షపువాఁడ నగుటచే నీవే నెరవేర్ప వలయు; నే నీభూశయ్యపైఁ బరుండఁజాల. అంపఱావులు బగ బగ మండుటకుఁదో డీమొరపరాలు ప్రైతముఁ గుచ్చుకొనుచు న్నవి. నే నేహంస తూలికలకును సమ్మతింపను. వీరుఁడగువాఁడు శరతల్పమున శయనింపవలయుఁ గాన గర్గాదులఁ బిలిపించి, యు య్యది యేర్పరచి, నా మనోరథ మీడేర్పుము.

[దుర్యోధనాదు లొకరి మొకము లొకరు చూచుకొందురు]

దుర్యో:—తాతా? నీ వెఱుఁగనివా రిందెవరు కలరు కర్ణుఁ బిలిపింత మన్న నాతని ప్రతిజ్ఞ యభ్యంతర పెట్టుచున్నయది.

అశ్వ:—శాంతనవా! నే నసమర్థుఁడనా?

భీష్మ:—ఆచార్యపుత్త్ర! నీవు సమర్థుఁడ వైనను, విరత గో భూసురా రాధన తత్పరుఁడ నగు నేను త్వదుపచార స్వీకరణ మహాపాపము ననుభవింపనోపుదునా? (దుర్యోధనునితో) ధార్తరాష్ట్రాగ్రజా, యుద్ధముఁవలదు, సంధికిష్టపడుమని యెప్పు చెప్పినను వినక, నన్నా యుసిపెట్టి, తుదకు నా యీవాంఛనైనఁ దీర్పలేకపోతివి. పోనిమ్ము. (అర్జునునితో) ఓ ద్రోణాచార్య ప్రియశిష్యా! పాండవమధ్యమా! నీకుఁగాక యీకార్యాచరణ మన్యులకు దుర్లభము. రమ్ము నన్నా నందింపఁజేయుము.

అర్జు:—మహాత్మా! నీ యనుగ్రహమే నాచే నీకార్యమునరింపించఁగలదు. [స్వ] ఆహా! పదునెన్మిది యక్షౌహిణుల బలములో మేటివిలు కాఁ డొక్కఁడే యీయాను సద్యశమునాకుఁ గలుగఁ జేయుటకుఁ గద యీపురుష శ్రేష్ఠుఁడిట్టిది వాంఛించుట! ఔరా! నాయొనర్చిననేరము

నైనఁ దలంపక నాపైఁ బ్రేమాతిశయము వెల్లడించుచున్నవాఁడు అగును; ప్రత్యుపకారవిదూరత యొకద సత్పురుష లక్షణము. ఇంక త్వరపడెదఁ గాక.

సీ. అఖిల శస్త్రాస్త్ర వి ♦ ద్యాగురుఁగుంభ సం
భవు పాదపద్మముల్ ♦ మది భజించు
దేవవ్రతఖ్యాతిఁ ♦ దీపించు, నుత్పితా
మహునిగాంగేయు నా ♦ త్మను దలంచు
లోకసంత్రాణ శీ ♦ లుని, భక్తవత్సలుఁ
యదువంశజుని, హృద ♦ యమునఁ నిలుపు
సకల జగన్నుత్య ♦ సత్యమార్గ ప్రవ
ర్తకుధర్మసుతునిఁ జి ♦ త్తమునఁ గొలుచు

గీ. క్రీడి మర్యాద నిచటఁ ♦ గాపాడుమమ్మ!
లలితగతి నంపశయ్యపై ♦ వెలయుమమ్మ
విమతరాజన్యమస్తక ♦ విదళనప్ర
వీణగాండివ నిర్ముక్త ♦ వీరశరమ!

(అని బాణము వదలును. అంపశయ్య యేర్పడును. దుర్యోధ నాదులు తలలు వంతురు. ధర్మరాజాదులు భీష్ముని శయ్యపైఁ బరుం డఁబెట్టెదరు).

భీష్మ:—సుయోధనా! చూచితివా? శ్రీకృష్ణసహాయముఁగల యిట్టి సవ్యసాచి; నీప్రత్యర్థి ధర్మమే జయముగాంచును. ఇప్పటికేని జ్ఞానవంతుఁడవు గమ్ము. (ధర్మరాజుతో) ధర్మజా! నీవు విచారింపక యీ సంగ్రామానంతరమున నన్నుం గలిసికొనుము. నా జనకుఁ డొసఁగిన వరప్రభావమున మాఘ శుద్ధ యేకాదశివఱకు నే నీతల్ప

ముపై విశ్రాంతిఁ జెందెదను. [కృష్ణునితో] శ్రీకృష్ణా! మహాను
భావా! పాండవులఁ గొనిపొమ్ము. కుంభసంభవాధిపత్యవిరచిత
మహావ్యూహముల దాకింపుము. [తెరపడును]

(అభిమన్యుఁడు పటాక్షేపమునఁ బ్రవేశించుచు)

---

5 వ రంగము.

మ. "అనిలోఁ దాఁకక యున్న కృష్ణుఁడును, శ్వే ♦ తాశ్వుండు నేధర్మనం
దను బంధించి సుయోధనుండు మునుముం ♦ దన్ గట్టి తెప్పింతు" నం
చును జాటించితె? తాత! యెల్లరును నన్ ♦ జూడంగ, నేఁడీ సుయో
ధనునిన్ మా పెదతండ్రి పాదముల చెం ♦ తన్ జేర్తు నొక్కుమ్మడిన్.

పురహరుఁ డేగుదెంచుగాక, కృష్ణార్జునులుఁ గౌరవులకు సాయ
పడుదురుగాక, యుష్మత్కృతాత్యంతభయావహపద్మవ్యూహవిపాటనం
బొనరించి యెదిరించినవారి నెల్లఁ బొలియింపకున్న న న్నభిమన్యుఁడని
పిలువకుము. (తెరలోఁ జూచి) ఎవఁడురా! అక్కడ? సారథితో నా
రథము నాయత్తపరుపుమని చెప్పుము.

(తెరలో) ఆయుష్మంతుఁడా! సిద్ధముగనే యున్నది.

[అభిమన్యుఁడు నిష్క్రమించును].

---

6 వ రంగము.

(తెర యెత్తఁగా ద్రౌపదీశిబిరమున ధర్మరాజ, ద్రౌపదులు
కూర్చుండి యుందురు.)

ధర్మ:—దేవీ! సైంధవుఁ డడ్డుపడుగాక, భీమసేనుఁడాగువాఁడుగాఁడు.

కుమారునకీ వ్యూహ మొక్క లెక్కలోనిదిఁ గాదు. అగ్నినాత్మ జుఁడు కాఁడా !

ద్రౌప:—[వినుట నటించి] దేవా ! అదేమో వినుఁడు.

(తెరలో) పిల్లపిడుగు కాదిది పిల్లలపిడుగు.

ధర్మ:—ద్రౌపదీ ! వింటివా ? యభిమన్యు పరాక్రమ విజృంభణము కుంభసంభవాదుల ఖ్యాతిని హసింపుచున్నది.

ద్రౌప:—దేవర సత్యప్రభావమే యింతకుఁ గారణము.

ధర్మ:—అటుకాదు. మహానుభావుఁడగు శ్రీకృష్ణుని యాశీర్వాదము, పాండవుల కేమఁగడయు, నందననాదనుఁజేసెద ; పాంచాలీ ! పద్మ వ్యూహభేదనచణ కుమారి ద్రోణపాటనంబునకుఁ బ్రోత్సా ఎంతయో యానందించును సుమా !

ద్రౌప:—దేవా ! నిజము. కనులఁ గనుఁగొన్న మనకే యింత సంతస మునఁగలుగ కడుపునఁ గన్నవారికి ద్విగుణము కాకుండునా ?

[తెరలో] పదువు రొక్కసారి, చుట్టుముట్టి విల్లును, సారథిని దునిమించి విరథుం జేసినఁగాని గెలువుట దుర్లభము. లెండయుకుడు ! లెఁడ యుకుఁడు !

ధర్మ:—(విని) ఆహా ! యేమది ? పదిమంది యోధుల నొక్క కుమారుని పై నేక కాలంబున నాచార్యుఁడు పురికొల్పుచున్నాఁడా ? కటా ! కుమారున కెంతభార మోకద ; (ద్రోణాచార్యునుద్దేశించి) మహాత్మా ! కుంభసంభవా ! పసితనంబున "రారా ! కిరీటిపుత్రా ! చిరంజీవి" యని దీవించిన మూర్కొని "తండ్రికన్న నెక్కుడు బాహుశాలి వగుదువు గాక" యని నీ వొసఁగిన యాశీస్సుల, నేఁడు నీవే వ్యర్థ మొనరింపఁ దలఁచితివా ?

ద్రౌప:—ఆర్యా! వారట్లభిలషించినను, ఇంతమాత్రముననే జయింపఁ గలరా? ఏల యధైర్యపడియెదరు.

ధర్మ:—దేవీ! ఒక్క పసివానిపైఁ బదుగురు బలాఢ్యులు, ధర్మబాహ్యులై తాకుటయున సామాన్యమా?

(తెరలో) బళే! దుస్ససేనకుమారా! లక్ష్మణా! నీముష్టియుద్ధము కడుంగడు శ్లాఘాపాత్రము.

ధర్మ:—(ఆలోచించి) పాంచాలీ! వింటివా! లక్ష్మణకుమారుఁడు సౌభద్రుడిచేఁ గూలినట్లును, నిరాయుధుఁడగు నభిమన్యుఁడు, ముష్టిరణమొనరించుచున్నట్లును, వైరిజనోత్సాహవాక్యముల నర్థమిచ్చుచున్నది. కటకటా! యింకెక్కడికుమారుఁడు.

చ. అరదము(గూలె, సారథియు, ♦ నంతమునొందె, శరాసనంబునుఁ దొరఁగె, హయంబులా తెగె, హీ ♦ తుఁడొకఁడైనను లేకపోయె, నే సరణినిశత్రులన్ గెడపఁ ♦ జాలుఁగుమారకుఁ డక్కటక్కటా చెరఁగొని బోనుఁగోనిడిన, ♦ సింహకిశోరకమైనతెప్పుగాకా!

(తెరలో) ఓపిమానచరులారా! మీరెల్లరుఁ బ్రసూనమాలికలఁగొని, సిద్ధముగనుండుఁడు!

ధర్మ:—ఆహా! యివి, వియచ్చరుల సంచారులగు సురలపలుకులు; కుమారవిజయసూచకములగునేమో (నిరాశతో) అయ్యయ్యో! యీ నిర్భాగ్యధర్మజున కంతటి యదృష్టమా!

(తెరలో) అద్భుతము! అద్భుతము!

ధర్మ:—(వినుచుండును)

(తెరలో)

గీ. నాఁడు, శశిరేఖను వివాహ ♦ మాఁడ, గోరి
పంతగించిన దుర్భర♦ బాహుబలులు
వెండియును, నేఁడు బరువెత్తు ♦ చుండిర హహ
స్వర్గమున ముక్తికాంత జేఁ ♦ పట్టుకొఱకు.

ధర్మ, ద్రౌప } హా! అభిమన్యుఁడా! (అని మూర్ఛపోవుదురు.)

ద్రౌప—(లేచి) హా! సుభద్రా! నీవి రంపకోతకెట్లు జీవింతువు, ఓయుత్తర, శశిరేఖబాలా! మీలో నొక్కరైన సద్భావము కలిగి యుండరాదా! కట్టా! కుమారా! నీమొగము ప్రభవమునకేలజాలి లేకపోవలె (దుఃఖించును.)

(అనుబంధము 32)

ధర్మ:—(లేచి) హా! కిరీటికుమారా! అభిమన్యుఁడా! విరాటపుత్రీ గర్భపిండమా! యిఁకమాకుదిక్కెవ్వఁడు? అయ్యయ్యో! వంశోద్ధారకా! శిరీషకుసుమపేశలంబగు నీశరీరము, రిపుజనుగాఢ తీవ్రశరపాతంబుల కెట్లోర్చెనో, కటా! అభిమన్యుఁడా! వయోమాత్రాభిమన్యు సదృశుఁడవు నీవేలపడితివి? అయ్యో! సుభద్రాపుత్రుఁడా! రథాశ్వసూత కేతనంబులుఁ దునుమఁబడియు, నాప్ర ప్రాణముల సైతమర్పించితివా? తండ్రీ! బ్రతికియున్నంతవఱకు నిన్నుఁ దలంచి కృశించునట్లు విధి మాయలికమున లిఖించెనా! సుభద్రార్జునాంకపీఠముల నలరారెడి నీవు, రణస్థల మేదోమాంసములపైఁ బడియుంటివా? మరణకాలమునందు నీవారెవ్వరును సమీపమున లేక, యేమనిచింతించితివో; యెవరిని బిలిచితివో!

దుర్మార్గుఁడను, పుత్రఘాతుఁడను నన్నేమని తలఁచెదవో! అయ్యో యెంత విపరీతము కలిగెను, పుట్టినప్పటినుండియు దురంతదుఃఖములచేఁ గృశించెడి, యీనా మొండితనువున కంతమెప్పటికో తెలియదు. తానను భవించుటయే కాక, తల్లికి, భార్యకు, సోదరులకు సైతముఁ బడరానియిడుములందఁజేయు నీపాతకునకు సద్గతికలదా! అయ్యో! సంశప్తకారణ్యముదహించి నాకెఱిఁగింపవచ్చెడి పార్థకృష్ణులఁ నెట్లుతిలకింతు, చేతులారకుమారుని వధింపఁబంపిన కలుషాత్ముడనైతినను ఘోరవార్తనెట్లెఱిఁగింతు, కటకటా! సుభద్రార్జునులారా! పుత్రశోకాగ్ని నెట్లోర్వఁగలరు, దుస్సలవిధవయగునని కరుణించివాడగర్భమున విడచినందులకా! యీవిపర్యాసమునకుఁ గారణభూతుఁడవైతివి సైంధవుఁడా! ఛీ! ఛీ! పరమకిరాతుఁడా నిన్నెమొనర్చిన నేమిపాపము, శిశుహంతకా! అలుకజనింపదు కాని నేనేవిధ్యానిన నిన్నురక్షించువాఁడుండునా! కడునీచసేవకుఁడైన నిట్టినీచమున కొడిగట్టునా!

సేవ:—(ప్రవేశించి) దేవా కృష్ణార్జునులు వచ్చుచున్నారు.

ధర్మ:—హా! వత్స! అభిమన్యుఁడా (అని నేలవ్రాలును.)

ద్రౌప:—(లేచి దుఃఖమున నిష్క్రమించును)

(ప్రవేశము కృష్ణార్జునులు.)

అర్జు:—కృష్ణా! ఇప్పటికైన గూఢమైనదా.

గీ. గురుఁడుపన్నిన తమ్మిమొ • గ్గరముఁ జొచ్చి
రణమొనర్పఁ గుమారు ధ • ర్మజుఁడు పంపె
కటకటా! దానిఁజించుట • కాని వెనుక
దిరిగివచ్చు టెఱుంగక • తెరలెనచట. (అనిదుఃఖించును.)

కృష్ణ:—అర్జునా! ఏల శోకింతువు. క్షత్రియ కుమారులకు రణమరణ మేకదా యుచితము. మఱియు బహువురం బరిమార్చి, ద్రోణాది యోధవర్యుల నల్లకల్లోలమొనర్చి, కర్ణాదుల వెన్నుఁగాంచి, కాల వశమునఁ బడిన దిగంత వ్యాప్తపరిశుభ్ర కీర్తిదుఁడగు తనయునకై నీవంటివాఁడు వగవఁజనునా? యూరడిల్లుము. నాకు మాత్రము దుఃఖములేదా! నీ తనయుఁడు నా మేనల్లుఁడుఁగాఁడా! ధైర్యము వహించి యేడ్చియేడ్చి ప్రాణములు శోషిల్లిపడియున్న యుధిష్ఠిరుగతి విచారింపుము.

అర్జు:—కేశవా! వాసుదేవా!

గీ. వలసియుండిన మనలఁ గా ♦ పాడుశోకము
శాలిస్త్రైన కుమారునిఁ ♦ గోలుపోయి
మొండిప్రాణ యిట్లు జీవించి ♦ యుండఁగలను
వలసి యుద్ధము వలదన్న ♦ విన్నంబు వలసె.

హా! హా! తండ్రీ! అభిమన్యుఁడా! సాయంకాల సమయమున యుద్ధముఁ జాలించి శిబిరమునకేగిన నుంగరమెనసి నగుచు నెదురుగావచ్చి మృదుకరంబుల నన్నెవ్వరు కౌఁగిలింతురో! ఇంతవరకు పాలుగుము తని తెలియనైతిగా కుమారా! సౌభద్రా! నేంతెమ కోమలము నువ్వింపుగు నీ జనయిత్రి కెంపకోత ఘటించిపోతివా! అయ్యో! యీజన్మమున నిన్నుఁ గనఁజాలు భాగ్యమంతరించెనా! (తనకు నిలో) ఓసి సవతా! ఇంటటి ఘోరముచ తొడిఁగట్టిన మహాపాతకి వైనఁటరా!

ధర్మ:—(లేచి దుఃఖముతో)

మ. వనజాక్షుండును, నీవు శ్రాతవులఁ జం ♦ పంబోవ నాచార్య భం
డనమున్ సైపఁగలేక నీ కొమరునన్ ♦ గావంగఁబంపించి, పెన్
వనటన్ మునిచిన పుత్రఘాతుకుఁడు డు ♦ ష్పాత్మురుండు నాబుద్ధిపో
యినమూర్ఖుండు ఖలుండు బాలికియు ఏఁ ♦ డేచంపు మోఘల్గునా.

అర్జు.—హా! ధర్మరాజా! ఎంతపనిఁ జేసితివయ్యా [దుఃఖించి] భీము నకుల సహదేవ దుష్టద్యుమ్నాదు లెల్లరుండఁ గుమారు నొక్కనే యెట్లు పంపితి వగ్రజా!

ధర్మ:—భీమాదుల సాయమంపితి గాని మార్గమున సైంధవుఁడరి కట్టుటచే నింత మూడినది.

అర్జు:—[సైంధవు నుద్దేశించి] ఓరీ! సైంధవచండాలా! ఎంతపనిఁ జేసితివిరా! [కోపమున]

చ. శరణని ధర్మరాజపద ♦ సన్నిధిఁ జేరి నుతింపకున్న నీ
మురపరిపంథి యస్తమపడి ♦ బ్రోవఁబ్రతిజ్ఞ నొనర్పకున్నచో
దురితచరిత్ర నీ శిరముఁ ♦ దూల్చెదఁ సూర్యుఁడు గ్రుంకకుండ సం
గరమున నట్లుగానియెడ ♦ మారణమయ్యెద గాండివంబుతోన్.

కృష్ణ:—అర్జునా! ఏల యిట్టి దారుణ ప్రతిజ్ఞ కుంభసంభవ రాధే యాది వీరవర పరివేష్టితుఁడగు సైంధవుఁ దుంచుట యలంతి కార్య మని తలంచితివా వెనుకముందాలోచింపవైతివే.

అర్జు:—బావా! పిరికిమందు పోయకుము. నీ దయయుండవలెఁ గాని క్షత్రియుఁడఁగానా!

కృష్ణ:—సరియే మిగిలినదాని కేమి ఇఁక నరిగి నీవీ రేయి పాశుపతాస్త్ర సిద్ధిఁగాంచుము నేనేగి సుభద్ర నూరడించెద సైంధవవధావిధానమే

కాక, పదునుర నొక బాలకునిపై కనిపిన వారిపైఁ గల క్రోధము
ను దీర్చుకొనవచ్చును.

అర్జు:—చిత్తము. [తెరపడును.]

7-వ రంగము.

[ప్రవేశము-దుర్యోధనుని భటుఁడు.]

1. భటు:—ధర్మమే జయము! ధర్మమే జయము.

2. భటు:—[ప్రవేశము] ఏమా ధర్మము? ఏమా జయము?

1. భటు:—ఏమున్నది. ధర్మరాజబద్ధమాడుట పాపము. అది గాదు మన
జయము మనసార్వభౌముఁ డల్లాడింపలేమ గాన నది జయము.

2. భటు:—ధర్మరా జన్నృతమాడిన దేది?

1. భటు:—సైంధవ వధానంతరమున ద్రోణాచార్య విధ్వంభణ
మున కాగలేక కృష్ణార్జునభీమాదులు పట్టుపట్టి "అశ్వత్థామచచ్చె"
నని ధర్మనందనునిచేఁ జెప్పలుంగునఁ బలికింప నది యాలించి,
కుంభసంభవుఁడు మరణించె నంతి పాండవపక్ష పాలితుఁడు దుష్ట
ద్యుమ్నుఁడా శవకంఠము గోసె నది వీక్షించి మనఁ గాంగేయులు
మిన్నకుండిరి. ఇంతకన్న నేమి కావలయు?

2. భటు:—అది యేసందర్భమో యైయుండును. లేక, ధర్మజవేషధా
రియగు కామస్వరూప కంఠస్వరమైయుండును. అంతియు కాని,
యుధిష్ఠిరుఁ డసత్యమాడుట యీ యుగమున వినము. కానిచో
నీయుద్ధమేల? యీ రాజలోక వినాశనమేల? మహాత్ములగు
భీష్మద్రోణుల కీ పాట్లేల?

[తెరలో] ఓరోరి! పాండవహతకులారా! గురుద్రోహులారా! మగంటిమిఁ గల ధీరులేని, భండనముఁ దొలంగిపోకుఁడు.

1. భటు:—అశ్వత్థామకాఁబోలు. పితృమారకులపై విజృంభించుచున్నవాఁడు. మనమరుగుదము రమ్ము.

(ఇరువురు నిష్క్రమింప తెరయెత్తబడును.)

8-వ రంగము.

సాత్య:—(ప్రవేశించుచు)

ఉ. ఎంతటిపాపకర్ముఁడొ ♦ నెంతటిమూర్ఖజనుండొ, నెంతదు
శ్చింతనఁగల్గువాఁడొ యిటు ♦ చేయుట సెల్లెనొ? మొత్తురోక్కొభూ
కాంతులు చచ్చియున్న ♦ గురుకంఠముఁ బౌరుషమంచుఁగోయుటే
సంతసమాయెనె? ధర్మజుఁడు ♦ సైచునె : యియ్యదివిన్న పార్థుఁడా.

ప్రళయకాలమార్తాండు ననుకరించు కుంభయోనిపుత్రుఁడు నీయీ యధర్మప్రవర్తనకు మిన్నకుండునా? యెన్నటికైన పగ సాధించుతీరుఁగాక. ఛీ! ఛీ! క్షత్రియాన్వయమున జన్మించి, న్యాయవిదులగు పాండవులకు మఱఁదివై, ద్రుపదకులంబునకు నలుపొనగూర్చిన నీయట్టి దుర్వాచారు నేమి చేసిన నేమి పాపము.

[తెరలో నుంటలు పెద్ద చప్పుడు.]

భీము:—(దుష్టద్యుమ్నునితో పటాక్షేపముగఁ బ్రవేశించి)

గీ. భుజబలంబున నరివర్గ ♦ ములఁ జయింప
వలయు లేకున్నఁ జచ్చి పో ♦ వలయు, సంగ
రమ్ము నందాతెకాని, శ ♦ రణనఁ దగునె?
ద్రోహులగు వారలదిక్షత్రి ♦ యోచితంబె?

[దుష్టద్యుమ్నునితో] గురుకుమార ప్రయోగ నారాయణాస్త్ర జ్వాల లేమొనరించునో చూచెదము గాక [చేయుపయికెత్తి] ఓ సేనలారా! సేనానాయకులారా! తృణీకృత సకలాస్త్రుఁడగు భీమసేనుఁ డరుదెంచుచున్నవాఁడు. వెరవకుఁడు. వెరవకుఁడు. ఓ ధర్మనందనా! ఓ యర్జునా! యదునందను ప్రేరేపణమున మీరు నమస్కరింపకుఁడు [సాత్యకితో] సాత్యకీ! గతజలసేతుబంధన మేల? రాఁదలఁచితి వేని నీవును రమ్ము. [అని వెళ్ళఁబోవుచుండ]

ధర్మ:—(తత్తరపాటుతో నెదుర్పడి)

గీ. పారిపొమ్మయ్య! సాత్యకీ ♦ పాఱిపొమ్ము
ద్రుపదనందన ♦ యింద్రపుత్రకము పొమ్ము
యెవ్వరము మేము నేఁటితోఁ ♦ జావగలము
పాపమెన్నటికిని రూపు ♦ మాపకున్నె?

(అంతట నటు నిటుఁ ద్రోయును)

కృష్ణు:—(అర్జునునితోఁ బ్రవేశించుచు) ఓయుధిష్ఠిరా! జడియకుము. వాయునందను బలాత్కరించియైనఁ జేతులు జోడింపింతము, అంతతో నస్త్రజ్వాలలుఁ జల్లారును. నారాయణాస్త్రమునకు నమస్కారమే ప్రతివిధానము. అర్జునా! రమ్ము! భీమునిఁ బట్టుకొనుము, అస్త్రజ్వాలలప్పుడే సమీపించుచున్నవి [అని కృష్ణార్జున సాత్యకులు బలవంతముగ ముకుళింపించుచుందురు. ధర్మరాజు భీముని బ్రతిమాలుచున్నట్లు నటించును. దుష్టద్యుమ్నుఁడు, పౌరుషముతో నిరసించినట్లు పెడమోమైయుండును. భీముఁడు వారినందఱి నీడ్చుకొని పోవుచున్నట్లు నటించును. తెరపడును.]

[తెరలో]

చ. బలముసఁ, దుస్ససేను మెడఁ ♦ బట్టి వధింపఁగ నేగుచుండె, ను
మ్మలికముగల్గు భీముఁడభి ♦ మానము సుంతయులేదె మీకు? బొ
మ్మలవలెఁ బ్రక్కప్రక్కలనె ♦ మ్రాన్పడిచూచెద రేలభూభుజుల్
గలఁగెద వేల? కర్ణ! భుజ ♦ గర్వపరాక్రమమేమి యయ్యెనో.

[తెర యెత్తఁబడును.]

---

9 వ రంగము.

[భీముఁడు, దుశ్శాసనుని మెడఁబట్టి ముందునకు నెట్టి పట్టుకొని]

భీము:—ఓరీ! కురుకులచండాలా! దుశ్శాసనహతకా!

సీ. త్రాటిచేననుఁగట్టి ♦ నీటఁద్రోసిననాటి
సంగసం బిపుడెందు ♦ సమసిపోయె?
విసముఁద్రావించి చం ♦ పింప యత్నించిన
యూహ లేమూలల ♦ నొదిగియుండె?
కేరుచు ద్రౌపదీ ♦ కేశాంబరాకర్ష
ణపు ధైర్యమెయ్యెడ ♦ నాశమయ్యె?
సంధికంపిన కృష్ణుఁ ♦ బంధింప నెంచిన
మగతనం బేకేవ ♦ మంటఁగలిసెఁ?

గీ. వెనుకముందుఁ దలంపక ♦ విఱ్ఱవీగు
చెనటు లెన్నటికేని న ♦ శింతురంచుఁ
దెలియవైతివె? యిపుడేనిఁ ♦ దెలిసికొమ్ము
క్షణములో నంతరించు నీ జన్మమింక!

[అని నేలపైఁ బడవైచి, రొమ్మపైఁగూర్చుండి]

(తెరలోఁ జూచుచు) ఓరోరి! యాగర్భశాత్రవా! దుర్యోధన పశువా! ఓరీ! సూతాధమా! ఓ రాజచక్రిమా! నాటి సభామధ్యమున, వాగ్విజృంభణ మాత్రమునఁ బ్రతిజ్ఞఁజేసిన భీమవ్యాఘ్రోదగ్రము నే దది నెరవేర్చుకొనుచుండెద: మీరెల్లరుఁ జూతురుగాక! మగవాఁడెవ్వఁడేని, యడ్డుపడఁదలంచిన, సత్వరము వచ్చుఁగాక. [అని దుశ్శాసనుని వక్షముపై గదచేఁగొట్టి రక్తము ద్రావుచు, దిక్కుల దిలకించుట నటించుచుండఁ దెరపడును.

10-వ రంగము.

(ప్రవేశము—శల్యుఁడు రథసారథి వేషమున)

శల్యు:—ఔరా! ఈ దుర్యోధనుఁడు మాసవృత్తిచే నన్నుఁ దనవానినిగాఁ జేసికొనుటయేఁగాక, సూతకుల సంజాతుఁడగు కర్ణునకుఁ సారథిఁగా నియమించెగా! వెలవచ్చినదోఁ గులసతినేని విక్రయించుకొనెడి యంగదేశమునకు రాజగు నితఁడు రథియగుటయు, నేను తేరుఁ దోలుటయునా? ఎంత నీచము, ఎంత దైన్యము, ఎంత నిష్ప్రాసము, ఇప్పుడేమి సేయుదు. (కొంచెమాఁగి) యుయుత్సునితోఁ బాటు నేనును జని ధర్మరాజాదులఁ గలియుదునా? (ఆలోచించి) కాదు. అజాతశత్రుఁ డానాఁడు నన్నుం గని "సమయము వచ్చినప్పుడించుక దయఁజూపుదువుగాక" యని వచించియుండెఁ గాన, రథము నడపుటకు మున్నే, రాధేయునకు నిరుత్సాహముఁ గలిగించి, పిమ్మట రథము నస్తవ్యస్తముగ నడపుచు, శర లక్ష్యము మార్పడఁజేయుచు, విజయునకు సహాయ మొనరించెద; నిది యటుండఁగాక, యితఁడు బ్రాహ్మణ వేషమునఁ బరశురామునినొద్ద

విలువిద్య నేర్చునపు డమ్మహాత్ముఁడు నిజ మెఱింగి కుపితుఁడై, "నీ యస్త్రములు సమయమునకుఁ స్మృతిఁ దప్పుఁగాక" యని శపించు టొకటియు, జన్నపుటావుపై బఱపిన బాణప్రహారముకుఁ గనలి, దాని యజమాని యగు భూసురవర్యుఁడు, "రణమునఁ నీ రథ చక్రములు భూమిలో దిగఁబడుఁగాత" యని యాజ్ఞాపించు టయు, మఱింత యుపకరించును గాక. నాగాస్త్రముఁ గలదుకదా యని యువ్విళ్ళూరుచున్నవాఁడు కాఁబోలు! కాళీయమర్దనుఁడగు శ్రీకృష్ణుఁడు పార్థసారథియై యుండఁడా! యీ శల్యుఁడు మనశ్శల్యమై వేధింపకుండునా! కానిమ్ము! నేనరిగి రథము నాయత్తపరచిన సంగతి రాధేయునకుఁ గబురంపెద. [అని పోవుచుండ]

కర్ణ:—(ఎదురుగావచ్చి) ఓహో! మద్రభూపాలా! ఏమి నీసాహ్లాదము! ఏమి నా యానందము!

చ. చతురుఁడవీవు యుద్ధమున, ♦ సర్వవిధంబుల నేను సాహసాం
చిత భుజశౌర్య విక్రమ వి ♦ శేషవశీకృతనైపుఁడన్, దివ
స్పతినగు దేను ; మాతలికి ♦ సామ్యమువత్తువు నీవు ; గాన, ని
క్కతమునఁ బార్థుఁ దునిమి ♦ క్ష్మాపతి పెంచిన యప్పుదీర్చెదన్.

శల్యు:—రాధేయా! ఏమంటివి! నీ వింద్రుఁడవును, నేను మాతలియునా! నేను మాతలినో, యంత కెక్కుడుగనో కాఁగలనుగాని నీ విందప్రసముఁడ వగుట మాత్రము కల్ల. ఏటికీ సంతోషము.

కర్ణ:—పోనిమ్ము! కృష్ణార్జునులకైన పోలమా?

శల్యు:—తృణీకృతాఖిల జగజ్జాలురగు పార్థకృష్ణులకు మనమా సాటి వచ్చుట!

కర్ణు:—[స్వ] ఇతఁ డేకతముననో, నాకు సారథియై, నిరుత్సాహము గొలుపుచున్నాఁడు. ముం దేయపకార మొనరించునో? (ప్రి) మద్రేశ్వరా! నీవంటివాఁ డిట్లనఁ జెల్లునా? విశ్వాసపాత్రుఁడవని నమ్మి సుయోధన చక్రవర్తి నా రథ చోదకత్వమునకు నిన్ను నియోగింప సమ్మతించి, యిప్పు డీ విధమునఁ బగతురఁ బొగడు టుచితమా?

శల్యు:—ఉచితా నుచితములు స్పష్టా నాకనుం డెలియును.

కర్ణు:—తెలిసియుండిన నిట్లేటికంటివి?

శల్యు:—యథార్థము వచించుట తప్పగునా? యుక్తాయుక్త, కార్యాకార్య, సమయాసమయము లెఱింగించుట సారథిధర్మముఁ గానఁ జెప్పితి. వినిన వినుము, లేకున్న నశ్వుని చేతిలో మడియుము. నాకేటికి!

కర్ణు:—ఛీ! ఛీ! శల్యా! అన్నృతి మనఃపోనినది విప్రశాపము వన్నె నే! ఏల మతిచెడి మాటలాడుచుంటివి? కులాచారమున సారా యిద్రావితివా? లేక నిశ్చయముగ నపకారివి కానుంటివా?

శల్యు:—రథికుఁడనగుటకు మాఱుగ సారథ్యమైన నాకు, సూతునిచే "సారాయిఁ ద్రావితివా" యని యనిపించుకొనుట లెక్కలోనిదికాదు. మఱియుఁ "అపకారివి కానుంటివా" యంటివి, నీకుఁ గల విప్రశాపముల మరచితివా? అపకృతి వేఱెవరు కావింప వలయు.

కర్ణు:—ఛీ! నీతో నేమి. ఇష్టపడితివేని రథముఁ దోలుము లేదా నాకరవాలంబున కెరగాక తొలఁగుము [తెరలో నిగూపించుచు] ఓ సేనలారా! ఓ సేనాధిపతులారా! వినుండు. వినుండు.

గీ. కృష్ణుఁడెందుండె? పర్జునుఁ • డెందుఁ గలఁడు
కలరె పటపాండవులు • నాకుఁ దెలిపి రేని
కాన్కగా మీకు మితిలేని కనకమొసఁగి
పార్థులను జంపి చెండాడు • వాఁడ నేఁడు.

శల్యు:—రాధేయా "భక్తిలేనిపూజ పత్రిచే" టనునట్లు అపాత్రిదానములో నేమి ఫలము? పార్థకృష్ణుల నొకరు చూపింప నేల? గాండీవనిర్ముక్త తీవ్రనారాచ పరంపరయు, వియుత్తాల విరాజమానకపిధ్వజమునుఁ దెలియఁ జేయదా? సమువ్వ మరద మెక్కుము. ధర్మజానుజుడకోనుము. (ఇద్దరు నిష్క్రమింతురు.)

11-వ రంగము.



(తెర యెత్తఁగ ధర్మజుఁడు)

ధర్మ:—[సంతోషముతో] ఆహా! నిసితాసగముల నా శరీరము వ్రక్కలించుట నేగాక, నిష్ఠురోక్తులచే మానసమునుఁ గూడఁ గలగించి కవలనొప్పించి, భీమసేనుని నాల్కగోయ యత్నించిన కర్ణుని రూపుమాపి, కృష్ణార్జును లదుగో వచ్చుచున్నారు.

[కృష్ణార్జునులు ప్రవేశించుచుండ]

ధర్మ:—[ఎదురుగాఁబోయి] తమ్ముఁడా! రమ్ము! ఎంత కాలమునకు కర్ణుని దునిమి నాకానంద ముదయింపఁ జేసితివి?

(అని కౌఁగిలించును.)

కృష్ణ:—యుధిష్ఠిర మహారాజా! నేపటితో నీ యీ మనోరథ మీడేరును.

ధర్మ:—(తమ్మునివదలి, వెల్లబోయి) కృష్ణా! ఇంకను నతఁడు మడియలేదా?

అర్జు:—అగ్రజా! క్షమింపుము.

చ. కరము వరప్రసాదివలె ♦ కర్ణుఁడు రేఁచుచునుండె నేటి సం
గరమునఁ గాన, రోషకడ ♦ కాలుని పోలికిఁ జేరి, నే యుధి
ష్ఠిరునకు నాదరూడనని ♦ చెప్పఁగొనంగలవాఁడ నిప్పుడే
కురకుమానుమయ్య, యనుఁ ♦ గొంగతిఁ జూడఁగదయ్య! యగ్రజా.

ధర్మ:—ఇంకను మగబీరములాడవేల? కర్ణుఁడు నీచేఁ జచ్చుటయు, నీవాతని జంపుటయుఁ గల్ల, నీకు సారథియగుటచే, వాసుదేవుని గౌరవమునకు ద్రోహముఁ గళంకము కలిగినది. వరప్రసాదియగుఁ గాక. ప్రదాతియగుఁ గాక? క్షత్రియకుమారులకు ఔక్కుమా ?

చ. అలుక జనింపదెంతయు మ ♦ హాత్మని సంకట మెంచమాయున
న్నలమి కృపానిపుఁ జేయు సమ ♦ యంబున నైన సుయోధనాది దా
యలపయిఁ గాక యున్న సమ ♦ గానిని నిస్ బ్రీతిమారా నేల? ని
స్తులతరసత్యవాక్యనిర ♦ తుండగు ధర్మసుతుండు నెమ్మెయిన్.

జగదేకధనుర్ధరులగు భీష్మద్రోణులఁ గృష్ణసహాయమున జయించితివికాని, నిజభుజవీర్య ప్రతాపమున గెలిచితివా! సిగ్గువేక నాయెదుటి కెట్లు వచ్చితివి! వచ్చితివిపో. వెండియుఁ బ్రతిజ్ఞసేయుట కేల లజ్జింపవు?

కృష్ణ:—ధర్మనందనా! చెప్పుట యెంత సుకరమో, చేయుటయంత దుష్కరము. వివిధాస్త్ర ధురంధరుఁడగు కర్ణుని ద్రుంచుటయనసామాన్యమా? నేఁడు నాకంటికి సైతము మిక్కిలి తేజశ్శాలిగనే పొడగట్టుచున్నవాఁడు నొవ్వనాడకుము. భాస్కరుఁడెన్నఁడు నడునింగినేయుండునా?

ధర్మ:—దేవా! నీవు వేయి సెలవిమ్ము; ఈతఁడాతని నీవిధమున జయిం పనోపఁడు ఇంకొక మార్గమున సాధించునేమో తెలియదు.

కృష్ణు:—అది యెద్ది?

ధర్మ:—

చ. రణమయి యుష్మనుండు రిపు ♦ రాజికిజంకుటకంటె దానె సా
రణమయి గాండివంబు సమ ♦ రంబొనరింపఁగ నీకొసంగినన్
బృథ్వి చలింప శత్రునిచయేంధనముల్ దహియింపఁ జాలు దీ
విధమున గర్జుఁడిగ్గి విను ♦ వీరసురల్ నిను సంస్తుతింపఁగన్.

అర్జు:—(కోపముతో) కృష్ణా! ఇందుల కేమందువు?

ఉ. ఇంతకుమున్ను దీనికిను నను ♦ నేగతిఁబోరినఁగాని స్వచి ర
వ్వంత చలింపనైతి నిపు ♦ డాడినపల్కు దహించుచుండె నా
స్వాంతము; గాండివంబొరుల ♦ కిర్పణచేయుమటన్న వాని సా
ధ్యంతము వ్యంతుసంచునుఁ బ్ర ♦ తిజ్ఞనొనర్చితిగానఁ ద్రుంచెదన్.

[అని బాణము సంధింపఁబోవ]

కృష్ణు:—ఆ! ఆ! పార్థా! ఇది యేమి వెఱ్ఱి! ధర్మరాజుఁడు కర్ణుఁడుగాఁ దోఁచుచుండెనా? లేక, గర్వావేశమునయ్యెనా? సకలజగత్స్తుత్యమాన మానసీయ సత్యవ్రతాచార పరాయణుఁడు వదాన్యశిరోభూషణుఁడు మహానుభావుఁడగు నజాతశత్రుఁడు స్వపరాభవానల దందహ్యమానమానసుఁడై పలికిన పల్కుల కాగ్రహపడుట, యెంత శోచనీయము; ఎంత యవివేకము. నీవరప్రతిజ్ఞా నిర్వాహణము, విరోధులయెడ జరుగఁదగుంగాని, స్వజనముపై విజృంభించుట న్యాయమా? ఇదియునుం గాక చంపుటకంటెఁ జంపుమనని పంతగిం

చుటనేమి యెక్కుడు దోషము. అందుచే నగ్రజుఁ బొరిఁగొన్న మహాపాతకమునకుఁ బాల్పడితివి. ఇఁకఁ జాలింపుము.

ధర్మ:—వాసుదేవా! వారింపనేటికి? "కర్ణునకుఁ జంకిన పార్థుఁడు ధర్మజునివధించె" నను కీర్తి నార్జింపనిమ్ము.

అర్జు:—కృష్ణా! నేనేమపచారమొనర్చితిని, నాకాత్మకమిాతగులకి మ్మని వచించె? ద్రౌపదీపరాభవ కారణుండనా? జననీ సమేత సోదరాహృదయ సంతాపాను సంధానుఁడనా? అభిమన్యుకుమార మారకుఁడనా? నామనశాత్రి క్షత్రియకుల సంభూతుఁడనా? జయాపజయంబులు దైవాధీనములనియు జీఁకటిపోయి వెన్నెలవచ్చుననియుఁ దెలియఁడా!

కృష్ణు:—అర్జునా! నేనెవ్వండనో, రణప్రారంభకాలమునఁ గుర్తించియు పొరబడుచుంటివే! ఇంకనీయుద్యమముఁ వీడి యీపాతక కారణంబునకు ధర్మజుపాదములపైఁబడి క్షమింపఁ బ్రార్థింపుము. లేదయేని నన్ను ద్వారకకుఁ బొమ్మనుము.

ధర్మ:—అర్జునా! నీవెత్తిపొడవనేల, మిామిామనస్సంక్షోభములకెల్ల నేనేకారణుండనని యెఱుఁగనా! అయిననుఁ జావుగాకున్నయది గోమి సేయుదు.

అర్జు:—ఆహా! దుస్సహము! దుస్సహము! (అనిధర్మరాజుకాళ్ళపైఁబడి)

శా. అన్నా! కొంచెపు బుద్ధినైయులుల నీయుందాగ్రహంబూనితిన్
నన్నుస్సప్పతుమించి క్రోపుము కృపన్ ♦ నాపల్కులాలించి, లే
కున్నన్ నీపదసన్నిధానమునఁ బా ♦ యున్ క్రీడిప్రాణమ్ములీ
వెన్నెంచున్, దివమున్ గ్రహంబులును నీ♦విశ్వంబునున్ సాక్షిగాన్.

ధర్మ:—(లేవనెత్తి) తమ్ముఁడా! కిరీటి! విషఘటికా ప్రభావమునకు వెరపేటికి; నా పల్కులు నీమది నుంచకుము. కర్ణుఁడు నన్నుఁ బరచిన పాట్లచేఁ జలించిన మనస్సు కలవాఁడనైతిని.

కృష్ణు:—ఫల్గునా! తలయెత్తి మీయన్నగారి ప్రసన్నవదన మీక్షింపుము.

అర్జు:—(తలయెత్తి) అగ్రజా మన్నింపుము.

కృష్ణు:—బావలారా! నా యదృష్టమున మీరిర్వురు స్వస్థులైతిరి. ఇకఁ గర్తవ్యమాలోచింపుఁడు!

ధర్మ:—బావా! మహానుభావా! ఆలోచించుటకేమున్నయది.

గీ. సకలభువన ప్రశంస ప్ర ♦ శస్తమైన
నీయపారకృపావీక్ష ♦ ణాయుధమున
విజయుఁడనిలోనఁ గర్ణుని ♦ పీచమడఁచి
నాకు సంతసమునుఁ గూర్చుఁ ♦ గాక; కృష్ణ!

[అని ధర్మరాజు చేతులు పయికెత్తి దీవించుచుండుట నటించును. తెరపడును.]

12-వ రంగము.

[తెరయెత్తఁగా రథచక్రము భూమిలో దిగబడ నెత్తుకొను కర్ణుఁడు, చంపుమని యర్జును బురికొల్పు కృష్ణుఁడును ముక్కుపై వ్రేలిడికొని యాశ్చర్యమునఁజూచు శల్యుఁడును, యుద్ధభూమిలోఁ బ్రవేశము.]

కర్ణు:—[స్వ] ఆహా! ఇదియేమి విపరీతము! సకల చరాచరంబులతోఁ బుడమి మొగయుచున్నదికాని, రథాంగము వీసమేనిఁ గదలకు

న్నదే! ఇంతకుఁ గాలమాసన్నమైనట్లు తోఁచుచున్నది! అయిన మరలఁ బ్రయత్నించెద [అని చక్రము నెత్తుట నటించుచుండును.]

అర్జు:—కర్ణా! కాలహరణమగుచున్నది. రణమొనర్చెదవా? తొలఁగిపోయెదవా?

కర్ణు:—అర్జునా! ముహూర్తమాత్రము శరసంధానమాపుము; జంకి పలికితినని తలంపకుము. రథమునందొకరును, ధరయందొకరును, నిలిచి, యుద్ధమొనరించుట పాడికాదు! రణధర్మముగా పెద్దలంగీకరింపరు.

కృష్ణు:—శత్రుజనమారణ ధర్మవేత్తలు నీ యిచ్చవచ్చినట్లు నటింతురా! రణచట్టము తెలుఁగనివారము కాము. సమయము దొరికినపుడే రిపుమస్తకముఁ ద్రుంపవలయును, నిట్టిదియే క్షాత్రధర్మము. నీ వేపాటి న్యాయము నెఱింగితివి? కుంతీసమేతముగఁ బాండవపంచకమును లక్కయింటనిడి యర్ధరాత్రమునఁ జిచ్చుముట్టించుట ధర్మమా! మయసభాప్రాప్తికి సహింపలేక, మాయాద్యూతవినోదంబున నసహాయుఁడగు ధర్మజువంచించుట ధర్మమా; నిండు సభామధ్యంబున, ద్రౌపదిని బరాభవించుట ధర్మమా? ప్రవాసపాండవకుటీరమునకు సైంధవునంపుట ధర్మమా? ఒక్క కుమారునిపైకి, పదిమంది రథికుల నేకకాలమునఁ బంపుట ధర్మమా? నిరాయుధుఁడును, సత్యసంధుఁడును నగు యమాత్మజు బాధించుట ధర్మమా? సిగ్గులేక ధర్మముమాటఁ దలపెట్టెదవేల!

కర్ణు:—కృష్ణా! వ్యర్థపుఁ బ్రశంసలతో నేమిపని? మీరునుఁ గ్రిందికి దిగుండు, గదాయుద్ధమొనరింతుము.

శల్యు:—కర్ణా! యీ గదాయుద్ధప్రవీణమున భీముఁడూరకుండఁడు సుమా! ఏల చేతఁగాని పని కియ్యకొందువు. నేనుఁగూడ సాయపడియెదఁ జక్రమెత్తుకొమ్ము.

కర్ణు:—(స్వ) కట్టా! యీ దుర్మార్గుఁ దూరకుండఁడుకద! (చక్రము నెత్తుట నటించి) ఓ సుయోధనసార్వభౌమా! నాచేనైనంత యుపకార మొనరించితి దైవప్రాతికూల్యత కేమి సేయఁగలను. మన్నింపుము.

(తెరలో) ఓ యాచార్యకుమారా! మీ మీ యంతఃకలహములు స్వామి కార్యనిర్వహణమునకు దైన యెడఁబాయఁ దగదా సంగరమున సంకటపడు కర్ణునిగాంచియు నూరకుండుట తగవా!

కృష్ణు:—(జనాంతికముగా) అర్జునా! రారాజు, గురుకుమారుని కర్ణ సాహాయ్యమునకంపుచున్నవాఁడు. ఈ కర్ణాశ్వత్థామల ప్రసంగము వినదగినది సుమా?

అశ్వ:—(ప్రవేశించి) ఓయీ! రాధేయా?

ఉ. నీవరదస్త్ర మెత్తుకొన ♦ నేరకఁగుందెడువేళఁ, బ్రాహ్మణుం
జావుఘటిల్లునంచు, తుది ♦ సందియమంది నృపుండు పంప, నిక్
గావఁగవచ్చినాఁడ కడ ♦ గాంచ జనుమేనుజయించి సర్జునున్
ఈవసుదేవపుత్రు; ధర ♦ నీతుఁడు సంతసమందునంతటన్.

కర్ణు:—(విసిపించుకొనక చక్రము నెత్తుట నటించును)

(రథముమీఁది గదలాగికొనును)

అశ్వ:—ఏల శ్రమపడెదవు? కండకొవ్వుచే నార్జించిన బ్రాహ్మణ శాపము రిత్తయగునా? వీరల జయించుట నీచేనగునా? పొమ్ము విశ్రాంతిఁగైకొమ్ము.

కర్ణు:—(సగర్వముతో) గురుకుమారా! భయకంపితుఁడగు రాజు నిన్ననిపినను, నీచేఁ గావఁదలఁచువాఁడెవఁడు?

ఉ. స్వార్థపరేచ్ఛవీడి, యభి ♦ వందిత సద్యశమున్ గడింపఁ, బ్ర
త్యర్థులశీర్షముల్ దునుమ ♦ నాయతమై విలుఁబూను నాయెడన్
వ్యర్థపుబల్కు లేమిటికి ? ♦ బాపనిసాయము గోరుకంటె ని
ప్పార్థుని జంపలేక ధర ♦ పైఁబడెనే నది పౌరుషంబగున్.

అశ్వ:—కిందఁబడియు, మీఁదివాఁడనే యనునట్లు ఇప్పటికిని నీకుఁగల పట్టుదలకు సంతసించితి. సుయోధనునకు మేలొనరించుటయే నాతలంపు. కాని నిన్ను రక్షించుటకాదు. కానిమ్ము నీయనంతరమునందేవచ్చెదను లే. [నిష్క్రమించును.]

అర్జు:—రాధేయా ! ఇంకెంతతడవిట్లూరకుండుట ;

కర్ణు:—ఇంద్రనందనా ! గదాయుద్ధ మొనరింత మవతరింపుము !

కృష్ణు:—అర్జునా ! గదాలేదు, ఖడ్గమూలేదు, వాడిశరంబున వీని శిరముఁ దునుముము.

అర్జు:—(బాణము సంధించి కర్ణునిపై గురిసేయుచుండ, కృష్ణుఁడు పురికొల్పుచుండ తెరపడును.)

13-వ రంగము.

(ప్రవేశము-సుయోధనుని భటుఁడు.)

భటు:—ఆహా ! సార్వభౌమునకు కర్ణునిపైఁగల ప్రేమ దుశ్శాసనాదిసోదరులపై నయితములేదు కద. పాండవ మధ్యముచేఁ దెగటార్పఁబడిన రాధేయుమృత కళేబరముకడ కరగి, నెత్తుటదోఁగిన యతని ముఖముఁ దన యుత్తరీయమునఁ దుడిచి “ కర్ణుఁడా ” యనుటతక్క, మారుమాటాడలేని కుత్తుకబంటి దుఃఖమున లోలోపల నేమేమియో తలంచుకొనుచు, స్వామిభక్తి పరాయ

ణులగువారియెడఁ బ్రకటించు ప్రభుప్రేమ వెల్లడించి పిమ్మట, గదామాత్ర సహాయుఁడగుచు శ్యమంతపంచక మార్గమున నెయ్యెడకోపోయి యింకనురానున్న వార్తవిని హతశేషులుఁ వెతకిరికాని కనుపింపఁడయ్యె. కృష్ణపాండవులును నగ్గియేగిరని వింటిని యేమి కానున్నదో ఎయ్యది వినంబడునో! తెలియదు, కానిమ్ము. ఇంకను రక్షక త్రయము కలదుకద. విచారించినఁ బ్రయోజనమేమి? నేనును జనియెద. (నిష్క్రమించును.)

ద్వితీయ రంగము.

(కృష్ణపాండవులు, మడుగుగట్టునఁ గూర్చుండియుండ తెరయెత్తఁబడును)

కృష్ణు:—ధర్మనందనా! ఇంకను సందేహమేల! ఆతఁడు జలస్తంభన విద్యయం దసమానుఁడగుటచే, నీహ్రదంబునఁ దప్పక దాగియుండును. హలకులిశధ్వజ రేఖాంకితములగు నడుగుల జాడ తెలియుటలేదా!

భీము:—అట్లైన నేనిమడుగులోదిగి. సరోవరమునుఁ గలఁచు మత్తమాతంగము కరణి నల్ల కల్లోల మొనరించి వెలువరించెద.

కృష్ణు:—వలదు, వలదు. గీనికిని పాతాళగంగకును మార్గముకలదని విందుము.

భీము:—మనశ్శల్యాయమానములగు మెత్తిపొడుపులతోఁ బిలిచెదను అభిమానవంతుఁడు కద యతఁడు.

కృష్ణు:—నీవు కాదు. ధర్మరాజుచేఁ బిలపింతము (ధర్మరాజుతో) ధర్మనంధనా! పిలువుము.

ధర్మ:—ఓయీ! ధార్తరాష్ట్రాగ్రజా! సుయోధనా!

ఉ. చచ్చెను పత్తి సైన్యమునుఁ ♦ జచ్చిరి తమ్ములుఁ దత్తు మామలున్
జచ్చిరి రాజులెల్లరునుఁ జచ్చెఁ గౌరవనాశ వృత్తియున్
జచ్చె గురుక్షితీశ్వరుఁడు, న ♦ శించెను మామయు, నిప్పుడేని నే
నిచ్చెదఁ రాజ్యభాగము; ప్రగ ♦ హింపుము శస్త్ర లేచి రమ్మిఁకన్.

చెతుప్పుముదర్తి ముదద్గిలిధ గాథాంసు [illegible] లుకాడకుంట [illegible] స్య ంసయున నహాంచి, కనుపర్లం పంచనను సామంత న్యపాల మకుటమా గణప్రిభాసంభావిత పాదపీఠుఁడవై, హస్తిపుర సింహాసనాసీనుండవై [illegible] నీవు, నేఁడిట్లు గతిహీనుండవైతివిగదా! యేను విచారము [illegible]ంచుచున్నను, రణాస్త్రతను మిగిలియుంటి [illegible], బయలు వెడలుము. [illegible] [illegible] [illegible] మును [illegible] [illegible] [illegible] సింహకుమా.

భీమ:—ఓయీ! సమరంబున [illegible] [illegible]! నాకూపములోనుండి [illegible] [illegible]

ఉ. ఎవ్వని [illegible] ♦ హీనం[illegible] [illegible]
[illegible] ♦ [illegible]
యున్న [illegible] భీముఁడు ♦ [illegible] ప్రహారంబుఁ జేసి, న
[illegible], [illegible] ♦ [illegible] గవచ్చెను; నిమ్ముక్రమ్మిఁకన్.

అర్జు:—సుయోధనా! ఏల మొండిబాఱుఁ జచ్చెదవు? క్షత్రియోచితముగఁ బచ్చి [illegible], యుద్ధపరిణములు [illegible] జేయుము. లేచి రమ్ము! [illegible] పాండవులు నిన్ను విడుచుట యుబ[illegible]ము.

కృష్ణ:—సుయోధనా! సంధివచనప్రస్తావమున, బ్రతికినన్నాళ్ళు "రా రాజుననిపించుకొనవలయు"నని పలికిన పౌరుషవాక్యములఁ దలంపు ము దశదిగ్వ్యాప్తయశశ్చంద్రికా పరిశోభితకురుకుల సుధార్ణవో ద్భూతుఁడవు, ప్రాణభయంబున నీటడాగుట, యెంత నీచమౌ తలంపును "సంధిగావింపుమోయి సుయోధనా" యని నేనెంత చెప్పినను నామాట వినక, నేఁడు విచారించినఁ బ్రయోజనమేమి? లే! లేచిరమ్ము.

దుర్యో:—(మడుగులోనుండి) పాండుకుమారులారా! ధర్మనందనా! ఇంచుక విశ్రాంతిఁగైకొన నిందుఁబ్రవేశించితినిగాని, మీయప్రతా పములకు వెఱచికాదు మఱియు, సకలవైభవసారముఁ బుక్కి లించి యుమిసిన నాకేటికీయుద్ధము! ఏటికి రాజ్యము? నిశ్చలసుఖా వాసమునకై, తపస్సమాధిం బ్రవేశింపనుంటిఁగాన, సమస్త కళా విరహితమగు ధరాతలము మీరే యేలుకొండు!

ధర్మ:—నీచే భూదానముఁ గ్రహించుటకు మేము బ్రాహ్మణాన్వయ మున జనింపలేదు యుద్ధమొనరించి, జయించి నీవే యేలుకొ నుము రమ్ము.

దుర్యో:—ఆయుధములేని సహాయుఁడనున్నాఁడఁ గాచికొండు.

(అని మడుగులోనుండి వెలువడివచ్చి ఖడ్గముతో)

గీ. రథమును, కవచమును, కాల్బలముఁ ♦ బాయుధంబు
లేక రణమున విరోధిఁ ♦ డీకొనంగ
నొల్లనని సంశయించి నే ♦ నిట్టులుంటిఁ
గాని, జంకి వచించుట ♦ కాదు సుమ్ము.

ధర్మ:—రథ, కవచాదులు, లేవని శంకింపకుము! నీయిచ్చవచ్చిన యా యుధ మొసఁగెదము. మా యేవురిలో నెవ్వరి నెదుర్కొని జయించి నను, జయము నీపక్షమున నంగీకరింతుము.

దుర్యో:—ఆహా ! ధర్మజా ! నీసన్మార్గమునకు సంతోషించితిని. కవచము మాత్రమే గైకొనిమెద ! ఎవరినో యొకరిఁదలకొననేల ? చచ్చిన భీముని చేతఁ జాఁవవలయుఁ గెడపిన నతనినే గెడపవలయు.

భీము:—(సంతోషముతో) సహోదరులారా ! అర్జుని, నన్నే రణమొనర్పనిండు.

గీ. వినుతదుశ్శాసనుని శోణి ♦ తమునఁ దాఁగి
కొంతిసంతాపమును దీర్చి ♦ కొంటి ; నింక
దక్కఁ సుగంబు నైకె, సుయో ♦ ధనుని గూల్చి
నంతిశోనంతరించు ద ♦ రాంగణంబు.

దుర్యో:—వాయునందనా ? అస్మదుపాధ్యాయ బలరామపాదసాక్షిగ, నాతోను నదియోగ నకోరిక ! రా ! రమ్ము

(తెరలో) ఓమునివర్యులారా ! ద్వైపాయనహ్రదంబునకు మార్గ మెయ్యదియో తెల్పుఁడు! నేను సర్వతీర్థాభిగమనమునఁ జనుదెంచిన బలభద్రుఁడను (ఆలించి) ఏమనుచున్నారు ? ఇది సీమార్గమునసుయూ ! సరియే.

(అందరాలింపుచు దుర్యోధనుఁడు, గదా మోదములు సూచించుచుండెను ధర్మజార్జునులు తలలువాచి నిల్చియుందురు.)

కృష్ణు:—(జనాంతికముగా)అర్జునా! నీవియ్యంకుఁడు బలరామమూర్తి, సుయోధను భాగ్యవశమునఁగాఁబోలు వచ్చుచున్నవాఁడు. ఈజరుగనున్న గదాయుద్ధము మాత్రమీతఁడు చూడఁదగదుసుమా !

అర్జు:—రానిమ్ము ! పరమాప్తుడవు నీపుకలవుకద ? భయమేటికి !
(బలరాము ప్రవేశము)

బల:—(తేఱిపాఱఁజూచి) (స్వ) వీరే పాండవులు, సర్వాశాన్యాఁతై, దిక్కు-మాలిన పక్షి-విధంబుననున్న, యతఁడే రారాజు. సమీపించి పలుకరించెద (అని దుర్యోధనునియొద్ద కరుగుచుండ)

దుర్యో:—కురుకులయశఃకామా! బలరామా!

చ. తనయుల, నాప్తమిత్రులనుఁ ♦ దమ్ముల, బంధుల నెల్లరన్ రణాం
గణమునఁగోలుపోయి, గురు ♦ కర్ణ ఫలమేమియటంచుఁ గుందు, శి
ష్యునిపయి నించుకంత దయ ♦ యుంచుము, నాకడసారి వందనం
మ్మును గైకొనుమ్ము, బ్రహ్మలిపిమూలమునన్ యిటులైతి దేశికా!

(అని పాదములకు నమస్కరించును)

బల:—సుయోధనా! విచారించిన ఫలమేమికలదు.

భీము:—బావా! అచ్యుతాగ్రజా!

ఉ. " పాండవధర్మపత్నిని, స ♦ భన్, దొడపైనసి యూపుచుండు, మూ
ర్ఖుండయి; సన్న జేసిన వి ♦ రోధిని బట్టివధింతు నుద్గదా
దండముచే" నటంచును, స ♦ దస్యులు మోలఁ బ్రతిజ్ఞఁ గొన్న, భీ
ముండను, భవత్పదంబులకు ♦ మ్రొక్కుచునుండె ఁగౌఁగింపుమీ వెసన్.

అర్జు:—బావా! సౌభద్రుఁ గోల్పోయిన పార్థుని నమస్కారముఁ గైకొమ్ము.

ధర్మ:—(కరములు మోడ్చి నిలిచియుండును)

బల:—కిటకిటా! అభిమన్యుఁడు పడెనా? ఎంత విపరీతము జరిగెను! కాకేమి? అంతటి శాస్త్రాంగముఁపై జరిగిన వివాహము కకు-అకు వచ్చునా?

కృష్ణు:—అగ్రజా! లక్ష్మణునకొఁసఁగినను, శశిరేఖకీతల ప్రాతలిప్పవా? దానికేమి! ఇప్పుడు నీ శిష్యులిర్వురకును, గదాయుద్ధము జరుగ

నున్నది మనమందర మీమనుగుదరిఁ గూరుచుండి యీ వేడుకఁ దిలకింతము దయ సేయుము !

బల:—ఈ మహాయుద్ధమునకు హేతుభూతుండవగు నీ కియ్యది వేడుక గాకేమి ! నీవు పన్నిన యుపాయముఁ గాక భువనైకసంస్తుత చరితులగు భీష్మద్రోణులు నిహతులగుదురా? ఇందే యకృత్యము జరుగునో ? నేఁజూచి సహింపఁజాల. ఎవరికర్మ మెట్లుండునో ! నా కేటికి పోయెదను (అని వెళ్ళుచుండ)

ధర్మ:—(బలరామునాపి) శౌరీ ! సకలధర్మ స్వరూపుఁడవు మాధ్యస్థ్యమైయుండ నట్టి యకృత్యము జరుగునా ?

బల:—ధర్మజా ! నీవాక్యములయందలి విశ్వాసమున నియ్యది వీక్షించియే పోయెదను.

కృష్ణు:—(అర్జునుని చెవిలో నేమో చెప్పును)

అర్జు:—(గూఢముగా) మాయన్నగారు చేసినట్టి కార్యములన్నియు నట్టివే ! కానిమ్ము. మహానుభావుఁడవుంటివి కద.

ధర్మ:—భీమ, సుయోధనులారా ! మీరా పోరికిఁ బొందుఁడు మే మిందుండి వీక్షింతుము.

(భీమ, దుర్యోధనులు, సగర్వముతో నిష్క్రమింతురు).

నకు:—(స్వ) ఆహా ! అగ్రజా ! భీమసేనా ! ఆపత్తు విడువకుము.

సహ:—(నకులునితో) అన్నా ! భీమసేనుని దెబ్బ తప్పించుకొని కురురాజు గెంతుచు విధమున నెంతలాఘవముగ నెగురుచున్నాఁడో చూడుము.

నకు:—అయినను మన భీముఁడు విడచునా ?

సహ:—అగును దుర్యోధన గదా ప్రహారములకుఁ జిక్కక, సమయముకొఱకు నిరీక్షించుచుండె.

నకు:—అరరే! అన్నమూఁపుపై దెబ్బతగిలెఁగద!

సహ.—తగులుట యేగాదు, డస్సినట్లు దోఁచుచున్నది.

కృష్ణ:—(జనాంతికముగా) అర్జునా! "తొడలువిఱుగఁ గొట్టెద" నన్నమాట మరచినట్లున్నదే భీముఁడు; దుర్యోధను నూర్ధ్వకాయమున నెన్ని దెబ్బలు తగిలిన నేమి ప్రయోజనము?

అర్జు.—వాసుదేవా! "మీకసాధ్యసమయములయందు సాయమొనరింతు" నని సెలవిచ్చియుంటివి కద. ఏదిచేసి నుపాయముఁ గలిగించి భీమసేనునిఁ గాపాడుము "ప్రాణరక్షణ సమయమున క్రమాక్రమములతోఁ బనియుండదని యొకప్పుడు నీవె చెప్పితివి గద. చూడుమాతఁ డెట్లు సోలుచున్నాఁడో.

కృష్ణ:—పార్థా! ఎంతవాఁడవోయి (అని పార్థుని మెచ్చుకొనుచు అలవాటున కొట్టినట్లు అర్జునుని తొడపైఁ జరచును.)

(తెరలో దుర్యోధనుఁడు) హా! బలరామా! బలాభిరామా!

బల:—(కోపముతో) ఓసీ! వృకోదరా, బలరాముని సముఖమున, నిర్భయముగ నూరువులపైఁ గొట్టెదవురా? గదాయుద్ధమున నాభిక్రిందఁ గొట్టదగునా? మూఢా! (అని లేచి వెళ్ళఁబోవ)

కృష్ణ:—[పట్టుకొని] అన్నా! ఈ యసమయ కోపమేటికి? అయ్యది తొడలపైఁ దగిలెనో మూపుపైఁదగిలెనో, చూడవలదా!

బల.—ఏమీ! మూపుమీఁదనా? గదారణ ప్రశంస తెలియనివానికి బోధించుము. [ధర్మరాజుతో] ధర్మజా పోవువాని నన్నాపి యీ పాపముఁగనఁ జేసితివి కద?

ధర్మ:—బావా! ఇందు నాతప్పేమి కలదు? అయిన క్షమింపుము.

కృష్ణు:—పాపమేమి? నాఁడు సభామధ్యంబున ధర్మజాజ్ఞా నిగళబంధీకృత భీమున్ప్రోద్రేకము "తొడలు విరుగఁగొట్టెద" నని వాగ్మాత్రమున శపథమొనరించె, నేఁడది నెరవేర్చె. ఈ మాత్రమన్యాయము లేని యుద్ధముండునా? యీ దుర్యోధను డీపాటి యధర్మము నెఱుఁగఁడా?

బల:—వారివీరి నడవడికలు నేనునెఱిఁగినవే.

కృష్ణు:—అగుఁగద! ఇఁక మేనత్త కుమారులమీఁద ప్రసన్నుఁడవు కమ్ము.

బల:—నీవుండియు, నధర్మముఁ గలిగెనే! యీను దుర్యోధను వాక్యమును, బలరామ మాధ్యస్థమూ! యీను లోకనిందయు సహింపనగునా?

కృష్ణు:—దుర్యోధనుఁడట్లనునని తలంచితేని సమీపమున కేగుము. ఇఁక లోకనిందయా! కలియుగము ప్రవేశించినది గానఁ గణింపఁదగినది కాదు.

బల:—చాలుఁ జాలు నీ చక్కట్లు. నా త్రోవ నేనుఁ బోయెదను.

[అని నిష్క్రమించును.]

అర్జు:—[కృష్ణునితో] బావా! మన భీముఁడును నిటువచ్చుచుం.. నిర్భయుఁ దలపఁడరుకద?

[తెరలో] నీముసలమునకుఁ దగు గద లేదనుకొంటివా?

కృష్ణ:—శాంతింపవోయి భీమా! [అని నిష్క్రమించును]

[పాండవులు తత్తర పాటు నటింతురు.]

కృష్ణు:—[భీమునితో ప్రవేశించుచుండును, భీముఁడు తాను వచ్చిన మార్గమును దిరిగి చూచుచుండును.]

కృష్ణు:—మీ యన్నగారి శాంతమునకు, నీ క్రోధమునకుఁ బ్రతుకలే కుంటిమే! పోవుచున్నవానిఁ బోనీయక డీకొని జయింతువా?

ధర్మ:—దేవా! వాసుదేవా! "గతంనశోచామి కృతంస్మరామి" యని కద పెద్దలు వచింతురు. కాన సుయోధను నూరడింతము రండు. (అని దుర్యోధనుకడకరుగుచుండ తెరయెత్తఁబడి, పరుండి యున్న దుర్యోధనుఁ డగపడును).

భీము:—(ముందునడచి) ఓరీ! దుర్యోధనపశువా! ఇఁకనుఁ గదలు చుంటివా? (అని తలపైఁ దన్నును)

ధర్మ:—[భీముని పట్టుకొని] భీమసేనా! ఏమి యీ యాగడము? ప్రతిజ్ఞానిర్వహణధూర్వహుఁడవయ్యు తిరిగి యవివేకమునఁ బడుచుంటివే? అన్యజనదుర్లభ వహైశ్వర్య సంపన్నుఁడై పదునొకండక్షౌహిణులబలంబున కధినాథుఁడై; సమస్తవిద్యావిశారదుఁడై, భూమండలంబెల్ల నేకాతపత్రంబుగఁ బరిపాలించి, యజ్ఞయాగాదులచే దేవతలను, దాన, దక్షిణలచే భూసురులనుఁ, దనియింపఁజేసి "రాజరా" జని విఖ్యాతిఁబడసి, కాలవైపరీత్యమున, నేటి కీగతి నొందినను, మన దాయాదికాఁడా? ఇట్టివాని శిరముపైఁ దన్నుట పాడియా? యిదియునుంగాక!

ఉ. కాలముఁ జేరువయ్యెఁ జెడు ♦ కర్మముఁ గూడఁ దటస్థమయ్యె, నీ
లీలసుయోధనుండు సఫలీ ♦ కృతకార్యుఁడుఁ గాకపోయె, నిం
కేల విరోధమీతని ప ♦ యిన్ మనకక్కట! దుండగంబు మే
లా? లవమైనభేదముఁ గ ♦ లారమె? నేనును నాతఁడారయన్.

భీము:—అగ్రజా ! ధర్మనందనా ! ఈ కలుషాత్ము నేమిచేసినను దోషములేదు. ఒకవేళ కలిగినను, చిత్తగింపుము!

చ. గురు, హిత, బంధు, మిత్ర నయ ♦ కోవిదులెల్లరుఁజూడగా దురోదరసభయందు నే ప్రతినఁ ♦ దాల్చినభంగివధించినాఁడ న
య్యరుపురఁ గోరవాధముల ♦ నీప్సితముల్ నెరవేరె ; దీనిచే
నరకమె సంఘటిల్లినను ♦ నామది కయ్యది స్వర్గతుల్యమే.

ధర్మ:—(కూరుచుండి, దుర్యోధను తల తన తొడపై నుంచుకొని) తమ్ముఁడా ! సుయోధనా ! విచారింపకుము. నీ చిన్నతనమే యింతటిముప్పునకుఁ గారణము. నేఁడు భీముఁడొనరించిన యపచారము మన్నింపుము. నిక్క మరసిచూఁడ, సర్వవిధములఁ నీవే సుకృతివి.

చ. అవనిసమస్తమేలితి వి ♦ హారమునఁసౌఖ్యములెల్లఁగంటి, పాం
డవులనెటక్క, ద్రొల్లరియె ♦ దర్ప గృహసూపె సుయోధనుండు నా
బ్రవిమలకీర్తిఁగాంచితి సు ♦ పర్వులు మెచ్చ నివాళులియ్యఁగా
దివమునలంకరింపఁ బర ♦ తెంచుచునుంటి విఁకేమిగావలెన్.

అందునను, క్షత్రియోచితముగఁ గూలితివి. (అని దుర్యోధను మోముఁ దుడుచుచుండును).

కృ:—మహారాజా ! పాండవాగ్రజా! ఏటికీ శవ జాగరణము ! పదునెన్మిదినాళ్ళనుండి సరియగు నిద్రాహారములు లేక, కృశించితిమి. ఇంక నేని విశ్రమింతము రమ్ము. [అని పాండవులఁదీసికొని నిష్క్ర]

దుర్యో:—కటకటా ! కాల మెంతలో మారిపోయినది ? నవరత్నస్థగిత కిరీటకాంతులు దిక్కులం బరవ, బాలభానునిపగిదిఁ దేజరిల్లుచు, భుజబలపరాక్రమసమన్విత, సోదరశతపరివేష్టితుఁడనై, రాధేయాభిధేయామృతకణ సమంచిత భాషాకర్ణితాత్యంత సంతోష

స్వాంతుఁడనై, పుత్త్ర పుత్త్రికా సుమఫలోపేత సహకారసన్నిభ శరీరుఁడనై, చిత్ర చిత్రితానేక స్ఫాటికశిలావినిర్మిత చంద్రశాలాంతరసంచరిత రాజరాజబిరుద విరాజిత సుయోధనుఁడను, నేను సర్వముఁ గోల్పడి, తుద కొక గుప్పెడు మంచినీ రొసగువారు సైతము లేనివాఁడనైతిఁగద! ఆహా! మిత్త్రమా! రాధేయా దుశ్శాసనాది యనుజులారా! మామా! గాంధారరాజా! అదృష్టవంతులగుటచేత, మీరెల్లరు నిరాయాసముగ వీరస్వర్గ మలంకరించితిరి. నే నట్టి భాగ్యమునకు నోచుకొనక, శివారావసంకులమును, రుధిరపానోన్మత్తభీషణ నక్తంచరార్భట నినాదంబును, వీరవరహర్యక్ష నఖక్షత క్షుభిత గంధగజామిషమస్తిష్క దుర్వాసనావాసితంబును, నగు నీప్రదేశమునఁ జచ్చియుఁ జావనివాఁడనై, యిటు నిటు కదలుటకైన శక్తిలేక, పడియుంటి! భీష్మ, ద్రోణా, శ్వత్థామ, కర్ణ, శకుని, దుశ్శాసనాది మహాయోధులుఁ గల నాకెందును గొఱత రాఁజాలదని నమ్మితిఁగాని, రథకత్త్రకుమాత్త్ర సహాయుఁడనగుదునని తలంపనైతిఁగా! ఆహా! బగబగమండు సంపదావ్రాలకును, గతించి స్మృతికిఁ దగులు చరిత్రకును సహింపఁజాల. సహింపజాల. ఓ దైవమా! నీ కేమపకార మొనర్చితినని నన్నింతఁగాఁ గాంచితివి? ఓ జననీ జనకులారా! నూర్గురు పుత్త్రులఁ గాంచియు, ముసలితనమునఁ జేయూత కేని యొక్కఁడును లేనివారైతిరా! సంజయుఁడే మీకుపచారకుమారుఁడయ్యెనా? ఎంతెంతలు తలంపునకువచ్చుచున్నవి? ఓ! ప్రాణప్రియా! భానుమతి! సాధ్వీశిరోమణి! దుండగీఁడగు భీముఁడు నీ కేశపాశనిఁ గావింపవచ్చునో, నిరతధర్మవేదియగు ధర్మజు శరణని, మానరక్షణ మొనరించు కొనుము. ఓ కురురాజ్యాధిదేవతా! పాండవాగ్రజు నావహింపుము. ఓ జగన్మాతా!

భాస్కరా! ప్రస్తుత శరీరచ్ఛాయలచే మన మిర్వురము సమానులము; అట్టియెడ నన్ను విడిచి, నీ వస్తమింపఁబోవుట నాయమా? నేనును వచ్చుచున్నవాఁడ. గొంచెమాగుము! ఓ ప్రాణవాయువులారా! వేవేగవదలిపొండు! (అని కనులుమూసి పరుండును.)

అశ్వత్థామ, కృపాచార్య, కృతవర్మలు ప్రవేశింతురు)

అశ్వ:—(పరికించి చూచి కృపునితో) మామా! ఈ పడియున్నది, రారాజకళేబరమువలె నున్నది! చూతము రమ్ము! (అని సమీపించి) మహారాజా! మేము, కృపాశ్వత్థామ కృతవర్మలము. కనులువిచ్చి చూడుము!

దుర్యో:—(చూచి) గురునందనా! వచ్చితివా? మిమ్ముఁ గనుఁగొనుటకే, ప్రాణములు బిగబట్టి యుంటి. అధర్మయుద్ధమున, కృష్ణుఁడు, ఫాల్గునిఁ దొడ ప్రైఁ జరచి నన్నుఁజేయు దృష్టివృకోదరుఁడదకని, నాయూరువుల విఱుగఁగొట్టె నిట్లు పడియుంటిని. ఏకాకినగు నన్ను నైతిము, భుజమార్గమున జయింపలేరైరి.

కృపా:—సుయోధనా! ఇప్పటికిని, కృష్ణపాండవులఁ జేల దూషించెదవు? మనము మాత్రమే పాటిధర్మమున నటించితిమి? ఇంతేకు, " స్యాలకో గృహనాశాయా, సర్వంనాశాయమాతులః " యనునట్లు నీకొంప కింతటిచేటు, శకునివల్ల మూడినది. అగ్నికిఁ బ్రభంజనమైతిరి చందమున గర్ణుఁ డొకఁడు సాయపడియె. ద్రోణానంతరమున "నశ్వత్థామ నభిషేకింపు" మని, పెక్కు విధముల బోధింప వింటివా? ఏది యెట్లైనను, కర్మమనుభవింపక తప్పునా?

అశ్వ:—మామా! కష్టకాలమున నెత్తిపొడుచుట సమంజసమా? జననాథు డెల్లవిధములఁ జెడియుండెఁగద!

దుర్యో:—నాయనా! అశ్వత్థామా! నన్ను మరచిపోమ్మా! త్రిదివమున నీతండ్రితో నేమేమిఁ జెప్పవలసినవి కలవా? వచింపుము.

అశ్వ:—రాజరాజా! ఇప్పటికేని నాకు సేనాధిపత్య మొసంగుము; ఈ కృపాచార్య, కృతవర్మలనే మహాసైన్యముగ స్వీకరించి చని, పాండవకుల నిర్మూలనం బొనరించి, తండ్రిఁదలం దుంచిన దుష్టద్యుమ్న చండాలు నంత మొందించి, స్వర్గమున నుండి వీక్షించు మిమ్మెల్లరఁ సంతోషపెట్టి, పితృఋణవిముక్తుఁడనే గాక, పితృఋణముఁ గూడఁ దీర్చిన వాఁడ నయ్యెద.

కృత:—ఆచార్యకుమారా! నీవంతటి పరాక్రమశాలివే కాని, జన్మక్షేత్రిముగు బ్రిహ్మణ్యముఖ మాలోచింపుము. వారు నీచే వధింపఁబడినను, సుయోధనుఁడు మఱల రాజ్యమేలుట సంభవించునా? మరణించినవారందఱుఁ దిరిగివత్తురా? ఒకవేళ నీది యెటులైన సరి నేయని క్షత్రియాసి వెడలుదువుగాక, ధర్మజపట్టాభిషేకకుతూహలుఁడగు శ్రీకృష్ణుఁడు ఏ యుపాయమునైన వారలఁ గాపాడఁగలఁడు. అప్పుడు, లోకద్రోహియైన మహాపరాధంబు ఘాతి, నాలుకల్కొలుచు, నీకరవాల మెవ్వరిఁ గెడవునో తెలియుదు. అందుపై నేమిజరుగునో! అనుసుఁ ద్రోహక్క నేల, కాలుఁ గడుగనేల! నామాటవిని శాంతింపుము.

అశ్వ:—అటుకాదు; పుట్టినది బ్రిహ్మకులమైనను పట్టినది పరశువు; ధరించినది విష్ణు శరాసనము; ప్రయోగించినది, మహాస్త్రసంచయము; ఛేదించినవి, కిరీటాలంకృత రాజసమస్తకములు; భరించినది, నిర్వక్రపరాక్రమార్జితయశోధనము; అట్టి భృగురామమూర్తికే కాని వాటిల్లె? మరు పాండవుల కస్త్రగురుఁడై, అనిర్వాచ్యప్రి

భార్గవుఁడనంబరఁగిన నాజనకున కేలోపముకలిగె? బ్రాహ్మణులకియ్యది తగనిచో నాయుధస్పర్శ యేల తగదు. సంగ్రామమరణ మేపనికిరాదు. శత్రునిగ్రహపరివాహాలోకనమేకూడదు. ఇంతదనుక నీయశ్వత్థామ, రణమొనర్చుచుండెనా? తపమాచరించుచుండెనా? ద్విజులకుండు క్షాత్రతేజమును గలదనుట జగద్విదితముఁ గాదా! మహానుభావుఁడగు తమకునున కపక్షతిఁ గావించినవాఁడని యెఱింగియు, బాంధవ్యమునే గణించి ధృష్టద్యుమ్నుని గౌరవించిన, గురుద్రోహులగు పాండవుల నుపేక్షించి, పాపదు విడిచిపుచ్చుటయా! పౌరుషము నాటి నారాయణాస్త్ర ప్రయోగముతోడనే, శాంతించితినా? ఈ చిచ్చప్పటినుండియు రవులుచుండుట లేదా! కావున వినను; మానను; విడువను!

కృత:—కానిమ్ము! సహస్వామే.

అశ్వ:—(దుర్యోధనునితో) మహారాజా! నీయభిమతమేమి?

దుర్యో:—అశ్వత్థామ గురునా? అపాండవనాశ్వ గ్రసనముఁ గాపేక్షిఁచితి; సభిషేకసామగ్రులిందుండమి, నాగ్రామాత్రమున నీకాధిపత్యమొసంగితి; సర్వాగముఁడని నాకోర్కె. చెప్పుము.

అశ్వ:—చిత్తము (కృపాచార్యకృతవర్మలతో) పోవుదము రండు.

(నిష్క్రమించుచుండఁ దెరపడును.)

చతుర్థాంకము సంపూర్ణము.



శ్రీ

సంపూర్ణభారతము.

పంచమాంకము.

1వ రంగము.

(ఒక భటుండు ప్రవేశించి తనలో)

భటు:—అదియేమి కష్టమో కాని, యెట్టివాఁడైన సుఖముగ బరుండుమనుకొన్న నాకు నిదుర గాకున్నదే; ఎన్నెన్నో యించుకకునికితినా దుస్స్వప్నములచేతను, కలవరముచేతను, మరల మేలుకొనుట కలుగుచున్నది పోనిమ్మన్న, కృష్ణపాండవులుఁ దమతమ గుడారములవిడచి యెచ్చటనో విశ్రాంతిగా పరుండఁబోయిరికద! నేనుమం జని నా యింటఁ బరుండునా! (ఆలోచించి) కాదు. స్వామిద్రోహినగుదును; ఈ శిబిరమున శయనించిన, యుపపాండవుల విడిచి పోగిట్టదు. ద్రౌపదీసోదరుఁడును, తన గుడారమునం దొంటిగ శయనించె నెంత వీరుఁడైనను, నిదురఁజెందిన వాఁడించుమించు చచ్చినవానితో సమానమెకద. ఇదియునుంగాక, అశ్వత్థామ కీపాన్న

తూపైఁ గ్రోధమునుఁ గలదు. కావున, నాచిత్తవైకల్యము తొలఁగుటకును, దుస్స్వప్న దోషనివారణమునకును, ఆ తటాకమున, కాలుసేతులుఁ గడిగికొని యించుక భగవన్నామ స్మరణ గావించుకొని, మఱలఁ బరుండెదఁగాక. [నిష్క్రమించును.]

[ఇది విష్కంభము.]

2-వ రంగము.

[తెరలో కలవరము.]

అశ్వ:—[రక్తసిక్తాంగుఁడై కత్తిఁ జేపట్టి ప్రవేశించి]

చ. అనృతములాడి దేశికు ర ♦ ణావనినుండి మరల్చినట్టి దు
ర్జనులవధించి తీర్చితిని ♦ స్వామిఋణంబిక మీఁద పార్షదున్
గనిబరిమార్చి తత్పితృ ఋ ♦ ణంబునుఁ దీర్చినఁగాని యాత్మశాం
తినిఁ గనఁజాలలేనియెడ ♦ నేనెటు పుత్రుఁడనౌదు తండ్రికిన్.

ఆద్రోహియు నియ్యెడనే శయనించునని తలంచితిగాని, యీ శిబిరమునందగపడఁడు ప్రాణభీతిచేత నెందేనిఁ బరువిడియుండెనా! భీతినిశంకించుట కవకాశమేమియు లేదే! లేక కృష్ణుఁడేమైన మాయగల్పించి మత్ప్రతిజ్ఞాభంగ మొనరింప నితనిదాచియుండునా? [ఆలోచించి] అట్లైనఁదనప్రాణసదృశులగు పాండవులమాని ద్రుపదసూతిఁ గాపాడునా? [ఆలోచించి] ఈ కడ తేర్పఁబడినవారు పాండవులుగారా? కాకున్న నెవ్వరైయుందురు? లెక్కించి యేవురఁబరిమార్చితిగద! వీరుపపాండవులై యుందురా? అయినచో ప్రభుఋణంబును శేషించియే యుండునే ఇపుడేమిసేయుదు. తెల్లవారవచ్చుచు

న్నది తడయక యనుచితము మొక్కలి వెదకి దుష్టబుద్ధిన్ గడతేర్చి పైసంగతి విచారించెద. [రెండు చేతులఁ గత్తిఁబట్టి] ఓ శస్త్రరాజమా!

గీ. ఈవు! రుద్రప్రసాదిని ♦ వేని, నేను
నిన్నుదక్షిణమ్మయి యుంచుట ♦ నిక్కమేని,
భానుఁడుదయాద్రిపైఁగనఁబ ♦ డకమునుపె
నరకెదవుగాక! పార్థుతుఁ శిరము తల్లి!

(నిష్క్రమించును, లోపల హా హా యను ధ్వనివినబడును)

3-వ రంగము.

అశ్వ:—(దుష్టబుద్ధిని తలచేతఁబట్టుకొని ప్రవేశించి ఆహా! ఇప్పటికిగదా! పరమానందభరితుఁడ నైతిని. అశ్వత్థామహృదయకుండమున గప్పుకొన్న కోపాగ్ని, శాత్రవకంఠరక్తధారలచే నేటికిఁగదా చల్లారినది. ఇప్పటికాలము సఫలముఁగదా ఋణవిముక్తి చేకూరినది; ఇంక నా యాగాగ్నిముఖములనఁగావల కార్యమేదియు లేదు తెల్లవారుచున్నదని వెల్లడిసేయు వాయసకులంబునకై వైరి మస్తకమా హారమొసఁగి సకల మహాపాతక హరణంబగు, తపమాచరించెద గాక [అని చేతనున్న తలఁబారవైచి, హస్తమునందున్న కత్తిని, మొదనున్న యజ్ఞోపవీతమును జూచి] ఓ యజ్ఞోపవీతమా!

చ. పరమపవిత్రమై మెసఁగు ♦ బ్రాహ్మణతేజముగంటి స్వామ్యపా
పరతఁ ; శపించునే మొయని ♦ పార్థివముఖ్యులుఁ దల్లడిల్లగా

[కత్తిఁజూచి] ఓత్రిపురాంతక ప్రసాదమా! ఖడ్గమా!

చ. నరివధసల్పి క్షత్రియుఁడ ♦ నైతిని, నీతయంకల్మి, నట్టి మీ

యిరువురనొక్కమారె త్యజి ♦ యించెను, నేనిక సన్యసించెదన్.

[అని జందెమునుఁ గత్తియుఁ గన్నుల నద్దుకొని యావలఁ బార వేసి [చేతులు జోడించి] ఓపరమాత్మా! వేదాంతవేద్యా! సర్వ కలుషాపహారణ !

[అనుబంధము ౭౩]

(తెరలో) ఓరీ! ద్రోహుఁడా! అశ్వత్థామా! నీకేమపకార మొనర్చిరని, యుపపాండవుల వధించితివి రా! దుర్మతీ! ఈ శిశువును నుఁడు నపహరింపఁ జూచెదవా మరి పలుచాఁ? ఎందు దాగినను విడుతునా ?

అశ్వ:—విని ఓహో! భీముఁడా! కానిమ్ము, సమయింపవలెఁ గద ఇంక నేనీతనిఁ జీకొనఁజాలనేని! పరిత్యక్త శస్త్రాయుధుఁడను నేనేయుఁ గ్రహింపనేల? నాకిప్పుడు తిప్పనిచో ... శాస్త్రముఁ గలదుకద. కాకుంటె పంచపాండవుల సమూలముగ

(అని నిష్క్రమించును)

4-వ రంగము.

స్థలము:

(తెర యెత్తఁబడును)

ధర్మ:—(కూర్చునియుండి) హా! అగ్రజా! మహాత్మా!

చ. అనఘుఁడు సూర్యపుత్రుఁడు, త్వదగ్రజుఁడంచు, వచింపవైతి, వం
చన మొనరించు నప్పుడయి ♦ నన్ యొకఁడేనియుఁ గానిచో, నినున్
జెనకెడి ఘోరపాతకముఁ ♦ జెందుదునే ధర్మజుఁడకట్టకట్టా
జననియుఁ గాని కన్న నను ♦ జన్మడవీవని చెప్పదయ్యెఁగా.

నాఁడు నన్ను బట్టి హింసించునపుడు నీయెడ నొక విధమగు భక్తి జనించియు, పారఁబడి నాయభాగ్యమున మందమతినై కారణ మూహింపలేనైతి. కట్టా! నీయట్టి జ్యేష్ఠభ్రాతనుఁ గోల్పోయి యింకెట్లు మనియుండఁగలను? నాకేటికీరాజ్యము. నీవు పరిపాలింప వలసిన దాని విసర్జించి నీవే దివమ్మున కరుగ, ఘోరపాపుఁడ, నేనా సింహాసన మధిష్ఠింపుటా! అయ్యో! శ్రీకృష్ణభగవానుఁడా! నీవైనఁ జెప్పకపోతివే? ఆహా! తల్లీ! కుంతీ! గర్భశోకమైన భరించితివిఁ గాని, మనసారఁ బెద్ద ధర్మమును వెలువరింపనైతివి కద? ఛీ! ఛీ! స్త్రీ లెంతటివారైనఁ దగుదుగానుటు తెంపునాస్యసే!

కృష్ణ:—(ప్రవేశించి) రాజా! ధర్మరాజా, ఇదియేమి? పూర్ణసంతోషముతో నుండవలసిన యిట్టివేళఁ గూడియుండి విచారపడుచుంటి వేల?

ధర్మ:— కృష్ణా! కౌరవ సంగ్రామమునందు, మాతో ధనుర్ధరుఁడై పోరాడుచుండి, సింహసమాన పరాక్రముఁడై, దానకర్ణుఁడని ప్రఖ్యాతిఁ గాంచి నీకు ప్రియము చేయఁబోవునెఁగఁ గోదవించిన, సూర్యనందనుఁడు నాకు జ్యేష్ఠుఁడు. అట్టి మహాత్ముని నిష్ఠురములాడి వధింపించిన మహాపాపుఁడ, నిర్భాగ్యుఁడ, దుఃఖింపక సేయునదేమి. సంతాప మెట్లు తీరును?

కృష్ణ:—అయ్యయో! అట్టులనా సరియే! గతించిన దానికి వగచిన కార్యమేమి? అభిమన్యుఁడు కుమారుఁడు కాఁడా? ఉపపాండవులు పరాయివారా? నీచేవధింపఁబడిన శల్యుఁడు బంధువుగాఁడా? కర్మమోహితులున్న నటులగుసు దీనికి చింత యెందులకు?

ధర్మ:—కృష్ణా! ఉపపాండవులకేమి?

కృష్ణు:—దొంగతనమున శిబిరముం జొచ్చి, నిదురించు చున్న కుమారుల నేవురును, దుష్టద్యుమ్నుని గురునందనుం డశ్వత్థామ వధించె నంతియే కాక యాతని బట్టుకొని, యెంతయో రాష్ట్రాంతము పై వ్యాసమహర్షి యాశ్రమమున, నశ్వత్థామశిరముం ఖండించుటకు మారుగా, శిరోమణి గ్రహించి వచ్చి భవదీయ పట్టాభిషేక సన్నాహముసరించి, నీ విచారమునందు కుతిరిగి, సత్యముగా వచ్చితి. గాన, దుఃఖము లన్నియు మరచి, యీ రాజకీయముం దొరగింతువు గాక. పనులు సేయుము.

ధర్మ:—వాసుదేవా! ఇంకను నాకు రాజ్యమేటికి? ఓ అన్నా! ఈ గర్భశోకము నే నెట్లు భరింతు, నలుగు. పరిపాలనము పలుమా ననేలము నలుగు. ఏ యూరిజనమున కేని బోయి నారీజనము లెల్ల నాశాలము మాని వ్యర్థముం జీవించెద.

కృష్ణు:—కొంతకాలము నీవిది తెలిసి కదా! నానావిధగులై, నీకంటె యుత్తముమైన వేరే పోషణముసు నీవు సింహాసనము నధిరోహించి పెద్దలు వాయునందనున కొసగి పనులు సేయుము గాక. సమయము దాటవచ్చినది, పిలిచినగురువులు రమ్ము.

(అని చేయిబట్టుకొని పోవుదురు.)

౪—వ రంగము.

[సింహాసనముపై గూర్చుచున్న ధర్మరాజు, భీముడు, అర్జునుడు, నకులుడు, సహదేవుడు, ధర్మరాజువామభాగమున ద్రౌపది కిరీటముం జేతం బట్టుకొని యున్న కృష్ణుడు, వ్యాసుడు, మఱికొందఱు బ్రాహ్మణులు.]

కృష్ణుడు:—[ధర్మరాజు శిరముపై కిరీటమునుంచి] మహారాజా!

[భరతవాక్యము.]


చ. చిరముననుండి నేనభిల ♦ షించిన దిష్టఫలించె, నింక, సో
దర పరిరక్షితుండవయి ♦ ధారుణినేలుము ; యెల్లరున్ నమ
స్కరణము లాచరింపఁ గలి ♦ కాలమునన్ భవదీయ రాజ్యము
త్తరకుదయించు పుత్రుఁ డుచితస్థితిఁ బాలనసేయుఁ గావుతన్.

ధౌమ్యు:—తథాస్తు! [అని ధర్మరాజాదులపై నక్షతలుఁ జల్లును]

[తెరపడును.] శ్రీ. శ్రీ శ్రీ.

ఇది శ్రీమదాంజనేయ, సేవక
పింగళి వెంకటనర్సయామాత్యవిరచిత
సంపూర్ణభారతమున సర్వము
సంపూర్ణము.

శ్రీ యాంజనేయార్పణమస్తు.



ఈ నాటకమునందలి
సందర్భానుబంధములు.

(అనుబంధము 1.)

హిం॥ కా॥—ఆది.

ఈ నారీమణి యొయ్యారముఁ గనుగొన, తారుమారగుచుండెగా! మనసము॥ ఈ॥

మారుని చేతి కటారియొ యీ యాకారంబే మొదటఁ గనుగొననైతిన్, బారులు తీర్చిన, సారంగమ్ముల తీరు హరించెనిదె నారదవేణి! సారస పత్రంబుల వెలిబెట్టఁగఁజాలు సోగకన్దోయి పసందా, యీ రమణికి నెనయగు భామిని లేదెందు నేని, సుందరాంగి॥ ఈనా॥

(అనుబంధము 2.)

ఝంఝూటి—ఏక.

ఎటులా నిన్ విడతున్, సుకుమారా! కుమారా! ॥ఎ॥

ఇటువంటి రూపము! ఇంపగు తేజము! యెంచ మనాగాంచి నే నెరుగనైతి మును॥ ఎటులా॥

కటకటా నాదగు, కర్మమిట్లుండెనా, కవచకుండలములుఁ గలిగిన తనయుని! దటుకున! గంగకే నెటులర్పింతును॥ ఎటు॥

నీజనకుండే, నిన్ గాపాడుఁ బిత్రి, నీజననిని! మన్నింపుము సుతుండా!॥ ఎటులా॥

(శిశువు నొక పెట్టెలో నుంచి గంగానదిలో విడచును.

(అనుబంధము 3.)

పూరి—రూపకం.

నారాయణ ! నీనామము, పారాయణఁ జేతుహరీ !॥ నా॥

సారసదళలోచననీస్మృతము, చరణములేగతి శ్రీపతి !॥ నా॥

కారుణ్యాకర ! నాదగు, కర్మమిటులఁగాలించెను, నేరబుద్ధిపూర్వకముగ క్రూరకార్యములనొనర్చి॥ నా॥

శిష్టజనావన ! మురహర ! దుష్టలోకసంహరణా ! అష్టయోగఫలదాయక ! యాశ్రయించితి, రమారమణ॥ నారాయణ॥

(అనుబంధము 4.)

సావేరి—ఏక.

మాను॥ శ్రీహరి ! నీపద సేవన మేగతి, శిష్టజనములకు ! నెల్లరకున్, దరిఁజేరిచిబ్రోవుమునమ్మినవారముకారుణ్యాంబుధి ! శౌరీ !॥ శ్రీ॥

సాదరమున లోకములేలు ప్రహ్లాదవరద ! నీపాదభక్తులము, మందబుద్ధులము నీవు దయను జన్మసాఫల్యమొసంగి కృతార్థులఁ జేయుము॥ శ్రీహరి !॥

(అనుబంధము 5.)

హిం॥ కన్నడ—ఆది.

నాథా ! మమునొంటిగ విడచితివే ! పతనగున్ప్రాణ॥ నాథా॥

సాధుజను చూసఁగిన్పక్తి; శాపమొల్లవినినాగము, మాధవుకృపకలిగియున్న మన కేశోరతయుఁగలుగదు, చింతవిడుము, శాంతిఁగనుఁడు, సంతసమున మనఁగరండు॥ నాథా॥

(అనుబంధము 6.)

హిం॥ తోడి—ఆది.

దీనజనావన ! దానవకులసంతాపకారణా ! మాధవా ! హే...॥దీ॥

గానవిలోలా ! కనకచేలా ! శావరారి మము! కరుణాసింధూ॥ దీన॥

(అనుబంధము 7.)

కల్యాణి—ఏక.

శ్రీరాధాలోలా ! ఆశ్రితావనా !॥ శ్రీ॥
కారుణ్యాకర, జగదాధారా, శ్రీరమేశకృష్ణ॥ శ్రీ॥
నీరజాసనాదివంద్య నిన్నునమ్మి కొలుచువారి
కారయనేదోసఁగునుజే, కూయనే? పరాత్పరా !॥ శ్రీ॥
స్థిరతరభక్తియుతంబుగ, చిత్తంబున నీమృదుపద,
సరసీరుహములఁగొలచెద। వరదా మురదా నవహార॥ శ్రీ॥

(అనుబంధము 8.)

హిం॥ కాఫి—త్రిశ్రగతి.

నందనందన గోవిందా! చ్యుత! నారదాదివినుతపదా!॥ నం॥

ఎందుఁగాంచినను నీవిభావ మానంద మొసఁగుచుండ నూహమతులై, సందియంబులొంది చెడదరేల! ముకుంద! భక్తనూదార॥ గోపాల!॥ నంద॥

(అనుబంధము 9.)

?—ఆది.

ఆహా! ఈగతిఁనగుసనికలలో నైనన నెఱుంగనుగా! కనగ మా॥ కా॥
అవనీచక్రము నెల్లజయించిన, యాపాండునిసంతానమునకునే॥ డా!
ఓడలుబంస్లగుఁనొక్కట బండ్లే, యోఁడలగున నెడి నార్యోక్తిని
జ, రింపుటగాదలపోయన్॥ ఆహా॥

దుర్మదుఁడగు దుర్యోధనుండు దుష్కర్మమనక మమ్మునింతఁ జేసెను, ధర్మమేజయముఁగాంచునేని, మాధర్మనందనుఁడె సుఖంచుగా...క॥ ఆహా॥

(అనుబాధము 10.)

బ్యాండుమట్టు.

బకుసిక దునిమెద, సకలజగంబులు బ్రకటితయశమూర్జింపవగా॥

యా-నా-బా-హా. బలమునవిదళించెదఖలునిక॥బ॥

రిపుసైన్యాకుడనగక, త్రిపురాంతకుడనగక వెలుగుపడక, ధర యదరంక, వడివడిగక, వెడవెడగా॥బ॥

(అనుబాధము 11.)

సురట—ఏక.

పదారువేలగోపికలుం గలరను భావముకను మిన్నకుంటె! దేవా! ॥ పదా॥

ముదంబునను సకలజగములేలుదు కదా! భారమని, యెదంద లంచితే॥ పదా॥ సరసుల, హృదయ! వి, బుధజనవందిత! పదాంబుజా తా! మహాత్మా! యమానందన॥ ప॥

నాకే! పేం! సమస్తసరసాని హృదయరంజక చిత్రప్రభావా! శేలామాత్రవిహారలోకృతసమూహా!॥

ఏలం! ఈలీ, లాగో, పాలా!॥ ప॥

(అనుబంధము 12.)

కేదార—ఆడి.

ఆహా కడుసంతోసమొదవెను కడుపాత నోగిరమును లభియించెను॥ ఆ॥

అనపమపరాక్రమైకసాహసుండగు పార్థుడు సూతునివిదళించున్, ఘనుడగుభీముడు గౌరవనాథుని, గదచేద త్రిమలుగావిం

చును కవలు శకుని యువరాజులనఁ గనుటఁ గాఁగలకార్యముఁ గాదగు నిచ్చట॥ ఆహా॥

(అనుబంధము 13.)

నాదనామక్రియ—రూపక.

అకటా నేటికి నాయాయువు నశిపోయెనా విధీ॥ అక॥

ఇఁక నీదుర్మార్గ నివారించి నన్నుఁబ్రోచువార॥ లోకస్థ ననులేరే నానుకృతమ్మునరారే॥ సకలలోకజనశరణ్యా! జలజ విలోచన! మాన్యా! ప్రకటితగుణగణ్యా! కృష్ణ! పాహిమాం! పాహిమాం॥ అకటా॥

(అనుబంధము 14.)

మధ్యమావతి—ఏక.

ఆహా! పాండుసుతుల కెంత సాహసంబు కలిగెఁ జూడ॥ నహా॥

బాహుబలంబున మాగధుఁ బరిమార్చినంచు మురిపెంబె, పతితులుఁ గుబ్జితులుఁ జొంగిలుతులిని మార్గ॥ ఆహా॥

తినఁగట్టు కొనఁగలేక యుదీనని । శోకించెవేఁడు, ఘనులమనుచు విఱ్ఱవీగ । గలిగెఁ గాలమహిమ నసి। చెడటుల నేటుమాయించెద గనరాదే మార్గ॥ మహా॥

(అనుబంధము 15.)

జైలాగ్—బ్యాండుమట్టు.

వడివడి నీశిరమును, నాశరమునఁ । బడవైచెద లోకము లదరి పడఁగ॥ వడి॥

జముఁడాత్రోలఁగక, నిలువుమునాతో । సంగరమొనరింపగ బలములతో॥ వడి॥

కృ॥ దుడుకుంబోకలు తగవ్వసుమా !
శిశు॥ బెడదవుగూతెటుఁ గూయకుమా !
కృ॥ మడసెదవుసుమా చక్రమునన్ !
శిశు॥ మర్దింపించెద నిను యుద్ధమునన్ !
కృ॥ చెడెదవుగా !
శిశు॥ జడియనురా ! వడివడి॥

(అనుబంధము 16–ఏ)

కేదారగౌళ—ఆది.

మాంపాహి ! మాంపాహి ! కృష్ణ ! రమారమణ! వైరిలోకహ
రణా! ॥మాం॥

ఆపద్రక్షకా ! శిష్టపోషకా ! పరాత్పరా! యదుకులాభరణ!
నీపదాశ్రితులగు వారలెగా ! పరమపదము! గనిసుఖించెదరు॥ మా॥

(అనుబంధము 16–బి.)

హిం॥ కన్నడ—రూపక.

హా! కాలమింత మాప్పుఁజెందెనా॥ హా॥

బాలిశాధములుగనుండఁ | జాలునీచకాంతేయులు, వాలినబలు
వైరిగా వారినెటుల నోంతునింక॥ కా॥

కూడులేక, గుడ్డలేక, కొంపకొంపతిరిగితిరిగీ,నాఁడుసకల విభ
వంబుల, నన్నుమీాఱియుండిరహా... కా॥

ఈమయసభయందంబును, నీనిర్మాణపునేర్పును నావఃదినిగలం
చుచుండెహా మరువఁగఁ దరమె? హా॥ కా॥

(అనుబంధము 17.)

కన్నడ—రూపకము.

తనయులమందలింప॥ జాలఁడయ్యెన్ తగదటంచు। ధృతరాష్ట్రుఁడు॥
మనమునఁజెఱుపెట్టి కలచుమూడ్కి తలఁచుచుండెనహా! జన
వంద్యుని ధర్మజునే, చందమునను బిలుతునిటుల॥ త॥
దేవదేవ! వాసుదేవ! దివ్యవినుతసుప్రభావ! దీనపోషపాండు
రాజసూనుల నెటుపోషించెదవో॥ తనయు॥

(అనుబంధము 18.)

మోహన—ఆది.

శ్రీయదుకులవార్నిధి శీతకిరణ! శ్రీపురందరార్చితపదకమలా!॥ శ్రీ॥
నీయాశ్రిత మానసకలజగంబు నమేయ చిత్కళాంచిత! రమార
మణ! శ్రీయ॥
నిన్ను దలచి భజియించువారి కూర్మి, పన్నతను హరించి మోదము
నఁజేసన్నఁ జేసిగారవించెదంట ప్రసన్నహృదయ! వెన్నుఁడా! పరాత్పర॥
శ్రీయ॥

(అనుబంధము 19)

హిం॥ తోడి—ఏక.

ఏమి సేయుదును! ఏమనందు దుష్కాలమహిమ మింతగ ఘటి
ల్లెఁగా॥ యే॥
నామనంబు దురపిల్లుచుండె! దేజోమహాత్ములగు వీరలఁ గనుఁ
గొనఁ॥ నేమి॥
శూరులు ధీరులు శుభచతులు దోస్సారులనఘమతులు బొందు
నతులీ తీరునసర్వముఁ గోలుపోయి ని, స్సారులైరి తీరరాని వెతచేసే॥

కొమ్మలెల్ల గాలిచేతఁ విరుగఁగఁ గూకటివేళ్ళసి యూఁడుచెట్ల మార్గమ్ముఁదోఁచె నెమ్మనంబునను జూడమ్మ దెంతవారి కేనిఁ జనునా॥ ఏమి॥

(అనుబంధము 20.)

బారువ—ఆది.

పాండవసింహములారా! భండన పండితులారా? భరతకులాంభోధిచంద్రములారా! ఓఓఓఓఓఓ॥పాం॥

పావని, మీధర్మపత్నిఁ బాంచాలిఁ దురోదరమునఁ బణమిడి సూఁకరింప భావ్యముగాఁదోచెనా? భరమైతినా? కరుణింపరె! నిరసింపక ఓఓఓఓఓఓ॥పాం॥

(అనుబంధము 21)

కళ్యాణి—ఏక.

దీనశరణ్య! దేవాదిదేవ! దివ్యప్రభావా! నీవఖిల భూతముల కాధారుఁడవో విశ్వంభర! యోదయాకరా! భావజారివినుత! దాసపోష! పాపరహిత! మహితచరిత! నీమృదుపాదపద్మముల నెరనమ్మితిఁ గాపాడుమయ్యా! గోపకులనిభూషణా!॥ దీన॥

(అనుబంధము 22)

హిం॥ క—ఆది.

ఇంతలోన నిటులగునని యెన్నం। డెఱుంగనైతి విధబలములే మిగో॥ యిం॥

శాంతమూర్తి! నిరత సత్యశీలుఁడు! దాంతుఁడఖిల ధర్మతత్పరుఁడు! భూకాంతుడతుల బలసోదరులతోడఁ। గానవమ్ములందుఁగుందుఁ జెందఁగ॥నిం॥ పంచపాండవులఁమించెడివారు ప్రపంచమందు నెందునేని

గలరా వంచనఁగూర్చెను పూర్వకర్మ పరిపాక మెవరుదాటఁ గలరు ధరిత్రి॥ నింత॥

(అనుబంధము 23)

హిం॥ క॥—ఆది

ఓరోరి! క్రూర! సైంధవచండాలా! నన్నీగతి బాధించెదవా?॥ఓ॥
మేరమీఱిపలుకారులాడెదవె? ఘోరపాపకార్యమనుచు నెఱుఁగవె॥ యోరోరి॥

కటకట నీ సోదరినగు నన్నాఁ; కఠినచిత్తచెరుపఁగనూహించుట కుటిలాచారమె మానవులనుఁ బడఁగూల్చు సమూలముఁ గొలఁగుముగా! పటునిర్వక్రపరాక్రములగు నా భర్తలచే నేల నేలఁగూలెదు॥ ఓరోరి॥

(అనుబంధము 24)

హిం॥ కాఫీ—ఏక.

విదు॥ జారిణీ; నిన్నుశిక్షింతున్, నన్నువారించు వారెవ్వరీ లేరు లోకముల॥ జా॥

పర॥ వారు, వీరలనుచునన్ను, గాసిమాటలాడుతే వికారమునకు కారణంబుగాని వేఱుకాదు సుమ్ము!

విటు॥ సందు, గొందు, లందునన్, సరసమాడుచుంత లేదె?

పర॥ ఎందుకిట్టి కూఁతలన్, నిందఁజేతు వౌరనన్ను?

విటు॥ పత్తిన్గా!

పర॥ కానుపో!

విటు॥ పోయెదువాఁడను నూరకపోవక, పొలఁతీనీసిగ ఖండింతున్॥ జారిణీ॥

(అనుబంధము 25)

నాదనామక్రియ — ఆట.

దైవమా! జాలిలేదా? ధర్మమా? మాదగుకర్మమా॥ దై॥

తరుణినినేనెటు పరపురుషునిమం, దిరమునుఁ జేరుదు సురఁ గొని తెత్తున్॥ దై॥

ఎన్నఁడుమాకీ, బన్నముతొలఁగునో, వెన్నునికృపమే, మెన్నఁడు గాంతుమో॥ దైవమా॥

(అనుబంధము 26)

కన్నడ — ఏక.

పాపము; పరకాంతతోఁడ దుర్భాషలాడుటలు॥ పా॥ కోపప డక నాప్రార్థనలను విని, కాపాడుము ననుబాపుము సోదర॥ పా॥ ఇహపరములకును, వెలియగు మార్గమున నేలచరించెదు, తగదుసుమా హీనము, హేయము, మానహానియును, ప్రాణసంకటంబగునని తెలియుము॥ పాపమా॥

(అనుబంధము 27)

కన్నడ — ఆది.

చాలుఁజాలు నర విడుముబృహన్నల సమర మొనర్పఁగజాల సుమా॥చా॥ బాలుడ నేనీగోల లెఱుంగను వారినబలులవ్వారివి గనుమా! తేలతనంబని నవ్వినఁగానీ యాలముపేరైనను విననోపను॥ చా॥ బాలికలకు నాట్యము నేర్పుటయని భావమునందలఁచితివేమో తాలిమి శౌర్యము దర్పము శరసంధానవు నేర్పును, వలయురణం బున॥ చాలు॥

(అనుబంధము 28)

భూపాల—రూపక.

నారాయణ! నారాయణ! నారదాదిమునిపోషక! శ్రీరమేశ! జగదీశ్వర! చిద్విలాస! రుచిరవేష॥ నారా॥ వరాహవనిభశరీర! భక్త మందారాచ్యుత! కేశవ! నీరజాక్ష! యాదవావతారా! భూభార హరణ! ॥నారా॥

(అనుబంధము 29)

డిటో

(అనుబంధము 30)

అసావేరి—ఆది.

పాహిమాం, పాహిమాం! పాహిమాం! శ్రీధరా! ॥పా॥ పరమపురుష! నినుగనుఁగొనఁ గానెవ్వరితరమగు? విశ్వస్వరూప! కాపురుషులమగు మేమీక్షింపలేము వరదా! శాంతివహింపుము.

కృష్ణా! ॥ పాహిమాం॥

(అనుబంధము 31)

హిం॥ ముఖారి—ఏక.

అహో, అహో! కడుసుడినముఁ గలిగెనునా ॥కాహో॥ పాహి మాం! పాహిమాం! పాహిమాం! రమారమణ ॥అహో॥ అనఘునిఁ గృష్ణునినొప్పించి, నంతమునఁ దన చక్రింబును ధరించినను శిక్షింపను ధరణిక్, లంఘించెను చనితొలదవారి సాన్నిధ్యమునను మనితొలద శాశ్వతముగ ॥అహో॥

(అనుబంధము 32)

హిం॥ ము—రూపక.

హా కుమార! విడచిపోతివా! మా కర్మఫలం బిటులవ్రాసె నా? ॥హా॥

ఏకష్టములైనసైచి! యేదియెట్లులైన నోర్చి నీకీ భూభార మొసఁగనెంచిన మమునింతచేసి॥ హా॥

కలకలమను ముద్దుమొగముఁ గాంచుచున్న మాతరించె నిల వయి నిక నీరూపం బెటులఁగాంచి సంతసింతు॥ హా కుమార॥

(అనుబంధము 33)

సురట—ఆది.

ఓం నమో, నమో, నమో, ఓంకారస్వ...రూపకా॥ ఓం॥

ఆదిమధ్యాంత శూన్యుడవు...త్రిమూర్త్యాత్మక స్వరూపుడవు అంతరాత్మ వఖిలాండకోటి బ్రహ్మాండనాయకుఁడవగు సర్వేశ్వర॥ ఓం॥

సృష్టి, స్థితి, సంహారకర్తవును శిష్టజనావన దీక్షాపరుఁడవు! అష్టయోగ ఫలదాయకస్వేచ్ఛారమణుండవు జాతిములనసి శముఁ గొలచెద॥ ఓం నమో నమో నమో॥



ఆంధ్ర నాటకములు.

పురూరవ గూ. కో.	రు 1-4-0	గయోపాఖ్యానము చి. ల.	రు 0-8-0
జగన్మోహన ,,	0-12-0	నరకాసుర వధ ,,	0-8-0
కాంతామతి ,,	0-12-0	పారిజాతాపహరణం ,,	0-8-0
మారుతీ మైరావణ గూ. కో.	0-12-0	చంద్రహాస ,,	0-8-0
సంపూర్ణ రామాయణము ,,	1-4-0	శకుంతల సో. రా.	0-12-0
తారా చంద్రీయము గూ. వెం.	0-14-0	లక్ష్మణ మూర్ఛ సో. రా.	0-12-0
పాండవాజ్ఞాతవాసము ,,	0-12-0	సుగ్రీవ పట్టాభిషేకం ,,	0-12-0
భక్త కబీరు కో. శ.	1-0-0	సీతా కల్యాణం ,,	0-12-0
పాదుకా పట్టాభిషేకం కో. స.	1-0-0	ప్రచండ బొబ్బిలి ,,	0-12-0
చంద్రకాంతి ,,	0-12-0	దాన వీరకర్ణ ,,	1-0-0
శారదా విజయం ,,	0-12-0	అలీబాబా ,,	1-0-0
తులసీదాసు ,,	1-0-0	శ్రీరామ జననం ,,	0-12-0
సురాంగ ,,	1-0-0	పద్మవ్యూహము చ. మూ.	1-0-0
మహానంద ,,	0-12-0	భూలోక రంభ ,,	1-0-0
సంపూర్ణాంజనేయం ,,	1-0-0	స్త్రీ సాహసము ,,	0-12-0
పాదుకా పట్టాభిషేకం ఆ. శే.	0-12-0	గులేబకావళి ,,	0-12-0
రసపుత్ర విజయం ,,	0-12-0	శ్రీకృష్ణ రాయబారం ,,	0-12-0
మోహినీ రుక్మాంగద ,,	0-12-0	కనకతార ,,	1-0-0
భీష్మ ప్రతిజ్ఞ ,,	0-12-0	కృష్ణలీల	1-0-0
చంద్రకాంత ,,	0-12-0	హనుమద్రామసంగ్రామం	0-12-0
సావిత్రి నాటకం శ్రీ. స. రా.	1-0-0	జయంతజయపాలం చి. కో.	0-12-0
డిట్టో ద్రో. సీ.	0-12-0	మహానంద చి. కో.	1-0-0
డిట్టో గ. కా.	0-12-0	వైరాగ్య చింతామణి	1-0-0
డిట్టో చ. మూ.	1-0-0	రసపుత్రవిజయం ద్రో. సీ.	1-0-0
డిట్టో మో. హ.	1-0-0	లవకుశ	1-0-0
డిట్టో ధ. కృ.	1-4-0	కుశలవ	0-12-0
డిట్టో పో. వెం.	1-0-0	శమంతపంచకం	0-10-0
వర విక్రయము కా. నా.	1-0-0	రామాయణ సాధనము	0-12-0
చింతామణి ,,	1-2-0	ద్రోణ ప్రతిజ్ఞ	0-12-0
పద్మవ్యూహము ,,	1-0-0	రోషనార కో. సు.	1-0-0
మధుసేవ ,,	1-0-0		

ఆంధ్ర నాటకములు.

ధర్మవరం రామకృష్ణమాచార్యులు గారివి.

చిత్రనళీయము	1-6-0
విషాద సారంగధర	1-6-0
ప్రహ్లాద ...	1-4-0
ముక్తావళి ...	1-4-0
చిరకారి ...	1-4-0
పాదుకాపట్టాభిషేకం	1-4-0
బృహన్నల ...	1-4-0
వరూధిని ...	1-4-0
హరిశ్చంద్రీయము బ|| ల||	1-4-0
సాత్రాజితీయము డిటో	1-0-0
బుద్ధిమతీ విలాసం డిటో	1-0-0
ఉత్తర రాఘవము డిటో	1-4-0
రాధాకృష్ణ శా|| ల||	0-10-0
కంఠాభరణము డిటో	1-0-0
ప్రతాప రుద్రీయము	1-4-0
ప్రతిజ్ఞా పాలనము	0-12-0
రాణీప్రశ్నీశాపశిలను యు|| యు||	1-0-0
రసపుత్ర విజయము డిటో	1-0-0
ఊర్వశీశాపవిమోచనము	1-0-0
పాండవ విజయం	1-0-0
పాండవ జననం	0-12-0
పాండవ అశ్వమేధం	0-12-0
పాండవ ఉద్యోగం	0-12-0
పాండవ ప్రవాసం	0-12-0

నవలలు.

మోహినీమనోహరం	1-0-0
చతురిక	1-0-0
భయంకర నారీపిశాచి	1-0-0

చంద్రగుప్త	0-8-0
కన్నపుకొంగ సెట్టి	2-…
సౌందర్య తిలక	1-0-0
హేమలత	0-3-0
రాజస్థాన కథావళి	1-…
II భాగం	1-0-…
దమయంతి	0-…
కాళిదాసు చరిత్ర	1-…
భోజరాజు చరిత్ర	1-0-
తెనాలిరామలింగకవి చరిత్ర	1-…

ప్రబంధములు.

మూర్తిత్రయోపాఖ్యానము	0-…
తిరుపతి కవులు వ్రాసిన శ్రీనివాస కళ్యాణము	1-…
పల్లెటూరు పట్టుదలలు	0-…
శశాంకవిజయము	1-4-
పారిజాత	0-…
రామకర్ణామృతము	1-…
డిటో గద్యప్రతి	0-…
కృష్ణకర్ణామృతం	1-1
డిటో గద్యప్రతి	1-…
శ్రీకృష్ణరాయభారం హరికథ	0-…
సావిత్రి (నారాయణదాసు)	0-12-
జానకీ శపథము	1-…
రుక్మిణీ కళ్యాణం	1-0-
మార్కండేయము	1-
గజేంద్రమోక్షము	0-1

ఇవి గాక మావద్ద అన్నిరకముల నాటకములు, నవలలు, ... కథలు దొరుకును. కోరువారికి క్యాటలాగు వుచితము.

వలయువారు:— శ్రీరామకృష్ణ బుక్కుడిపో,

ఏలూరు, (పశ్చిమగోదావరిజిల్లా